సాక్షి 24|7
నాగర్‌కర్నూల్
శుక్రవారం 5-1-2018



రైతుల అసైన్డ్ భూముల్లోని ఇసుకను తవ్వి తరలిస్తున్న ట్రాక్టర్ల యజమానులు



నాగర్‌కర్నూల్ సమీపంలో ప్రమాదకర క్వారీల్లో ఇసుకను తవ్వుతున్న కూలీలు

అక్రమంగా తోడేస్తుండ్రు!

కందనూలులో విజృంభిస్తున్న ఇసుకాసురులు

- అక్రమదారుల గుండా క్వారీల నుంచి ట్రాక్టర్ల ద్వారా తరలింపు
- పొలాల్లో భూమిని తవ్వి కృత్రిమ ఇసుక తయారు చేస్తున్న వైనం
- ఇసుక మాఫియాకు కిందిస్థాయి ఉద్యోగుల అండదండలు
- దొంగ పత్రాలు సృష్టించి.. దర్జాగా అక్రమ రవాణా
- ప్రభుత్వ అవసరాలకు మాత్రం ఇసుక కొరత!

సాక్షి, నాగర్‌కర్నూల్: కందనూలులో రోజురోజుకు ఇసుక మాఫియా విజృంభిస్తోంది. ఇష్టానుసారంగా అక్రమాలకు పాల్పడుతోంది. ఇటీవల కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా తరలి వస్తున్న కృష్ణా జలాలతో వాగులు, వంకలు నిండిపోవడంతో జిల్లాలో ఇసుకకు తీవ్ర కొరత ఏర్పడింది. దీన్ని క్యాష్ చేసుకునేందుకు ఇసుకాసురులు అక్రమాలకు పాల్పడుతున్నారు. అసైన్డ్ భూముల్లోని ఇసుకను

మిగతా 2వ పేజీలో ▶

రామగిరి అటవీ ప్రాంతం కందకం వద్ద మ్యాప్‌ను పరిశీలిస్తున్న జేసీ సురేందర్‌కరణ్, డీఎఫ్‌ఓ, ఆర్డీఓ, అధికారులు



అవి..అటవీ భూములే!

- రామగిరి భూముల విషయాన్ని తేల్చేసిన అధికారుల బృందం
- రెవెన్యూ భూములుగా గుర్తించాలని చెంచులు విన్నపం
- ఫారెస్ట్ అధికారులతో కలిసి జేసీ పరిశీలన
- అధికారుల ప్రకటనపై విస్మయం వ్యక్తం చేసిన చెంచులు

- బల్మూర్

వివరాలు 16లో ▶

బాలికా విద్యపై ప్రభుత్వం నిర్లక్ష్యం

- సావిత్రీబాయి జయంతిని మహిళా అక్షరాస్యత దినోత్సవంగా ప్రకటించాలి
- శ్రీశైలం నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాటం
- మహనీయుల స్ఫూర్తి సభలో టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం
- ప్రభుత్వ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి: జస్టిస్ చంద్రకుమార్

- కొల్లాపూర్ రూరల్

వివరాలు 7లో ▶

నిన్న స్వాతి.. నేడు జ్యోతి

- ★ వీడిన నాగరాజుహత్య కేసు మిస్టరీ
- ★ ప్రియుడికి డబ్బు ఇచ్చి హత్య చేయించిన భార్య
- ★ పోలీసుల అదుపులో నలుగురు నిందితులు
- ★ స్వాతి ఘటన మరువకముందే మరో సంచలనం

- అడ్డాకుల (దేవరకద్ర)


3లో



నాగరాజు-జ్యోతి దంపతులు (ఫైల్)

చిన్నబోట్లకు ఫుల్..

లాంచీకి నిల్!



పర్యాటకులు కృష్ణానది అందాలను వీక్షించేందుకు ఏర్పాటు చేసిన సోమేశ్వర లాంచీ ప్రస్తుతం వెలవెలబోతోంది. సంగమేశ్వర గుడి వరకు ఈ లాంచీ వెళ్లేందుకు రాష్ట్రాల సరిహద్దు సమస్యలు తలెత్తడంతో చేపల బోట్ల నిర్వాహకులు దీన్ని అనుకూలంగా మలుచుకుంటున్నారు. తమ బోట్లలో సంగమేశ్వర ఆలయం చుట్టూ నదిపైనే ప్రదక్షిణలు చేయిస్తామని చెప్పి పర్యాటకులను ఆకర్షిస్తున్నారు. దీంతో సోమేశ్వర లాంచీ కంటే చిన్న బోట్లలో నదీ విహారం చేసేందుకు పర్యాటకులు ఇష్టపడుతున్నారు.

- కొల్లపూర్

కృష్ణానదిలో చేపలబోట్లలో ప్రయాణిస్తున్న పర్యాటకులు

10లో

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

తాడూరు: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డితో కలిసి కేజీబీవీ విద్యార్థులకు కాస్మోటిక్ కిట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని బాగా ఎదగాలని సూచించారు. చదువుతోపాటు అన్ని రంగాల్లో విద్యార్థినులు రాణించి తమ గురువులతో పాటు చదివిన పాఠశాలకు పేరు ప్రతిష్టలు తెస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాల లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ఇష్టపడి కష్టమైనా సరే అనుకున్న లక్ష్యాన్ని నెరవేరే విధంగా కృషిచేయాలని కోరారు. ప్రభుత్వం ఎన్నో వ్యయ, ప్రయాసల కోర్చి కల్పించే అవకాశాలను దుర్వినియోగం కాకుండా సద్వినియోగం చేసుకుంటేనే ప్రభుత్వానికి విద్యార్థులు ఓ కానుక ఇచ్చినట్లు అవుతుందన్నారు. ప్రస్తుతం ఇస్తున్న కాస్మోటిక్ కిట్ల వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి విద్యార్థి ఓ లక్ష్యం ఎంపిక చేసుకుని అది నెరవేరే వరకు శాయశక్తులా కృషి చేయాలన్నారు. చదువుపరంగా ఎలాంటి అనుమానాలు ఉన్నా వెంటనే సంబంధిత ఉపాధ్యాయులను కలిసి నివృత్తి చేసుకోవాలని అన్నారు. సమావేశంలో స్థానిక సర్పంచ్ యాద సుజాత, ఎంఈఓ చంద్రశేఖర్, కేజీబీవీ ఎస్ఓ విజయ, జీహెచ్ఎం పర్వతరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు జి.మశన్న, యాద కృష్ణయ్య పాల్గొన్నారు.

పల్స్‌పోలియోను పకడ్బందీగా చేపట్టాలి



మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ సుధాకర్‌లాల్

బిజినేపల్లి రూరల్: నాగర్‌కర్నూల్ జిల్లాను పోలియో రహితంగా చేసేందుకు వైద్య సిబ్బంది పనిచేయాలని ఇన్‌చార్జ్ డీఎంహెచ్ఓ సుధాకర్‌లాల్ అన్నారు. గురువారం పాలెం పల్స్ పోలియో ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 28న జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో జిల్లాలోని 0–5 సంవత్సరాల్లోపు చిన్నారులకు టీకాలు వేయాలని, ఇందుకోసం యాక్షన్ ప్లాన్‌వేసుకుని గ్రామాలకు వెళ్లాలని సూచించారు. మైగ్రేటెడ్, పాపులేషన్ లేని గ్రామాలను కూడా సర్వే చేసి వారి ఇంటి దగ్గరే పిల్లలకు పోలియో చుక్కలను వేయాలని సూచించారు. గతంలో మాదిరిగానే ఈ ఏడాది కూడా పల్స్ పోలియో కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి వంద శాతం అమలయ్యేలా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ప్రతి పీహెచ్‌సీలో ఆశాలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీలతో సమావేశాలు నిర్వహించి వారికి పల్స్‌పోలియో కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు డాక్టర్లు పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి వెంకటదాసు, ఎస్ఎంఓ డాక్టర్ రాఘవేంద్ర పాటిల్, డాక్టర్ రవిశంకర్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సాయినాథ్‌రెడ్డి, వైద్య సిబ్బంది విద్యాసాగర్, ఓ. శ్రీనివాసులు, సురేష్, వై.శ్రీను, పీహెచ్‌సీల సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

యూపీఏ విధానాల వల్లే 24గంటల కరెంట్


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ

ఉప్పునుంతల: టీఆర్ఎస్ ప్రభుత్వం తాము సాధించిన ఘనతగా చెప్పుకుంటున్న 24 గంటల కరెంట్‌కు ఆనాడు యూపీఏ ప్రభుత్వ విధివిధానాలనే వల్లనే సాధ్యపడిందని మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. గురువారం ఉప్పునుంతలలో కాంగ్రెస్ శక్తి యాప్ రిజిస్ట్రేషన్ కోసం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాయ మాటలు, తప్పుడు ప్రకటనలతో ప్రజలను మోసం చేస్తూ పాలన సాగిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే సమయం దగ్గరపడిందని అన్నారు. బంగారు తెలంగాణ అంటూ బాధల తెలంగాణగా మార్చారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీభవన్ కేంద్రంగా శక్తి యాప్‌తో రాష్ట్రస్థాయిలో పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలను గ్రామస్థాయిలో ఉండే బూత్‌లెవల్ కార్యకర్తలు, నాయకులకు ఎప్పటికప్పుడు చేరవేస్తుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామస్థాయిలో పార్టీ కార్యకలాపాలు రాష్ట్రస్థాయికి ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని చెప్పారు. మండల, బూత్ కమిటీలను యాప్‌లో రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు వివరించారు. రిజిస్ట్రేషన్ కార్యక్రమం రాష్ట్రంలో అచ్చంపేట నియోజకవర్గం నుంచే ప్రారంభించినట్లు తెలిపారు. సమావేశంలో ఎల్‌డీఎమ్ఆర్‌సీ విజయకుమార్‌రెడ్డి, శక్తి యాప్ ఇన్‌చార్జి మున్నా, అశోక్‌రెడ్డి, అనంతరెడ్డి, మల్లయ్య, ప్రతాప్‌రెడ్డి, రమేష్ యాదవ్, రాంచంద్రయ్య, శ్రీనివాసులు, తిర్పతయ్యగౌడ్ పాల్గొన్నారు.

అక్రమంగా తోడేస్తుండ్రు!

▶ మొదటి పేజీ తరువాయి

యథేచ్ఛగా తవ్వేస్తున్నారు. నీరు తక్కువగా ఉన్న వాగుల్లోంచి ఇసుకను తవ్వి పట్టణాలకు ఎలాంటి అనుమతి లేకుండా తరలిస్తున్నారు. గతంలో రూ.1500లకు దొరికే ట్రాక్టర్ ఇసుక ఇప్పుడు రూ.3వేలకు పైగా ధర పలుకుతోంది. దీంతో ఇళ్ల కట్టుకోవాలనుకున్న సామాన్య జనం సిమెంట్ ధరతో పోటీ పడుతున్న ఇసుకను కొనలేక అవస్థలు పడుతున్నారు. జిల్లాలో నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి నియోజకవర్గాలలో ఇసుక అక్రమ వ్యాపారులు మాఫియాగా ఏర్పడి ఇసుక దందా నిర్వహిస్తున్నారు. అడ్డు వచ్చిన వారిని ఏమాత్రం లెక్క చేయకుండా ఎంతకైనా తెగిస్తున్నారు. ఇటీవల ఉప్పునుంతల మండలంలో అక్రమంగా తరలిస్తున్న ఓ ఇసుక ట్రాక్టర్‌ను ఆపాల్సిందిగా అడ్డుకున్న యువకుడి పైకి ట్రాక్టర్‌ను ఎక్కించి దారుణంగా చంపేశారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటున్న వారిపై జిల్లాలో అక్కడక్కడ దాడులు జరుగుతూనే ఉన్నాయి. దుందుభీ వాగు పరీవాహక గ్రామాల్లో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగేది. ప్రస్తుతం దుందుభీ నదిలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకం నీరు పారుతుండడంతో ఇసుక దొరకడం గగనంగా మారింది. దీంతో రైతుల పొలాల్లో మేటు వేసిన ఇసుకతో పాటు కృత్రిమ ఇసుకను కొందరు తయారు చేసి నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. అధికార యంత్రాంగం ఈ తతంగాన్ని చూసీచూడనట్లుగా వదిలేస్తోంది.

అనుమతి లేకుండా పట్టపగలు తిరుగుతున్నా..

క్వారీల్లోని ఇసుకను ఆయా గ్రామాల రైతుల సహకారంతో ట్రాక్టర్లలో లోడ్ చేసుకుని యజమానులు ప్రధాన రహదారి గుండా నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి పట్టణాలకు తరలిస్తున్నారు. నాగర్‌కర్నూల్‌లో అయితే పట్టపగలే అనుమతి లేని ఇసుక ట్రాక్టర్లు సంచరిస్తున్నా పోలీసులు, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాకేంద్రానికి సమీపంలోని గగ్గలపల్లి నుంచి నాగర్‌కర్నూల్‌కు చందాయిపల్లి రోడ్డు మీదుగా గతంలో ట్రాక్టర్లు పెద్ద సంఖ్యలో ఇసుకను చేరవేశారు. అసైన్డ్ భూముల్లో ఇసుక తవ్వకాలు పెద్ద ఎత్తున జరుగుతున్నా సంబంధిత శాఖల అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రం సమీపంలోని మల్కాపూర్‌లో ఇసుక తవ్వడానికి వెళ్లి బిజినేపల్లి మండలం లింగసానిపల్లికి చెందిన ఓ వ్యక్తి క్వారీ కూలిపోయి అందులోనే పడి మరణించాడు. మరో మహిళపై కూడా ఇసుక దిబ్బలు పడడంతో ఆమె నడుములు విరిగి ప్రస్తుతం మంచం పట్టింది. అప్పట్లో హడావుడి చేసిన పోలీసులు నలుగురిపై కేసు నమోదు చేసి వారిని జైలుకు పంపించారు.. కానీ ఇసుక అక్రమ రవాణాపై మాత్రం కొరడా ఝుళిపించలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇసుక అక్రమ రవాణా నిర్వహించే ట్రాక్టర్ల యజమానుల నుంచి కింది స్థాయి ఉద్యోగులకు వారంవారం ముడుపులు అందుతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు.


ఇసుక తవ్వడంతో మల్కాపూర్‌లో ఓ రైతు పొలంలో ఏర్పడిన భారీ గుంత

దొంగ పత్రాలు సృష్టించి..

ఉప్పునుంతల మండలంలోని దుందుభీ నది నుంచి ప్రస్తుతం ట్రాక్టర్లతో రాత్రివేళ ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. అచ్చంపేట తదితర ప్రాంతాలకు గుట్టుచప్పుడు కాకుండా చేరవేస్తున్నారు. వారం రోజుల క్రితం వంగూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసే ఓ ఉద్యోగి మైనింగ్‌శాఖ నుంచి తాను అనుమతి పొందినట్లు తప్పుడు అనుమతి పత్రాన్ని సృష్టించాడు. వంగూరు మండలం చింతపల్లి శివారులో డంపుచేసి ఉంచిన ఇసుకను లారీలో నింపి అచ్చంపేటకు తరలిస్తుండగా మండలంలోని కాంసానిపల్లి వద్ద ఉప్పునుంతల పోలీసులు పట్టుకొని లారీని సీజ్ చేశారు. ఇలా చాలాకాలం నుంచి దొంగపత్రాలతో ఇసుకను అక్రమంగా తరలిస్తూనే వస్తున్నారు. పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బందిమంటూ పలు క్వారీల నుంచి దౌర్జన్యంగా ఇసుకను తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం ఇసుక ఉప్పునుంతలలో ట్రాక్టర్‌కు రూ.2,500, అచ్చంపేటలో రూ.4వేల వరకు విక్రయిస్తున్నారు. అచ్చంపేట మండలంలోని సింగారం, బొమ్మనపల్లి తదితర ప్రాంతాల్లో ఉన్న చంద్రవాగు నుంచి అచ్చంపేటకు ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తూ రూ. 2,500 వరకు విక్రయిస్తున్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు ఇసుక కొరత

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకేంద్రంలో సమీకృత భవనాల నిర్మాణానికి కల్వకుర్తి నియోజకవర్గంలోని రఘుపతిపేట నుంచి ఇసుకను తరలించేందుకు సదరు కాంట్రాక్టర్‌కు అనుమతులు ఇచ్చింది. అక్కడి నుంచి ఇసుకను తరలించేందుకు కాంట్రాక్టర్ చేసిన ప్రయత్నాలను రఘుపతిపేట పోలీసులు అడ్డుకున్నారు. తమ గ్రామం నుంచి ఇసుకను తరలించరాదని కోర్టుకు వెళ్లి స్టే తెచ్చారు. దీంతో ఇసుక తరలింపు ఆగిపోయింది. సమీకృత భవనాల నిర్మాణానికి చాలినంత ఇసుక లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అదేవిధంగా జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణానికి, భవన నిర్మాణాలకు ఇసుక దొరకడం గగనంగా మారడంతో అభివృద్ధి పనులపై తీవ్ర ప్రభావం పడుతోంది. అక్రమదారులలో పట్టణాలకు ట్రాక్టర్ల ద్వారా యథేచ్ఛగా ఇసుక తరలివస్తున్నా, అన్ని అనుమతులు ఉన్నా ప్రభుత్వ కార్యాలయాలకు మాత్రం ఇసుకను తరలించడం అధికారులకు గగనంగా మారింది.

అనుమతి లేకుండా తరలిస్తే చర్యలు



ప్రభుత్వ నిబంధనల మేరకే గృహ అవసరాలకు, నిర్మాణ అవసరాలను ఇసుకను తరలించాలి. నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తే కఠినచర్యలు తీసుకుంటాం. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు రెవెన్యూ, పోలీస్ యంత్రాంగంతో పాటు గనుల శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తోంది. అక్రమ ఇసుక రవాణాపై ప్రజలు ఫిర్యాదులు చేస్తే సదరు అక్రమ తరలింపుదారులపై కేసు నమోదు చేస్తాం.

– సురేందర్‌కరణ్, జేసీ

ఎడమగట్టు భూగర్భ విద్యుత్ కేంద్రానిదే కీలకపాత్ర


భూగర్భ కేంద్రంలో కేక్‌కట్ చేస్తున్న చీఫ్ ఇంజినీర్ సురేష్, ఎస్ఈ శ్రీనివాసరావు, తదితరులు

దోమలపెంట(అచ్చంపేట): రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సాగుకు 24 గంటల విద్యుత్ సరఫరా ప్రక్రియలో టీఎస్ జెన్‌కో పరిధిలోని శ్రీశైలం ఎడమగట్టు భూగర్భ విద్యుత్ కేంద్రం కీలక పాత్ర పోషిస్తోందని కేంద్రం చీఫ్ ఇంజినీర్ బి.సురేష్ తెలిపారు. గురువారం భూగర్భకేంద్రంలోని పంప్‌మోడ్ పద్ధతిలో శ్రీశైలం ఆనకట్ట దిగువన ఉన్న సాగర్ జలాశయం నుంచి ఆనకట్ట ఎగువన శ్రీశైలం జలాశయంలోకి నీటిని తరలింపు ప్రక్రియ విజయవంతంగా ముగిసిన సందర్భంగా కేక్ కట్‌చేసి అందరికీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని యూనిట్లను పంప్‌మోడ్ పద్ధతిలో నీటి తరలింపు కార్యక్రమాన్ని లోడ్ డిస్పాచ్ ఆదేశాల మేరకు 09-11-2017 నుంచి ప్రారంభించి గురువారం ఉదయం పూర్తయిందన్నారు. మొత్తం 25.4 టీఎంసీల నీటిని సాగర్ జలాశయం నుంచి శ్రీశైలం జలాశయంలోకి ఎత్తిపోసినట్లు చెప్పారు. దీనికి 192 మిలియన్ యూనిట్లు వినియోగించినట్లు చెప్పారు. సాగర్ జలాశయంలో ప్రస్తుతం నీటిమట్టం 540.0 అడుగులకు చేరుకోవడంతో ఇకనుంచి నీటిని ఎత్తిపోసే సౌలభ్యం కుదరదన్నారు. నీటి ఎత్తిపోతల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఇంజినీర్లను పేరుపేరున ఆయన కొనియాడారు. తెలంగాణ రాష్ట్రానికే శ్రీశైలం ఎడమగట్టు భూగర్భ విద్యుత్ కేంద్రం తలమానికంగా తెలిపారు. కార్యక్రమంలో కేంద్రం ఎస్ఈ డి.శ్రీనివాసరావు, డివిజన్ ఇంజినీర్లు, ఏడీఈలు, ఏఈలు, ఓఅండ్ఎం స్టాఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్‌కు వత్తాసు పలుకుతున్న ప్రభుత్వాలు

తెలకపల్లి: రిజర్వేషన్ రంగాలను నీరుగారుస్తూ ప్రైవేటు పెట్టుబడిదారుల, పారిశ్రామిక రంగాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని టీమాస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం రాత్రి కారువంగలో జరిగిన టీమాస్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన వారికి అంతకంతకు వెనకబడిపోతుంటే ధనవంతులు మరింత ధనవంతులుగా ఎదుగుతున్నారని అన్నారు. పట్టణస్థాయిలో ఉన్న వసతులు గ్రామస్థాయిలో ఉండా లని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం టీమాస్ పనిచేస్తోందని, దాని వెంట ప్రతి ఒక్కరూ పయనించాలన్నారు. అనంతరం టీమాస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆనంద్, కన్వీనర్‌గా నందిపేట భాస్కర్, కోకన్వీనర్‌గా లక్ష్మయ్య, వీరేష్, రజినిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టీమాస్ జిల్లా కోకన్వీనర్ గోపాస్ లక్ష్మణ్, పర్వతాలు, కట్టా శేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జంగయ్య, పరుశరాములు, విజయగౌడ్, కాశన్న తదితరులు పాల్గొన్నారు.

ఎప్పు'డి'ంతే..!

తరచూ తెగిపోతున్న డీ-8 కాల్వ

కర్ణుడి చావుకు వంద కారణాలు అన్నట్టుంది మహాత్మాగాంధీ (కల్వకుర్తి) లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగమైన డిస్ట్రిబ్యూటరీ-8 కాల్వ పరిస్థితి.. ఇప్పటికే తరచూ కాల్వ తెగుతుండటం.. ఏళ్ల తరబడిగా పనులు సాగుతుండటం.. నేటికీ పూర్తికాని భూ సేకరణ.. ఇప్పటి వరకు జరిగిన పనుల్లోనూ కొరవడిన నాణ్యత.. సమస్యలు వేధిస్తుండగానే.. రైతాంగానికి నీరు వదలాలని స్థానిక ప్రజాప్రతినిధుల పట్టువిడుపు కారణంగా కాల్వ నిర్మాణ పనులు మూడు లీకులు.. ఆరు కోతలు అన్న చందంగా పనులు సాగుతున్నాయి.



లైనింగ్ లేకపోవడంతో ఇటీవల తెగిన కాల్వ (ఫైల్)

సాక్షి, వనపర్తి: కేఎల్ఐ (మహాత్మాగాంధీ) ప్రాజెక్టులో భాగమైన డీ–8 కాల్వను మొదటగా 14,265 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో రూపకల్పన చేయగా తర్వాత 23,032 ఎకరాలకు చేరింది. కాల్వ మొత్తం పొడవు 34 కిలోమీటర్లు. ఈ కాల్వ ద్వారా నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని 5,291 ఎకరాలు, కొల్లాపూర్‌లో 12,586, వనపర్తి నియోజకవర్గంలో 10,137 ఎకరాల ఆయకట్టు ఉంది. రెండేళ్ల క్రితం పనులు ప్రారంభం కాగా, ఇప్పటివరకు 24 కిలోమీటర్ల మేర కాల్వ తవ్వి.. ఇరువైపులా మట్టి పోసే పనులు మాత్రమే పూర్తయ్యాయి. అలాగే 227 సీఎం, సీడీ పనులకు ఆరు మాత్రమే పూర్తయ్యాయి. ఇందులో ఆప్‌టెక్స్ 74, డ్రాప్స్ 58, రోడ్డు క్రాసింగ్‌లు 27, స్ట్రీమ్స్ 68 ఉన్నాయి. పనులు నెమ్మదిగా కొనసాగుతుండటంతో డీ–8 కాల్వ ఇంకా పురోగతిలోనే ఉంది. అలాగే కాల్వ నిర్మాణంలో కీలకమైనటువంటి భూ సేకరణ ప్రక్రియ సైతం ఇంకా పూర్తి కాలేదు. ఫలితంగా కాల్వ పనులకు భూ సేకరణ అనేది ప్రధాన అడ్డంకిగా మారింది.

- 20 శాతమే పూర్తయిన పనులు
- నేటికీ పూర్తికాని భూసేకరణ
- ప్రజాప్రతినిధుల ఒత్తిడితో నీటి విడుదలకు అధికారుల సన్నద్ధం
- ప్రజాధనం దుర్వినియోగంపై ధ్యాసేదీ..?
- రైతాంగం మేలుకోసమంటూ ప్రగల్భాలు

వాటా దక్కించుకోవాలని..

డీ–8 కాల్వ ఇప్పటికీ కేవలం 24 కిలోమీటర్ల దూరం మాత్రమే తవ్వారు. అది కూడా పూర్తిస్థాయిలో పనులు పూర్తి కాలేదు. కేవలం కాల్వ తవ్వి ఇరువైపులా మట్టి పోశారు. ఇంకా ఇతర నిర్మాణ పనులు మొత్తం పెండింగ్‌లోనే ఉన్నాయి. గతేడాదితోపాటు ఈ సంవత్సరం కూడా కృష్ణానదికి వరద రావడంతో మనకు దక్కాల్సిన వాటా నీటిని ఎలాగైనా వాడుకోవాలని, రైతుల పొలాలకు నీరు ఇవ్వాలనే ఉద్దేశంతో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి నీటి పారుదల శాఖ అధికారులపై ఒత్తిడి తెచ్చినట్లు తెలుస్తుంది. దీంతో 20 శాతం పనులు కూడా పూర్తికాకుండానే కాల్వ గుండా రైతుల పొలాలకు, 35 చెరువులను నింపేందుకు నీటిని తరలిస్తున్నారు.

రైతాంగం కోసమే..

కాల్వ పనులు కేవలం 20 శాతం మాత్రమే పూర్తయ్యాయి. కాంట్రాక్టర్‌లకు డబ్బులు కూడా అంతవరకే చెల్లించాం. కానీ నీటి లభ్యత ఉన్న కారణంగా రైతాంగాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో నీటిని వదులుతున్నాం. జూన్ 2018 నాటికి మొత్తం పనులు పూర్తి చేస్తాం. పనులు మొత్తం పూర్తయితే ఏ ఇబ్బందులు ఉండవు. అన్ని సమస్యలను గుర్తించి పరిష్కరిస్తాం. ప్రధానంగా భూ సేకరణ సమస్యగా ఉంది. సాధ్యమైనంత వరకు అన్ని పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాను.

– ఎన్.భద్రయ్య, భీమా ఎస్ఈ



నీటి ఉధృతితో..

డీ–8 కాల్వ ఇటీవలి కాలంలో గోపాల్‌పేట మండలం ఏదుట్ల వద్ద రెండు సార్లు, చాకలిపల్లి వద్ద రెండు సార్లు, లక్ష్మీదేవిపల్లి వద్ద 6 సార్లు, రాంరెడ్డిపల్లి వద్ద ఒకసారి, పాన్‌గల్ మండలం రేమద్దుల వద్ద రెండు సార్లు గండిపడింది. ఇలా తరచూ తెగడానికి గల కారణాలను గమనిస్తే పనులు పూర్తి కాకముందే నీటిని వదలడం, రైతులు చెరువులు, కుంటలను నింపేందుకు అక్కడక్కడ చిన్నచిన్న గండ్లు పెట్టి నీటిని తరలించడం వల్ల అవి నీటి ఉధృతి పెరిగినప్పుడు తెగిపోతున్నాయి. కాల్వలో నీరు ప్రవహించేందుకు ఒక లెవల్ అనేది సరిగ్గా లేకపోవడం, వంకర టింకరగా ఉండటం వల్ల నీరు నిలిచిపోతుంది. ఫలితంగా నీరు నిలుస్తున్న ప్రాంతంలో కాల్వకు ఇరువైపులా ఉన్న కట్టపైన ఒత్తిడి పెరిగి తెగిపోతుంది. అధికారులు ఈ సమస్యలను నిర్మాణంలో ఉన్నప్పుడే గుర్తించి పరిష్కరించకపోతే డీ–8 కాల్వ ఇలా నీరు ప్రవహించిన అన్ని రోజులు ఎప్పుడు.. ఎక్కడ తెగుతుందో చెప్పలేని పరి స్థితి. మొత్తంగా ఎంత ప్రజాధనం దుర్వినియోగమవుతుం దనే దానిపై ధ్యాస లేకుండా.. కేవలం నీటిని వాడుకోవాలనే ఉద్దేశంతోనే ముందుకు సాగుతున్నారు.



కాల్వను పరిశీలిస్తున్న భీమా ఎస్ఈ భద్రయ్య తదితరులు

నిన్న స్వాతి.. నేడు జ్యోతి

- ✦ నాగరాజు మృతి కేసులో కొత్త మలుపు
- ✦ ప్రియుడికి డబ్బులిచ్చి హత్యచేయించిన భార్య
- ✦ పోలీసుల అదుపులో నలుగురు



నాగరాజు (ఫైల్)

అడ్డాకుల (దేవరకద్ర): ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన భర్త సుధాకర్‌రెడ్డిని దారుణంగా హతమార్చిన స్వాతిరెడ్డి కేసు మరువకముందే పాలమూరు జిల్లాలో మరో దారుణం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రియుడికి డబ్బులిచ్చి మరీ భర్తను హతమార్చింది. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలిలా.. మండలంలోని రాచాల గ్రామానికి చెందిన కమ్మరి నాగరాజు(33) హైదరాబాద్‌లో అనుమానాస్పదంగా మృతి కేసులో మిస్టరీ వీడింది. మొదట తన భర్త కనిపించడం లేదని భార్య జ్యోతి బంధువులను నమ్మించింది. తీరా ఇప్పుడు భర్త మృతి కేసులో భార్య జ్యోతి హస్తం ఉందన్న విషయం పోలీసుల విచారణలో తేలింది. హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్‌లో భార్య జ్యోతి, ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటున్న నాగరాజు డిసెంబర్ 31న ఉదయం ఇంటి నుంచి వెళ్లి కనిపిచడం లేదని భార్య జ్యోతి బంధువులకు సమాచారమిచ్చింది. అదే రోజు నాగరాజు మృతదేహం చౌటుప్పల్ ఠాణా పరిధిలో పోలీసులకు లభించిన తర్వాత దాన్ని జనవరి 2న బంధువులు స్వగ్రామమైన రాచాలకు తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. అయితే నాగరాజు హత్య కేసులో భార్యను అనుమానించిన చౌటుప్పల్ పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. నాగరాజు మృతి కేసులో భార్య జ్యోతి, ప్రియుడు కార్తీక్ ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారని నాగరాజు సోదరుడు శ్రీనివాసులు తెలి పారు. పెళ్లికి ముందే హైదరాబాద్‌లో ఉంటున్న కార్తీక్‌ను ప్రేమించిన జ్యోతిని తల్లిదండ్రులు నాగరాజుకు ఇచ్చి వివాహం చేశారు. ఈ క్రమంలో వారికి ఇద్దరు సంతానం కలిగారు. అయితే ఇటీవల జ్యోతి తన ప్రియుడిని కలుసుకున్న తర్వాత భర్త నాగరాజును అడ్డు తొలగించుకోవాలని ఇద్దరు కలిసి హత్యకు పథకం రచించారు.

మత్తు మందు కలిపి..

ఈ నేపథ్యంలో తమకు అడ్డుగా వస్తున్నాడని భావించిన జ్యోతి తన భర్తను ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని నిర్ణయానికి వచ్చింది. అందులో భాగంగా తన ప్రియుడైన కార్తీక్‌కు కొంత డబ్బు ఇచ్చి తన భర్తను అంతమొందించాలని చెప్పింది. దీంతో కార్తీక్ తన మిత్రులైన దీపక్, యాసీన్, నరేష్‌ను సంప్రదించాడు. హత్యకు అనువైన రూపకల్పన తయారు చేశారు. దావత్ పేరుతో గత డిసెంబర్ 31న అంతా ఒక దగ్గర కలిశారు. అదును చూసి నాగరాజు గొంతు నులిమి హతమార్చారు. శవాన్ని కారులో జిల్లేడుచెల్క సమీపంలో నిర్మానుష్య ప్రాంతానికి వెళ్లి శవాన్ని కంపచెట్లల్లో పడేసి వెళ్లిపోయారు.

రాచాలలో విషాదం..

నాగరాజు మృతి చెందిన కేసులో భార్య జ్యోతి ప్రమేయం ఉందని వార్తలు వెలువడంతో రాచాలలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రియుడితో కలిసి భార్యనే హత్య చేయించిన విషయాన్ని తెలుసుకుని బంధువులు తీరని దుఃఖసాగరంలో మునిగిపోయారు.

కారు, లారీ ఢీ : ఇద్దరి దుర్మరణం



రాంగ్‌రూట్‌లో లారీని ఢీకొన్న కారు





మాధవరెడ్డి, పూర్ణచందర్‌రావు మృతదేహాలు

బాలానగర్ (జడ్చర్ల): అత్యంత వేగంతో వెళ్తున్న కారు ముందు టైరు పేలిపోయింది.. ఈ ఘటనలో కారు జాతీయ రహదారిపై అవతలికి దూసుకెళ్లడంతో ఎదురుగా వచ్చిన లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. ఈ సంఘటన మండలంలోని పెద్దాయపల్లి శివారులో జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం శంకర్‌పల్లిగూడ గ్రామానికి చెందిన మాధవరెడ్డి(56), సర్దార్‌నగర్ మండలం కుకులూరు గ్రామానికి చెందిన పూర్ణచందర్‌రావు(57) ఇద్దరూ కలిసి సొంత పనిమీద కారులో మహబూబ్‌నగర్ వెళ్తున్నారు. పెద్దాయపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారిపై కారు ముందు టైరు పగిలి డివైడర్‌ను ఢీకొని డివైడర్‌పై నుంచి అవతలి రహదారిలోకి వెళ్లడంతో అటువైపుగా వస్తున్న లారీ కంటెయినర్ ఢీకొంది. దీంతో కారులో బెలూన్లు తెరుచుకున్నా వ్యతిరేక దిశలో లారీ ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న ఇద్దరూ అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. రోడ్డు ప్రమాదం జరిగి రోడ్డుకు అడ్డంగా ఉన్న వాహనాలను తీయడానికి జీఎంఆర్ అధికారులకు సమాచారం ఇచ్చినా క్రేన్ రాకపోవడంతో సుమారు గంటపాటు ట్రాఫిక్ స్తంభించింది. వెంటనే ఏఎస్ఐ గోపాల్, పోలీసులు స్థానికులతో కలిసి కారును పక్కకు నెట్టి సుమారు గంటపాటు శ్రమించి మృతదేహాలను బయటికి తీశారు. అనంతరం మృతదేహాలను జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

బతికించండి.. ప్లీజ్!

కన్నీటి వ్యథ

- కస్తూర్బా విద్యార్థినికి తలసేమియా వ్యాధి
- ప్రతినెలా డయాలసిస్ తప్పనిసరి
- ఆర్థిక లేమితో కుంగిపోతున్న తల్లిదండ్రులు
- దాతలు కరుణించాలని వేడుకోలు



కస్తూర్బాలో చదువుతున్న పావని

నవాబుపేట (జడ్చర్ల): వందలో ఒకరిద్దరికి వచ్చే మాయరోగం అభం శుభం తెలియని ఓ నిరుపేద బాలిక తలకు చుట్టుకుంది.. ఇంటిపాటున ఉంటే తల్లిదండ్రులు చదివించలేని దుస్థితి.. చేసేది లేక ఏడాదిపాటు ఇంటికే పరిమితమైన ఆ చిన్నారి ఎలాగోల చదవాలన్న పట్టుదలతో కస్తూర్బాలో చేరింది.. ఇదిలా ఉంటే విధి ఆ బాలిక జీవితంతో ఆడుకుంటుంది. తలసేమియా పేరుతో వచ్చిన మాయ రోగం ఆమెపాలిట శాపంగా మారింది. ఫలితంగా ఈ అభాగ్యురాలికి దినదినం బతుకు గండమైంది. ఆ బాలిక బతకాలంటే ప్రతినెలా డయాలసిస్ తప్పనిసరిగా చేయాల్సిందే. లేకుంటే ఆరోగ్యం క్షీణించి ప్రాణాల మీదకు వస్తుంది.

నిరుపేద కుటుంబం..

మండలంలోని పోమాల్ గ్రామానికి చెందిన చెన్నయ్య కుమార్తె పావని మండల కేంద్రంలోని కస్తూర్బాలో ఏడో తరగతి చదువుతుంది. కాగా ప్రతినెలా ఆరోగ్య పరీక్షలు చేస్తున్న తరుణంలో బాలికలకు తలసేమియా వ్యాధి ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఇందుకోసం ప్రతినెలా డయాలసిస్ చేయాలి. దీంతో చదువుకోవాలని వచ్చిన బాలికకు మాయరోగం వచ్చి ఇబ్బందులకు గురిచేస్తుంది. ఈ విషయంలో తనకు ఆయుష్షు పోసే దాతల కోసం బాలిక ఎదురుచూస్తుంది.

గ్రామీణులకు ప్రోత్సాహం

స్పోర్ట్స్

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి



బ్యాటింగ్ చేసి పోటీలు ప్రారంభిస్తున్న వెంకటేశ్వర్‌రెడ్డి

కోస్గి (మక్తల్): ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వాలు క్రీడలకు అంతగా ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో ఎందరో ప్రతిభ ఉన్న క్రీడాకారులు ప్రోత్సాహం కరువై గ్రామాలకే పరిమితమయ్యారని, నేను సైతం ఎన్నో ఆశలతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఎంతో కష్టపడినప్పటికీ ఫలితం దక్కలేదని, ప్రస్తుతం కేసీఆర్ చొరవతో తెలంగాణలో గ్రామీణ క్రీడాకారులకు సైతం ప్రోత్సాహం అందుతుండటంతో ఎన్నో అవకాశాలు లభిస్తున్నాయని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని హకీంపేటలో సర్పంచ్ అరుణ యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరాకమకొండ స్వామి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు.

పాఠశాల అభివృద్ధికి కృషి

అంతకు ముందు గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలను సందిర్శంచి పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో మినీ స్టేడియం నిర్మించాలని గ్రామస్తులు, విద్యార్థులు కోరగా ఏర్పాటుకు కృషి చేస్తానని, పాఠశాలకు ఫర్నీచర్ అందజేస్తానని హామీ ఇచ్చారు. ఇతర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. ఆటలకు సంబంధించిన సామగ్రి, కిట్లు, ఇతర అవసరమైన ఆట వస్తువుల వివరాలు తెలియజేస్తే వెంటనే అందజేస్తానన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి అవాకులు, చవాకులు మాని అభివృద్ధికి కలిసి పని చేయాలని సూచించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రికెట్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పం చ్ అరుణయాదయ్య, టీఆర్‌ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ రామకృష్ణ, నాయకులు చెన్నప్ప, పాఠశాల హెచ్‌ఎం శివశంకర్ , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందుకుంటున్న రమేష్

అచ్చంపేట రూరల్: స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ మెమోరియల్ అంతర్ రాష్ట్ర క్రికెట్ పోటీలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి. ఉదయం సెషన్‌లో అక్రమ్ సీసీ, ఆర్‌ఎస్ కేఎస్ సీసీ జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి అక్రమ్‌సీసీ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 112 పరుగులకే కుప్పకూలింది. మహమూద్ 26, అఫ్రోజ్ 25 పరుగులు చేయగా, అక్రమ్ సీసీ ప్రధాన బ్యాట్‌మెన్లను ఆర్‌ఎస్ కేఎస్ జట్టు బౌలర్ రమేష్ వెన్ను విరిచాడు. 4–18–3 వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. అనంతరం 113 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్‌ఎస్ కేఎస్ సీసీ జట్టు 14.2 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి ఛేదించింది. బ్యాట్‌మెన్ సుదర్శన్ 35 పరుగులు చేయగా, మూడు ప్రధాన వికెట్లు తీసిన బౌలర్ రమేష్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లభించింది. మధ్యాహ్నం సెషన్‌లో కేజీ వారియర్స్, మిర్యాలగూడ సీసీ జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి మిర్యాలగూడ సీసీ ఫీల్డింగ్ ఎంచుకుంది. నిర్ణీత 18 ఓవర్లలో కేజీ వారియర్స్ సీసీ జట్టు 145 పరుగులకు ఆలౌటయ్యింది. యశ్వంత్‌రెడ్డి 72 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మిర్యాలగూడ బౌలర్ శంకర్ మూడు ఓవర్లలో 25 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీశాడు. 146 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన మిర్యాలగూడ సీసీ జట్టు 109 పరుగులకే ఆలౌటయ్యింది. 37 పరుగులతో కేజీ వారియర్స్ సీసీ జట్టు గెలుపొందింది. కేజీ వారియర్స్ బౌలర్ విశ్వనాథన్ మూడు ఓవర్లలో 3 వికెట్లు తీశాడు. మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ యశ్వంత్‌రెడ్డికి లభించింది. హెచ్‌సీఏ అంపైర్లుగా ఎస్‌కె శ్రీనివాస్ రావు, రాజులు వ్యవహరించారు. నిర్వాహకులు మంజూర్, గౌరీప్రసాద్, రాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు. శుక్రవారం డెక్కన్ సీసీ, జీ సీసీ, అమ్మ హాస్పిటల్ హైదరాబాద్, సెమ్ సీసీ హైదరాబాద్ జట్లు తలపడనున్నాయి.

డాడ్జ్‌బాల్ పోటీలకు లింగంపల్లి విద్యార్థి



విద్యార్థితో ఉపాధ్యాయులు

నవాబుపేట (జడ్చర్ల): మండలంలోని లింగంపల్లి పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి పవన్‌కల్యాణ్ జాతీయ స్థాయి డాడ్జ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడని పీఈటీ జగదీష్ తెలిపారు. గత నెలలో సిద్ధిపేటలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పవన్‌కల్యాణ్ పాల్గొని ప్రతిభచాటి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడన్నారు. ఈ నెల 7 నుంచి పదో తేదీ వరకు మహారాష్ట్రలోని అమరావతిలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటాడన్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని గురువారం హెచ్‌ఎంలు లక్ష్మణ్‌కుమార్, రెహానాబేగం, ఎంపీపీ శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, సర్పంచ్‌లు ఆంజనేయులు, వీరప్ప, మాజీ ఎంపీపీ నర్సింహులు, ఎంపీటీసీ మల్లీశ్వరి అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు..



విద్యార్థులను అభినందిస్తున్న సీఐ, ఎస్‌ఐ

మక్తల్: గత నెలలో జిల్లాకేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మక్తల్ అక్షర పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభచాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ ధర్మరాజు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రస్థాయికి ఎంపికై న విద్యార్థులు ప్రణవ్, సాయిసుషి, ఆనంద్, జ్ఞానప్రకాష్, పరమేశ్వర్‌రెడ్డిలను సీఐ వెంకట్, ఎస్‌ఐ వెంకటేశ్వర్లు అభినందించారు. వీరు ఈ నెల 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కోచ్ జగదీష్‌ను అభినందించారు. కార్యక్రమంలో పీఈటీ వెంకటేష్, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కుంగ్‌ఫూలో యువకుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్

గద్వాల అర్బన్: తమిళనాడులో గతేడాది డిసెంబర్ నుంచి జనవరి 1వ తేదీ వరకు జరిగిన ఆలిండియా స్టేట్ లెవల్ మసూరియా కుంగ్‌ఫూ ఇంటర్నేషనల్ బ్లాక్ బెల్ట్ పోటీలలో గద్వాలకు చెందిన యువకులు, విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ప్రతిభ కనబర్చిన మాస్టర్ ఫారుక్, బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులు ఎండీ నిషాన్, ఖాదర్‌వలీ, అబుజాన్, షరీఫ్, హబీబ్‌ఖాన్‌లను గురువారం కలెక్టర్ రజత్‌కుమార్‌సైని తన కార్యాలయంలో అభినందించారు. ముమ్మందు మరిన్ని పతకాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

పరుగు పందెంలో గురుకుల విద్యార్థినులు



పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

గట్టు (గద్వాల): పరుగు పందెం పోటీల్లో గట్టు గురుకుల విద్యార్థినులు ప్రతిభ చాటినట్లు గురుకుల సిబ్బంది తెలిపారు. ఈ నెల 3న కర్నూలులో నేషనల్ యూత్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన పరుగు పందెం పోటీల్లో గట్టు గురుకులానికి చెందిన విద్యార్థినులు అంకిత, అమూల్య, సంధ్యారాణి, మల్లిక, సంధ్య, ప్రమీల ప్రతిభచాటి పతకాలు సాధించారన్నారు. వీరిని ఒలింపిక్ పోటీలకు సిద్ధం చేసేందుకు ఎంపిక ప్రక్రియ నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా ప్రతిభచాటిన విద్యార్థినులను ఎన్‌వైఈఎస్ జిల్లా ఇన్‌చార్జ్ విజయ్, గురుకుల ప్రిన్సిపాల్ శారద, పీఈటీ యాదమ్మ తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

దుమ్ము లేపుతున్నారు..



తిమ్మాజిపేటలో రోడ్డు పక్కన దుమ్ము

తిమ్మాజిపేట: మండలకేంద్రంలో మిషన్ భగీరథ పనుల కోసం రోడ్డును తవ్వుతున్నారు. దీంతో దుమ్ముధూళీ రేగుతుంది. ప్రయాణికులు దుమ్ము వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం నీళ్ల చల్లేవిధంగా చర్యలు తీసుకోవాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9493080108

వందశాతమే లక్ష్యం

- ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలకు ప్రణాళికలు
- వార్షిక పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు
- తిమ్మాజిపేట జూనియర్ కళాశాలలో స్టడీఅవర్స్

తిమ్మాజిపేట: ఇంటర్‌లో విద్యార్థుల విజయానికి కళాశాల అధ్యాపకులు పకడ్బందీగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా ఫలితాలు సాధించడానికి ప్రణాళికలు రూపొందించి ఆచరణలో పెడుతున్నారు. 2006లో కళాశాల ప్రారంభమైన నాటినుంచి ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తుంది తిమ్మాజిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల. మూడేళ్ల నుంచి 90శాతం ఉత్తీర్ణతతో మెరుగైన ఫలితాలు రాబడుతోంది. 2015లో 91శాతం, 2016లో 98శాతం, 2017లో 95శాతం ఫలితాలు సాధించి ప్రైవేటు కళాశాలలకు దీటుగా నిలిచింది. 2018లోనూ 100శాతం ఫలితాలు సాధించడానికి ప్రిన్సిపల్ రాఘవేందర్‌గౌడ్, అధ్యాపకులు లక్ష్మణ్, వెంకన్న, జ్యోతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, రోజువారీ టెస్ట్‌లు నిర్వహించి వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు.



కళాశాల వద్ద స్టడీ అవర్‌లో విద్యార్థులు

ప్రణాళికలు ఇవే..

విద్యార్థులు ఇంటర్‌లో విజయం సాధించడానికి అధ్యాపకులు నవంబర్ నాటికే సిలబస్ పూర్తి చేశారు. సిలబస్‌ను చిన్న చిన్న బాగాలుగా విభజించి ప్రతిరోజు వాటినుంచి 20మార్కుల పేపర్‌ను రూపొందంచి పరీక్షలు నిర్వహిస్తున్నారు. గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీషలో నిరంతరం విద్యార్థులకు స్టడీఆవర్ నిర్వహిస్తున్నారు. మార్కులను బట్టి వారిని ఎ,బి,సి,డిగా విభజించి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ఎంపీసీ విద్యార్థులను ఇంజనీరింగ్, బీపీసీ విద్యార్థులను వైద్య కళాశాలలకు తీసుకెళ్లి భవిష్యత్ ప్రణాళికలు చూయిస్తున్నారు.

పరీక్షలకు సిద్ధం



మానసికంగా పరీక్షలకు సిద్ధమయ్యాం. ఇప్పటి వరకు సిలబస్ పూర్తయింది. ప్రతి పేపర్‌పై స్పష్టమైన అవగహన వచ్చింది. ప్రాక్టికల్స్‌కు, ఫైనల్ పరీక్షలకు ఎలాంటి భయం లేదు. – *శ్రీలత*, ఎంపీసీ, సెకండీయర్

ప్రతిరోజు పరీక్షలే..



ప్రతిరోజు పరీక్షలు పెడుతున్నారు. సిలబస్ నుంచి ప్రతిరోజు కళాశాలలో స్టడీఅవర్‌లో చదివి పరీక్షలు రాయాలి. సబ్జెక్ట్‌పై పట్టు వచ్చింది. యూనిట్, స్లీప్‌టెస్ట్‌లతో అన్ని ప్రశ్నలు నేర్చుకున్నాం. – *గురుస్వామి*, బీపీసీ, సెకండీయర్

ప్రైవేటుకు దీటుగా



విద్యార్థులను ప్రైవేటు కళాశాలలకు దీటుగా తయారు చేశాం. నవంబర్ నాటికే అన్ని సబ్జెక్ట్‌లను పూర్తిచేశాం. అప్పటి నుంచి వార్షిక పరీక్షలకు సిద్ధం చేశాం. ప్రతి సబ్జెక్ట్‌పై పట్టు సాధించారు. 100శాతం పాస్ కావడానికి విద్యార్థులను తయారు చేశాం. – *రాఘవేందర్‌గౌడ్*, ప్రిన్సిపల్, జూనియర్ కళాశాల

న్యూస్ బాక్స్

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వార్డెన్లు



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వార్డెన్లు

నాగర్‌కర్నూల్: జిల్లాలోని ఎస్సీ హాస్టల్స్ వార్డెన్‌లు కలెక్టర్ శ్రీధర్‌ను గురువారం ఆయన ఛాంబర్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. డీఆర్వో మధుసూదన్‌నాయక్, సూపరెంటెండెంట్ సాబీల్, ఏఎస్‌డబ్ల్యూఓలు రాంలాల్, శ్రీకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీసీ ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోండి

నాగర్‌కర్నూల్: జిల్లాలోని తొమ్మిది, పదో తరగతి చదువుతున్న బీసీ విద్యార్థిని, విద్యార్థులు 2017–18 సంవ్సరానికి ప్రభుత్వం అందజేస్తున్న ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్‌కు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని బీసీ అభివృద్ధి అధికారి శ్రీరాములు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. htt p:/te a nfa nae parr.cff.go-v.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

స్కీమ్ వర్కర్ల సమ్మెను జయప్రదం చేయండి

నాగర్‌కర్నూల్‌రూరల్: ఈ నెల 17న నిర్వహించే స్కీమ్ వర్కర్ల దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు రామయ్య పిలుపునిచ్చారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఐకేపీ, వీఓఏల జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోని పథకాల్లో పనిచేసే వర్కర్లకు శ్రమకు తగ్గ ఫలితంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐకేపీ, వీఓఏల సంఘం అధ్యక్షులు బాలీశ్వర్, కార్యదర్శి రాజ్‌కుమార్, నాయకులు నిర్మల, సుజాత, రాములు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ఒండ్రు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

బిజినేపల్లిరూరల్: మంగనూరు ఊరచెరువు నుంచి గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా అక్రమంగా ఒండ్రుమట్టిని తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని గురువారం గ్రామానికి చెందిన 12మంది వార్డు సభ్యులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు మంగనూరు ఊర చెరువు కింద ఉన్న శిఖం భూములలో ప్రతిమ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్‌వారు అక్రమంగా వాహనాలను పెట్టి నల్ల మట్టిని తొలగించారని పేర్కొన్నారు. గ్రామానికి చెందిన కొందరితో మిలాఖత్ అయి గ్రామస్తులను మోసగించారని, పంచాయతీ తీర్మానం లేకుండా ఎలా ఒండ్రు తొలగించారో తెలపాలని తీర్మానం చేసుకున్నారు. తహసీల్దార్‌కు రెండు రోజుల క్రితం ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించా రు. రెండురోజుల్లో చర్యలు తీసుకోకుంటే మంగనూర్ ప్ర జలంతా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని, ఒండ్రుమట్టి విషయంలో డబ్బులు వసూలు చేసిన వా రిపై చర్యలు తీసుకునేవరకు పోరాడుతామని తెలిపారు.



పంచాయతీలో తీర్మానం చేస్తున్న వార్డు సభ్యులు

ప్రతిఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

తెలకపల్లి: ప్రతిఒక్కరూ మరుగుదొడ్లు నిరిమ్ంచుకోవాలని ఎంపీడీఓ కాళిందిని అన్నారు. గురువారం మండలంలోని వట్టిపల్లి గ్రామాన్ని సందర్శించి ప్రభుత్వం అందజేసిన సబ్సిడీ గొర్రెలను పరిశీలించారు. గ్రామంలో నీటి ట్యాంకులను శుభ్రపర్చాలని, మురుగు గుంటలను పరిశీలించారు. ఎక్కడా అపరిశుభ్రత లేకుండా చూడాలని గ్రామస్తులకు సూచించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మరుగుదొడ్లకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.

ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలి



రికార్డులను పరిశీలిస్తున్న మానిటరింగ్ అధికారి

బిజినేపల్లిరూరల్: పాఠశాలలో సామర్థ్యాలు చేరుకోలేని పిల్లలకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర మానిటరింగ్ అధికారి మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని లింగసానిపల్లి యూపీఎస్‌ను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు పుస్తకాల బరువును తగ్గించాలని, సులువుగా అర్థమయ్యే విధంగా బోధించేందుకు ఉపాధ్యాయులు పనిచేయాలని సూచించారు. పాఠశాలలో భాగంగా ఎల్.ఇ.పి 3 ఆర్‌ఎస్ పుస్తకాల బరువు, సి.సి.ఇ తదితర అంశాలు పరిశీలించారు. తరగతి గదిలో బోధన విధానాన్ని అడిగి తెలుసుకున్నా రు. మానిటరింగ్ ఆధికారి రఘునందన్, హెచ్‌ఎం కిషన్‌రావు, ఉపాధ్యాయులు సుమతి, చలపతిరావు, శ్రీవాణి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాడూరు: సీపీఎస్ తాడూరు, యూ పీఎస్ యాదిరెడ్డిపల్లి, పీఎస్ ఇంద్రకల్, కేజీబీవీ పాఠ శాలలను గురువారం రాష్ట్ర మానిటరింగ్ కమిటీ అధి కారి కస్నానాయక్ అన్నారు. సీఆర్పీ నరేందర్‌తో కలిసి ఆయా పాఠశాలలను సందర్శించి లెఫ్, త్రీఆర్‌ఎస్ కార్యక్రమ అమలు, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలకు సంబంధించిన లెఫ్, ట్రిపుల్ ఆర్ అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని రికార్డులు, వసతుల నిర్వహణ గురించి హెచ్‌ఎంల ద్వారా తెలుసుకున్నారు. హెచ్‌ఎంలు రాఘవేందర్, కేజీబీవీ ఎస్‌ఓ పాల్గొన్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. జమ్మూ–కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్‌లలో చిరు జల్లులు/మంచు కురవచ్చు. కేరళ తీరం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్‌లలో దట్టమైన పొగమంచు ఆవరించవచ్చు. ఉత్తరప్రదేశ్ ఉత్తరం, బిహార్‌లలో చల్లటి వాతావరణం నెలకొని ఉంటుంది.

మహబూబ్‌నగర్ వాతావరణం

గరిష్టం కనిష్టం
30.2°/16.9°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.3	05.0
కోల్‌కతా	21.4	12.6
బెంగళూరు	28.3	17.0
ముంబై	30.5	16.4
చెన్నై	30.0	22.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కడప	32.2/18.5	నిజామాబాద్	30.0/14.9
ఒంగోలు	31.9/22.2	కరీంనగర్	29.6/12.5
అనంతపురం	31.8/17.1	కాకినాడ	29.4/20.0
కర్నూలు	31.5/19.7	హైదరాబాద్	29.3/16.9
మహబూబ్‌నగర్	31.3/18.9	రంగారెడ్డి	29.3/16.9
నెల్లూరు	31.1/22.8	నల్లగొండ	29.3/15.0
చిత్తూరు	31.1/19.3	ఆదిలాబాద్	28.9/07.0
తిరుపతి	31.1/19.3	విశాఖపట్నం	28.8/21.5
మెదక్	31.1/12.0	ఏలూరు	28.8/19.4
విజయవాడ	31.0/19.0	రాజమండ్రి	28.8/19.4
ఖమ్మం	30.6/14.2	తాడేపల్లిగూడెం	28.8/19.4
వరంగల్	30.2/18.0	శ్రీకాకుళం	28.0/16.0
గుంటూరు	30.2/16.0	విజయనగరం	28.0/16.0

బుల్లితెర W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 హెల్త్ ప్లస్
సా.04.30 హ్యాపీ జర్నీ
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పూజ
ఉ.09.30 దేవుడు చేసిన మనుషులు
మ.12.00 గజిని
మ.03.00 రగడ
సా.06.00 ఇష్క్



మూవీస్ నౌ
ఉ.06.30 గాడ్జిల్లా
ఉ.08.45 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్
ఉ.10.35 ద జంగిల్ బుక్
మ.03.05 రష్ అవర్ 3
రా.07.15 మినియన్స్




హెచ్‌బీవో
ఉ.04.16 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.07.01 ఇన్‌సెప్షన్
ఉ.09.21 ద టక్సెడో
మ.03.58 ద అకౌంటెంట్
రా.10.55 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.01 జంగిల్ ఆల్ ద వే
ఉ.07.25 టాయ్ యమ్ గూంగ్ 2
మ.12.13 స్పీడ్
సా.06.51 టాయ్ స్టోరీ 3
రా.09.00 ద వోల్వరిన్



మా మూవీస్
ఉ.07.00 143- ఐ మిస్ యు
ఉ.09.00 బెండు అప్పారావ్
మ.12.00 ద్రోణాచార్యస
మ.03.00 రాజుగారి గది
సా.06.00 ఎవడు



జీ సినిమా
ఉ.04.45 తేరీ మేరీ కహానీ
ఉ.08.04 సిర్ఫ్ తుమ్
ఉ.10.57 ఖతర్నాక్ ఇష్క్
సా.05.11 రివాల్వర్ రాజా
రా.08.00 హాలిడే



ప్రయోజనకారి.. వేపపూత యూరియా

- ఉత్పత్తి తప్పనిసరి చేస్తూ ప్రభుత్వ ఆదేశాలు
- వాడకంతో ఉపయోగాలు, ప్రత్యేకతలపై ఏడీఏ మహ్మద్ ఖాద్రీ సలహాలు, సూచనలు



పొలంలో యూరియా వేస్తున్న రైతు

అలంపూర్: పంటల సాగులో యూరియా వాడకం తప్పనిసరి. ఇది ప్రస్తుతం మార్కెట్‌లో రెండు రకాలుగా లభ్యమవుతుంది. ఒకటి సాధారణ యూరియా కాగా, మరొకటి వేప పూత యూరియా. అయితే ఇప్పటి నుంచి వేప పూత యూరియానే ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో వేప పూత వాడకం ద్వారా ఉపయోగాలు, బహుళ ప్రయోజనాలపై అలంపూర్ ఏడీఏ మహ్మద్ ఖాద్రీ ఇచ్చిన సలహాలు, సూచనలు ఇలా ఉన్నాయి.

వేప ప్రయోజనం

తరతరాల నుంచి వేప చెట్టు వల్ల మానవులు ఎన్నో రకాలుగా లాభం పొందుతున్నారు. అలాగే, వేప గింజలు, ఆకులు, నూనె, బెరడు, వేర్లు ఇలా అన్నీ రైతు నేస్తాలే. ఇలాంటి లక్షణాలతోనే వేప వృక్షం క్రిమి సంహారిణిగా మారింది. దీనికి తోడు వేప గింజల్లో నూనె శాతం అధికంగా ఉండడం వలన వేప విలువ మరింత పెరిగింది.

యూరియా ప్రయోజనం

పంటకు నత్రజని పోషకాన్ని 80 శాతం యూరియా రూపంలో అందిస్తారు. యూరియాలో నత్రజనితోపాటు 20 శాతం కర్బనం, 26 శాతం ఆక్సీజన్, 6 శాతం హైడ్రోజన్ మూలకాలు ఉన్నాయి. నత్రజని మూలకాన్ని పంటలు సద్వినియోగం చేసుకోకపోతే వృథాగా భూమిలోకి పోతుంది.

అధికారి సలహా



మహ్మద్ ఖాద్రీ
ఏడీఏ, అలంపూర్

వేపపూత ఉపయోగం

వేప పూత యూరియాలో రెండు అంశాలు ఉన్నాయి. గాలి సహజ వాయువుల ద్వారా యూరియా తయారీ మొదటి అంశం. ఈ విధంగా తయారైన సన్న యూరియాపై వేప నూనె పూతల పట్టించడం.

లాభాలు ఇలా..

సాధరణంగా సన్న యూరియా తేమను గ్రహించి బస్తాల్లో కొంత మేర కరుగుతుండగా, మరి కొంత గడ్డ కడుతుంది. అయితే, వేప పూత యూరియాలో వేప నూనె పొరగా ఉండడంతో తేమను త్వరగా గ్రహించదు. సాధారణ యూరియా నీటిలో సులువుగా కరుగుతుంది.

పనిచేసే విధానం

సాధారణంగా యూరియా ఎరువులో నత్రజని అమ్మోనియం రూపంలో ఉంటుంది. యూరియా పొలాలకు వేసినప్పుడు భూమిలో ఉండే నైట్రిఫయింగ్ బాక్టీరియా అమ్మోనియం రూపంలో ఉండే నత్రజనిని నైట్రేట్ రూపంలోకి మార్చి మొక్క వేరు వ్యవస్థకు అందకుండా భూమి పొరల్లోకి వెళ్లి యూరియా వృథా అవుతుంది. అయితే వేప పూత యూరియా వాడకం వల్ల ఈ బాక్టీరియా చనిపోయి వృథాను అరికడుతుంది.

ఎలా వాడాలి

పంట అవరాలు అనుగుణంగా రెండు సార్లు వేప పూత యూరియా వేయాలి. భూమిలో సరైన తేమ ఉన్నప్పుడే యూరియా వేయాలి. వరి లాంటి పొలాల్లో నీటిని తీసి వేసి యూరియా వేయాలి. మరుసటి రోజు నీరు పెట్టాలి. ఇక తేలిక నేలల్లో తేలికపాటి తడి ఇచ్చి వేప పూత యూరియా వేయాలి. అలాగే, బరువు నేలల్లో తడి ఇచ్చే ముందు ఎరువు వేస్తే సరిపోతుంది.

భవిష్యం

మేషం: పనుల్లో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. కొన్ని సమస్యలు చికాకు పరుస్తాయి. బంధువిరోధాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశానిస్పృహలు.

వృషభం: మిత్రులు, బంధువులు ఒత్తిడులు పెంచుతారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహమే.



మిథునం: సంఘంలో విశేష ఆదరణ. యత్నకార్యసిద్ధి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల మార్పులు.

కర్కాటకం: ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు నత్తనడకనే సాగుతాయి.

సింహం: ప్రత్యర్థులు మిత్రులుగా మారతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దైవ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

కన్య: రుణాలు చేస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు. సోదరుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో సమస్యలు ఎదుర్కొంటారు.

తుల: ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి. మీ సత్తా చాటుకుంటారు. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

వృశ్చికం: కొన్ని సమస్యలు పరిష్కారం. శుభవార్తలు. ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

ధనుస్సు: పనులు కాస్త మందగిస్తాయి. అనారోగ్యం. కుటుంబసభ్యులతో విభేదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

మకరం: దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు ఎదుర్కొంటారు. బంధువుల నుంచి ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళంగా ఉంటుంది.

కుంభం: ప్రముఖుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. అప్రయత్న కార్యసిద్ధి. ఇంటర్వ్యూలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

మీనం: యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. నూతన విద్యావకాశాలు. ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం

తిరుమలలో గురువారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 18 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీగా లేవు
రూ.50 గదులు	– ఖాళీగా లేవు
రూ.100 గదులు	– ఖాళీగా లేవు
రూ.500 గదులు	– ఖాళీగా లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	– ఖాళీగా లేవు
వసంతోత్సవం	– ఖాళీగా లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	– ఖాళీగా లేవు
శుక్రవారం ప్రత్యేక సేవ	: అభిషేకం



మామిడి రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారి శ్రీనివాసాచారి

గట్టు (గద్వాల): మామిడి తోటలు సాగు రైతులు కొన్ని రకాల యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులను సాధించొచ్చని గద్వాల ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసాచారి తెలిపారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు గట్టుకు చెందిన రామకృష్ణారెడ్డి తోటలో గురువారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసాచారి మాట్లాడుతూ మామిడి తోటలో పూత బాగా రావడానికి 13–0–45(పొటాషియం నైట్రేట్) 10గ్రాముల మందును లీటర్ నీటిలో, యూరియా 5గ్రాములను లీటర్ నీటిలో కలిపి మామడి చెట్లపై పిచికారీ చేయాలని సూచించారు. అలాగే, తేలిక పాటి తడులు ఇవ్వాలన్నారు. బూడిద తెగులు నివారణకు హెక్సాకొనజోల్ ఒక గ్రాముని లీటర్ నీటికి, కార్బన్‌డిజమ్ ఒక గ్రాముని లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. అలాగే, తేనె మంచు పురుగు(జిగుట) నివారణకు ఇమిడాక్లోఫ్రిడ్ ఒక గ్రాముని లీటర్ నీటిలో, ఎసిటామిప్రైడ్ 0.5గ్రాములను లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని వెల్లడించారు. ఆకుమచ్చ తెగులు నివారణకు సీఓసీని 3గ్రాములను లీటర్ నీటిలో, మ్యాంకోజబ్(ఎం–45) 2.5 గ్రాములను లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని ఆయన తెలిపారు. హెచ్‌ఓ మహేష్, రైతులు రామకృష్ణారెడ్డి, రాకేష్, జయసింహారెడ్డి, రాఘవేంద్రాచారి, ఆంజనేయులు, బజారి, గోవిందు, కుర్వ వీరన్న, తెలుగు వీరన్న పాల్గొన్నారు.

చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	158	185



బాలికా విద్యపై ప్రభుత్వ నిర్లక్ష్యం

- సావిత్రిబాయి జయంతిని మహిళా అక్షరాస్యత దినోత్సవంగా ప్రకటించాలి
- మహనీయుల స్ఫూర్తి సభలో కోదండరాం



సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న కోదండరాం తదితరులు

కొల్లాపూర్ రూరల్: సావిత్రీబాయి జయంతిని ప్రభుత్వం అధికారికంగా మహిళా అక్షరాస్యత దినంగా పాటించాలని టీజేఏసీ చైర్మన్, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. కొల్లాపూర్‌లోని మహబూబ్ ఫంక్షన్ హాల్‌లో గురువారం తెలంగాణ నవ నిర్మాణ వేదిక టీజేఏసీ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మహనీయుల స్ఫూర్తి సభ నిర్వహించారు. ఈ సభకు ప్రొఫెసర్ కోదండరాం, జస్టిస్ చంద్రకుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ మహిళల విద్య పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. మహిళల అక్షరాస్యత పెంపొందించేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. దేశంలో పురుషుల కంటే స్త్రీల అక్షరాస్యత 20 శాతం తక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక విద్యను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. జ్యోతిరావు పూలే ఆనాడు హంటర్ కమిషన్‌ను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. కులవివక్ష పోవాలని, విద్య ద్వారానే సమాన న్యాయం జరుగుతుందని, నైపుణ్యం పెరుగుతుందని ఆనాడే పూలే పేర్కొన్నారన్నారు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ప్రైమరీ విద్యకు నిధులు వెచ్చించకుండా ఉన్నత విద్యపై మక్కువ చూపుతుందని విమర్శించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న శ్రీశైలం నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని, వారి పునరావాసం కోసం కూడా పోరాటాలు చేయడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు.

సమానంగా పెంచాలి..

జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ మగపిల్లలతోపాటు ఆడపిల్లలను కూడా సమానంగా పెంచి చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. రాష్ట్రంలో ప్రైవేటు విద్యను పూర్తిగా బంద్ చేసి ప్రభుత్వ విద్యను ఉచితంగా అందించాలని, ప్రభుత్వ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతకు ముందు ప్రొఫెసర్ కోదండరాం, జస్టిస్ చంద్రకుమార్‌లు సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొల్లాపూర్ నియోజకవర్గంలోని 70 మంది ఉపాధ్యాయురాళ్లను సన్మానించారు. సభ నవ నిర్మాణ వేదిక రాష్ట్ర అధ్యక్షులు మురళీధర్‌గుప్తా ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో వనపర్తి జేఏసీ నాయకులు వేణుగోపాల్‌నాయుడు, ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాష్, కళాకారులు నర్సింహులు, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ రంగస్వామి, కొల్లాపూర్ జేఏసీ చైర్మన్ వసంతకుమార్, నవ నిర్మాణ వేదిక జిల్లా నాయకులు రామచంద్రయాదవ్, ప్రవీణ్‌కుమార్, దండోరా జిల్లా నాయకులు రాము, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో 869.6 అడుగుల నీటిమట్టం

దోమలపెంట (అచ్చంపేట): శ్రీశైలం జలాశయంలో గురువారం 869.6 అడుగుల వద్ద 139.9705 టీఎంసీల నీటినిల్వ ఉంది. జలాశయం ఎగువన పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమకు 2 వేలు, మల్యాల ఎత్తిపోతల నుంచి హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్‌కు 2,363, ముచ్చుమర్రి నుంచి కేసీ కెనాల్‌కు 440, రేగుమాన్‌గడ్డ నుంచి ఎంజీకేఎల్‌ఐకి 1,600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. 24 గంటల వ్యవధిలో భూగర్భ కేంద్రంలో పంప్‌మోడ్ పద్ధతిలో సాగర్ జలాశయం నుంచి శ్రీశైలం జలాశయంలోకి 257 క్యూసెక్కుల నీటిని తరలించారు. దీనికి 0.167 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగించారు. కాగా సాగర్ జలాశయంలో నీటిమట్ట 540.0 అడుగులకు తగ్గకుండా ఉంటేనే పంప్‌మోడ్ పద్ధతిలో నీటిని శ్రీశైలం జలాశయంలోకి ఎత్తిపోతల చేసే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం సాగర్ జలాశయం దాదాపుగా 540.0 అడుగులకు చేరుకుంది. భూగర్భ కేంద్రంలో పంప్‌మోడ్ పద్ధతి ద్వారా నీటిని తరలించే ప్రక్రియ నిలిచిపోనుంది.

ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రాజు



రవీందర్‌రెడ్డికి వినతి అందజేస్తున్న నాయకులు

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): తెలంగాణ 4 క్లాస్ ఎంప్లాయీస్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కె.రాజు ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో ఎన్నికైన రాష్ట్ర కమిటీలో జిల్లాకు చెందిన ఇద్దరికి చోటు లభించింది. ఇందులో భాగంగా కార్య నిర్వాహక సభ్యుడిగా జి.కృష్ణయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజు మాట్లాడుతూ టీఎన్‌జీఓ సెంట్రల్ కమిటీకి అనుసంధానంగా తమ యూనియన్ పనిచేస్తుందన్నారు. 4 క్లాస్ ఎంప్లాయిస్ సమస్యలను సెంట్రల్ యూనియన్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. తనను రాష్ట్ర కమిటీలో తీసుకున్నందుకు రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్‌జీఓ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

ఇంటికి చేరిన మతిస్థిమితం లేని మహిళ



ధరూరు (గద్వాల): మతి స్థిమితం సరిగా లేని ఓ మహిళ ఇటీవలే బీహార్‌లో ప్రత్యక్షం కాగా.. ఆమె సమాచారం ఫేస్‌బుక్‌లో రావడంతో ఎస్పీ ఆదేశానుసారం పోలీసులు అక్కడి స్వచ్ఛంద సంస్థ సహకారంతో క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఎస్‌ఐ మురళీగౌడ్ కథనం ప్రకారం.. చింతరేవులకు హుస్సేన్‌బీ కొంతకాలంగా మతిస్థిమితం కోల్పోయి నెల రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఈ క్రమంలో గత నెల 28న ఫేస్‌బుక్‌లో ఆమె బీహార్‌లో ఉన్నట్లు తెలుసుకున్న ఎస్పీ విజయ్ కుమా ర్ వెంటనే తమకు సమాచారం అందించడంతో రేవులపల్లి పోలీసులు బీహార్‌కు వెళ్లి సంకల్ప హ్యూమన్ వెల్ఫేర్ సొసైటీ సహకారంతో ఇక్కడికి తీసుకువచ్చారు. గురువారం ఆమె కుమారుడు ఇర్ఫాన్‌కు అప్పగించారు.

ధ్యానంతో ఒత్తిడి జయించొచ్చు



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ ఏపీడీ మల్లేశ్వర్‌రావు

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులు మానసిన ఒత్తిడికి గురవుతుంటారని, అలాంటి వారు ధ్యానంతో ఒత్తిడిని జయించవచ్చని డీఆర్‌డీఓ ఏపీడీ మల్లేశ్వర్‌రావు అన్నారు. డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో స్థానిక డ్వామా కార్యాలయ సమావేశ మందిరంలో మూడు రోజులుగా నిర్వహించిన ధ్యాన శిక్షణ శిబిరం గురువారం ముగిసింది. రామచంద్ర మిషన్ ప్రతినిధి ఆంజనేయులు యోగా, ధ్యానంలో మెళకువలు, పద్ధతులు, చేసే విధానాన్ని మూడు రోజుల పాటు వివరించారు. ముగింపు కార్యక్రమంలో ఏపీడీ మాట్లాడుతూ కలెక్టర్ రొనాల్డ్‌రోస్ సూచన మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. 60 మంది ఉద్యోగులు హాజరయ్యారని, ఈ కార్యక్రమం ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. శిక్షణ పొందిన ఉద్యోగులు ప్రతిరోజు తమ ఇళ్ల వద్ద ఉదయం ధ్యానం సాధన చేయాలని సూచించారు. దీంతో మానసిక ఒత్తిడిని జయించడంతోపాటు ఆరోగ్యానికి కూడా చాలా మంచిదన్నారు. భవిష్యత్‌లోనూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడానికి కృషిచేస్తామన్నారు.

కేటీఆర్‌ను కలిసిన శంభీపూర్ రాజు



ఎమ్మెల్సీ, టీఆర్‌ఎస్ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు శంభీపూర్ రాజు జన్మదినం సందర్భంగా గురువారం ఆయన రాష్ట్ర మంత్రి కేటీఆర్‌ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు ఎంపీ బాల్క సుమన్ శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

పుస్తెలతాడు చోరీ

పెద్దకొత్తపల్లి (కొల్లాపూర్): మండలంలోని పెద్దకారుపాములకు చెందిన బైరోజీ అంజనమ్మ అనే మహిళ మెడలోని పుస్తెల తాడును బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకెళ్లారని ఎస్‌ఐ నరేష్ తెలిపారు. బుధవారం రాత్రి ఇంట్లో నిద్రించగా 11 గంటల సమయంలో బాత్రూం వెళ్లేందుకు అంజనమ్మ బయటకు వచ్చింది. పక్కనే మాటేసిన గుర్తుతెలియని వారు ఆమెపై దాడి చేసి 3 తులాల బంగారు పుస్తెలతాడును కత్తిరించుకుని పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

నిందితులకు జైలుశిక్ష

పెద్దకొత్తపల్లి (కొల్లాపూర్): రైతులపై దాడి చేసిన నిందితులు మార్క వెంకటస్వామి, మార్క రామకృష్ణకు నాగర్‌కర్నూల్ సబ్ కోర్టు జడ్జి శ్రీనివాసరెడ్డి ఏడేళ్ల జైలుశిక్షతోపాటు చెరొకరికి రూ.5 వేల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని ఎస్‌ఐ నరేష్ తెలిపారు. 2013లో కల్వకోల్ గ్రామానికి చెందిన రైతులు చింతకుంట శేఖర్, చింతకుంట బాలస్వామి వేరుశనగ పైరులోకి ఎద్దుల బండిని తీసుకెళ్తుండగా వద్దని నివారించినందుకు రైతులపై దాడి చేసి గాయపర్చిన వెంకటస్వామి, రామకృష్ణలకు ఏడేళ్ల జైలుశిక్ష, జరిమానా విధిస్తూ గురువారం తీర్పునిచ్చినట్లు ఎస్‌ఐ వివరించారు. ఈ కేసు విచారణలో భాగంగా పీపీ రామ్మూర్తి 32 మంది సాక్షులను ప్రవేశపెట్టారు.

గద్వాలలో ఐటీ అధికారుల దాడులు



రికార్డులను కారులో తీసుకెళ్తున్న ఐటీ అధికారులు

గద్వాల రూరల్: జోగుళాంబ జిల్లావ్యాప్తంగా ఇన్‌కం ట్యాక్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు జరిపారు. ఈ క్రమంలో జిల్లా కేంద్రమైన గద్వాల శివారులో ఉన్న జిన్నింగ్ మిల్లులపై ఇన్‌కం ట్యాక్స్ అధికారులు ఆరు బృందాలుగా ఏర్పడి.. ఏకకాలంలో దాడులు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారంతో హైదరాబాద్ నుంచి వచ్చిన ఇన్‌కం ట్యాక్స్ అధికారులు తనిఖీలకు వచ్చి తమ పని తాము కానిచ్చి వెళ్లారు. ఈ సందర్భంగా అయిజ రోడ్డులోని రమ్య జిన్నింగ్ మిల్లు, శ్రీసాయి జిన్నింగ్ మిల్లులో ఆకస్మిక తనిఖీలు జరిపి.. పత్తి విత్తన లావాదేవీలు, స్టాకు వివరాలు, ఎగుమతులు, దిగుమతులు, రైతులు, విత్తన కంపెనీల వివరాలపై ఆరా తీశారు. అనంతరం మిల్లులకు సంబంధించిన రికార్డులను పరిశీలించేందుకు వారి వెంట తీసుకెళ్లారు. అంతేకాక సంబంధిత యజమానుల ఇళ్లకు వెళ్లి రికార్డులను పరిశీలించినట్లు సమాచారం. ఈ తనిఖీలకు సంబంధించిన సమాచారాన్ని తెలిపేందుకు సంబంధిత అధికారులు సుముఖత వ్యక్తం చేయలేదు. అయితే తనిఖీలపై ఎలాంటి స్పష్టత లేకపోవడం, దానికి తోడు ఇళ్లకు వెళ్లడం పలు అనుమానాలకు తావిస్తోంది. అలాగే అయిజలోని మూడు మిల్లులను తనిఖీ చేసి పలు కీలక రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.

30కిపైగా మిల్లులు

జిల్లాకేంద్రంలో సుమారు 30కి పైగా జిన్నింగ్ మిల్లులు ఉన్నాయి. అయితే పలు మిల్లుల్లో ఆర్థిక లావాదేవీలు, రైతుల కొనుగోలు వివరాలు, స్టాకు పట్టికలు తదితర అంశాలకు సంబంధించిన ఎలాంటి రికార్డులు లేకుండా వ్యాపార లావాదేవీలు చేసినట్లు అధికారుల తనిఖీలలో తెలిసిందని సమాచారం. ఇక పలు కీలక డాక్యుమెంట్లు, రికార్డులను సైతం వారు స్వాధీనం చేసుకున్నారు. అనుమానితుల బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేసినట్లు తెలిసింది. అధికారులు దాడులు నిర్వహిస్తున్న క్రమంలో పలువురు యజమానులు గ్రహించి కీలక డాక్యుమెంట్లను రహస్య స్థావరాలకు తరలించినట్లు సమాచారం. ఇక ఇళ్లలో దాడులు చేసిన క్రమంలో పలు ఆసక్తికర అంశాలు కూడా బయటకు వచ్చాయి. ఇక అధికారుల దాడులు లోతుగా చేయడంతో పలుకుబడి ఉన్న వ్యక్తులు కావడం, రాజకీయ అండదండలు ఉండటంతో అధికారులు సైతం పూర్తిస్థాయిలో విచారణ చేసేందుకు నిరాకరించినట్లు కూడా విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా జోగుళాంబ జిల్లాలో ఐటీ అధికారులు దాడులు చేయడం ఒక మంచి పరిణామం అయినా.. అధికారుతు తమ ఉనికిని చాటి చెప్పేందుకే తూతూ మంత్రంగా ఇలాంటి దాడులు చేస్తున్నట్లు పలువురు మిల్లుల యజమానులు విమర్శలు చేస్తున్నట్లు తెలిసింది.



ఎస్ఎల్ డీసీ కళాశాల భవనం

ఇక ప్రభుత్వ కళాశాల..

- ఎస్ఎల్‌డీసీని స్వాధీనం చేసుకుంటూ జీఓ విడుదల
- శ్రీ చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా పేరు మార్పు
- 33ఏళ్లకు సాకారమైన విద్యార్థుల కల
- ఆస్తుల విలువ రూ.50కోట్ల పైనే
- ఇప్పటివరకు 19వేల మంది పట్టభద్రులు



దివంగత చిట్టెం నర్సిరెడ్డి కళాశాల వ్యవస్థాపకులు

నారాయణపేట: 33ఏళ్లుగా నారాయణపేట డివిజన్ నిరుపేద విద్యార్థులు కంటున్న కల ఎట్టకేలకు సాకారమైంది. నారాయణపేటలోని సూర్యలక్ష్మి డిగ్రీ కళాశాలను ప్రభుత్వ పరం(ఫిజికల్ టేకోవర్) చేస్తూ జీఓ 1 విడుదలైంది. కళాశాల పేరును మారుస్తూ శ్రీ చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా మారుస్తున్నట్లు ఈ జీఓలో పేర్కొన్నారు. డివిజన్‌లోని 11 మండలాల్లోని నిరుపేద విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దిన ఈ కళాశాల ప్రస్తుతం ప్రభుత్వపరం కావడంతో ఇంకా ఎందరికో మేలు చేకూరనుంది.

1984లో ప్రారంభం

మక్తల్ మాజీ ఎమ్మెల్యే దివంగత చిట్టెం నర్సిరెడ్డి ఈ ప్రాంత నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలన్న లక్ష్యంతో 1984లో సూర్యలక్ష్మి ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా సూర్యలక్ష్మి డిగ్రీ కళాశాల(ఎస్ఎల్ డీసీ)ని స్థాపించారు. సూర్యలక్ష్మి కాటన్ మిల్ యాజమాన్యం సహకారంతో భవనాలు నిర్మించారు. తమ పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవాలన్న భావనతో ఇక్కడి రైతులు కూడా అప్పట్లో దాదాపు రూ. 8 లక్షలను విరాళంగా సమకూర్చారు. అలాగే, 10 ఎకరాల స్థలంలో ఎస్ఎల్‌డీసీ 33 మంది విద్యార్థులు, బీఏ, బీకాం కోర్సులు, 8 మంది అధ్యాపకులతో ప్రారంభమైంది. ప్రస్తుతం ఇక్కడ 1,100 మంది విద్యార్థులు ఉండగా బీఏ, బీకాంతో పాటు బీకాం కంప్యూటర్స్, ఎంపీసీ, బీజెడ్‌సీ, ఎంపీఎస్, ఎంఎస్‌సీఎస్, ఎంపీసీఎస్ కోర్సులు ఉన్నాయి. కాగా, ఈ కళాశాల ద్వారా ఇప్పటివరకు 19 వేల మందికి పైగా పట్టభద్రులుగా బయటకు వెళ్లగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, వైద్యులు, ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరపడ్డారు. కాగా, ప్రస్తుతం కళాశాలను ప్రభుత్వ పరం చేయడంతో అధ్యాపక, అధ్యాపకేతర ఉద్యోగులుగా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా వేతనాలు అందనుండగా, బదిలీలు కూడా జరుగుతాయి.

జీఓలా జారీ ఇలా

కళాశాలను ప్రభుత్వ పరం చేసుకోవాలని కళాశాల యాజమాన్యం తీర్మానం చేసి కళాశాల ఆస్తులతో పాటు అధ్యాపకులు, బోధనేతర సిబ్బందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి కోరుతూ 1991లోనే నివేదిక సమర్పించారు. అప్పట్లో ప్రభుత్వం ఆర్ట్స్ విభాగంలో బీఏ(ఈపీపీ), బీకాం(జనరల్) కోర్సులతో పాటు 12 మంది అధ్యాపకులు, 16 మంది బోధనేతర సిబ్బందిని ఎయిడెడ్ కళాశాల కింద తీసుకుంటూ జీఓ 173ను విడుదల చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2004లో జీఓ 3ను విడుదల చేయగా, 2009లో జీఓ 143ను విడుదల చేస్తూ జీఓ 3లో ఉన్న అంశాలను అమలు చేయాలని ఆదేశించారు. అలాగే, కళాశాల పేరును మారుస్తూ శ్రీ చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా మార్చారు. అ తర్వాత 8 జనవరి 2010న జీఓ 2ను విడుదల చేస్తూ అన్ ఎయిడెడ్ కోర్సులైన బీఎస్‌సీలో బీజడ్‌సీ, ఎంపీసీ, ఎంపీఎస్ కోర్సులతో పాటు 17 మంది అధ్యాపకులను, కాంట్రాక్ట్ పద్ధతిపై 21 మంది బోధనేతర సిబ్బందిని ఔట్‌సోర్సింగ్ విధానంలో తీసుకోవాలని ఉత్తర్వులో పేర్కొంది. దీంతో వరంగల్ ఆర్‌జేడీ 21 సెప్టెంబర్ 2010న పరిశీలించి నివేదికలను ప్రభుత్వానికి నివేదించారు. ఇది ఇప్పుడు అమలులోకి వచ్చింది.

రూ.50 కోట్లకు పైగా ఆస్తులు

కళాశాల పేరిట రూ.50 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నాయి. దాదాపు రూ.20 కోట్ల విలువైన 461 సర్వే నంబర్‌లోని 8 ఎకరాల భూమి, పస్తుతం ఉన్న ఎస్ఎల్‌డీసీ కళాశాల భవనం, ల్యాబ్ పరికరాలు ఉన్నాయి. వీటిని ప్రభుత్వానికి అప్పగించనున్నారు.

ఎస్ఎల్‌డీసీ వివరాలు

భూమి	08	ఎకరాలు
తరగతి గదులు	21	
భవనాలు	06	
ఎయిడెడ్ టీచింగ్ పోస్టులు	12	
నాన్ టీచింగ్‌పోస్టులు	16	
అన్‌ఎయిడెడ్ టీచింగ్‌పోస్టులు	17	
నాన్ టీచింగ్‌పోస్టులు	21	

మా నాన్న ఆశయం



మా తండ్రి దివంగత ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు ఏర్పాటు చేసిన ఎస్ఎల్‌డీసీని ప్రభుత్వ పరం చేయాలనే లక్ష్యం ఉండేది. 33 ఏళ్లకు మా నాన్న కల నేరవేరింది. గత పదేళ్లుగా ఎస్ఎల్‌డీసీని ప్రభుత్వం పరం చేయాలని కృషి చేస్తున్నాం. దీనిని నెరవేర్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. – చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే, మక్తల్

మాట నిలబెట్టుకున్నాం



నారాయణపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక ఉన్నత చదువులు చదువుకునేందుకు నిరుపేద విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు ఇక తీరనున్నాయి. ఎస్ఎల్‌డీసీని ప్రభుత్వపరం చేసేందుకు కరస్పాండెంట్, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డితో కలిసి కృషి చేశాం. ఇలా ఏడాదికి విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి జీఓ విడుదల చేసిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నాం. – ఎస్.రాజేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే, నారాయణపేట

విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్



నారాయణపేట డివిజన్‌లో ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకిదే కానుంది. తద్వారా ఈ ప్రాంత నిరుపేద విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని చెప్పొచ్చు. ఇది వరకు కళాశాలలో కాంట్రాక్ట్ పద్ధతిన బోధించిన అధ్యాపకులు, బోధనేతర సిబ్బందికి కూడా ఉద్యోగ భద్రత కలుగుతుంది. ఈ విషయంలో సహకరించిన అందరికీ ధన్యవాదాలు. – సత్యభాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్

బా

ధన్వాడ: యుక్త వయసు బాలికలలో మనోధైర్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం 'వాయిస్ 4 గర్ల్స్' అనే ఎన్జీవోతో కలిసి పలు కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగా మాహబూబ్‌నగర్ జిల్లాలోని ధన్వాడ, మహబూబ్‌నగర్, అడ్డాకుల, మద్దూరు, నర్వ, హన్వాడలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో 8, 9, 10వ తరగతి విద్యార్థినినుకు సంస్థ ఆధ్వర్యాన తాజాగా పది రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. ప్రతీ పాఠశాలకు తొమ్మిది మంది ట్రెయినీ టీచర్లను కేటాయించి విద్యార్థినులను గ్రూపులుగా విభజించి శిక్షణ ఇప్పించారు. ఏడాది కాలంలో ఈ శిక్షణ మూడు విభాగాల్లో జరుగుతుంది. ఈ మేరకు చివరి దశలో 'సఖి' పేరిట గత నెల 20 నుంచి 30వ తేదీ వరకు జిల్లాలోని ఆరు పాఠశాలల్లో 41 కేజీబీవీ పాఠశాల విద్యార్థినులు 1,559 మందికి శిక్షణ ఇచ్చారు. ధన్వాడ కేజీబీవీలోనే ఊట్కూరు, మక్తల్, మాగనూర్ కేజీబీల విద్యార్థులకు కూడా శిక్షణ జరిగింది. అలాగే, మిగతా చోట్ల కూడా మూడు, నాలుగు కేజీబీవీల విద్యార్థినులకే ఒకే శిక్షణ పూర్తి చేశారు.



ధన్వాడ కస్తూర్బాలో

- యుక్త వయస్సులో ప్రపంచ మార్పులపై శిక్షణ
- వాయిస్ 4 గర్ల్స్ సంస్థతో కలిసి ప్రభుత్వ ప్రయత్నం
- నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే కాదు ఆదర్శంగా నిలిచేలా అవగాహన

ఏమేం చెబుతారంటే...

శిక్షణలో ముఖ్యంగా యుక్త వయసు బాలికలకు ఇంగ్లిష్ చదువు, ఆర్థిక పాఠాలు, మహిళా హక్కులపై అవగాహన కల్పిస్తారు. తద్వారా పుట్టింటితో పాటు అత్త వారిళ్లు.. పిల్లలు ఇలా మూడు తరాలను ప్రభావితం చేసేలా విద్యార్థినుల్లో మార్పు వస్తుందనేది ప్రభుత్వ ఆలోచన. ప్రస్తుత కాలంలో అమ్మాయిల పైన ఎన్నో దాడులు జరుగుతున్నందున.. వీటిని ఎలా ఎదుర్కోవాలో కూడా ప్రాక్టికల్స్ ద్వారా నేర్పిస్తారు. మొత్తం శిక్షణ ఏడాదిలో మూడు భాగాలుగా ఉంటుంది. ఈ భాగాలకు పరిచయ్, దిశ, సఖి అనే పేర్లు పెట్టగా.. ఇప్పటికే తొలి రెండు దశలు పూర్తయ్యాయి. తాజాగా చివరి దశ శిక్షణ ముగిసింది.



భళా.. బా

- బోరవెల్లిలో ఆసక్తికరంగా సాగిన పోటీలు
- విజేతలుగా నిలిచిన అన్నదమ్ములు

మానవపాడు(అలంపూర్): జోగుళాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలంలోని బోరవెల్లి గ్రామం.. అక్కడ చెన్నకేశవ జాతర సందర్భంగా గురువారం గుండు పందెం పోటీలు నిర్వహించారు.. ఇంకేముంది ఔత్సాహికులు పోటీ పడ్డారు. 190కేజీలు, 160కేజీలు, 125కేజీల విభాగాల్లో పోటీలు జరగగా అన్నాదమ్ముళ్లైన మాసూం బాషా, లాల్ భాషా ఎప్పటిలాగే ప్రతిభ కనబరిచి బహుమతులు ఎగురేసుకుపోయారు. ఏటా జాతర సందర్భంగా నిర్వహించే పోటీల్లోనే కాకుండా వివిధ రాష్ట్రాల్లోనూ బహుమతులు సాధించడం వీరికి సాధారణ విషయంగా మారింది. పోటీలను పారిశ్రామిక వేత్త జల్లా... పురం కిశోర్‌కుమార్ ప్రారంభించగా అన్నా... దమ్ముళ్లలో పెద్ద వాడైన... మాసూం 160కేజీలు, 190కేజీల గుండును అవలీలగా ఎత్తుకుని మొదటి బహుమతి,



మాసూం భాషాకు 20





గుండు ఎత్తుకున్న మాసూం, లాల్ బాషా



విద్యార్థినులకు శిక్షణ ఇస్తున్న సంస్థ ప్రతినిధి

నా పేరు సుజాత నేను మక్తల్ కస్తూర్బాలో 10వ తరగతి చదువుతున్నా.. మా అమ్మానాన్న నాకు పెళ్లి చేసేందుకు సంబంధం మాట్లాడారు.. దీంతో నేను వాయిస్ 4 గర్ల్స్ సంస్థ బాధ్యులు పరిచయ్, దిశా, సఖిలో నేర్పించిన అంశాలను గుర్తుకుతెచ్చుకుని చిన్నతన్నంలో పెళ్లి చేస్తే ఎదురయ్యే ఇబ్బందులను మా తల్లిదండ్రులకు చెప్పడంతో పాటు బలవంతంగా పెళ్లి చేస్తే నాకు ఉన్న హక్కులను వివరించాను.. దీంతో మా అమ్మ పెళ్లిని వాయిదా వేసి నన్ను తిరిగి పాఠశాలకు పంపించారు..

– ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థినుల కోసం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా వచ్చిన సత్ఫలితాలకు ఇదో నిదర్శనం

...లికలకు దిక్సూచి

పరిచయ్

8, 9, 10వ తరగతి విద్యార్థినులకు మొదట 12 రోజులు 'పరిచయ్' క్యాంప్ నిర్వహిస్తారు. ఇందులో ఆరోగ్యం, విద్య, పోషణ, శుభ్రత, పునరుత్పత్తి, మేము బలమైన అమ్మాయిలం, అంతర్, బాహ్యాసౌందర్యం వంటి విషయాలు తెలియజేస్తారు. బాలికలో శారీరక మార్పులు, వాటి పరిమాణాలపై వివరిస్తూ భయాన్ని పోగొడుతారు. మహిళల హక్కులపై కూడా అవగాహన కల్పించడంతో పాటు కండ బలం, బుద్ధి బలం పెరిగేలా శిక్షణ ఇస్తారు.

దిశ

పరిచయ్ శిక్షణ తర్వాత నాలుగు నెలలకు 'దిశ' శిక్షణ ఉంటుంది. ఇందులో ముఖ్యంగా ఇంటా, బయట ఉండే హక్కులే కాకుండా పాఠశాలలో ఉండే హక్కులపై విద్యార్థునులకు అవగాహన కల్పిస్తున్నారు. వీటివల్ల బయటి సమాజంలో నేదైనా సమస్య వచ్చినప్పుడు దానిని ఎదుర్కొనే సామర్థ్యం విద్యార్థినుల్లో పెరుగుతుంది. చిన్నతనంలో పెళ్లి చేయడం వల్ల వచ్చే ఇబ్బందులు, రుతుస్రావం సమయం, కౌమార దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తారు. అలాగే, వివిధ రంగాల్లో మహిళలు సాధించిన విజయాలను వివరించడంతో విద్యార్థినులు సొంతంగా తమ భవిష్యత్ను నిర్దేశించుకోగలుగుతారు.

దిశ శిక్షణ నిర్వహించాక ఏడు నెలలకు 'సఖి' శిక్షణ ఉంటుంది. ఇందులో విద్యార్థినులకు నాయకత్వంపై శిక్షణ

సఖి

ఇస్తారు. అమ్మాయిలు లీడర్‌గా ఎలా ఎదగాలి, సమస్యలను ఎదుర్కోవడం ఎలా, వైషమ్యాల సమయంలో ఎలా వ్యవహరించాలి, ఆత్మస్థైర్యం ఎలా పెంపొందించు కోవాలనే అంశాలపై శిక్షన ఇవ్వనున్నారు. 18 ఏళ్ల లోపు పిల్లలకు పెళ్లి చేస్తే ఎదురయ్యే పరిణామాలు, మహిళా సమస్యలపై గళమెత్తడంతో పాటు నమూనా ఎన్నికలు నిర్వహించి ఎన్నికల విధానంపై అవగాహన కల్పిస్తారు. ఇంకా మూఢ నమ్మకాల నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అంశాలను కూడా వివరిస్తారు.



శిక్షణ ఇస్తున్న దృశ్యం

విద్యార్థినుల్లో లీడర్‌షిప్ పెంచడమే లక్ష్యం



విద్యార్థినుల్లో లీడర్‌షిప్ పెంచడమే మా లక్ష్యం. చిన్న వయసు నుంచే విద్యార్థినుల్లో బయటి సమాజంలో జరిగే అన్యాయాలను ఎదుర్కొనేలా శిక్షణ ఇస్తాం. మొత్తం మూడు దశల్లో శిక్షన ఉంటుంది. మొదటి దశలో ఇంగ్లిష్‌పై అవగాహన కల్పిస్తాం. రెండో దశలో భవిష్యత్ లక్ష్యాలు, మూడో దశలో లీడర్‌షిప్‌పై శిక్షణ ఉంటుంది. – *సూర్య ప్రియాంక, టీం కోఆర్డినేటర్, వాయిస్ 4 గర్ల్స్*

అన్ని రంగాల్లో ముందుకెళ్తా..



శిక్షణలో నాయకత్వ విలువలు అందరికీ అవసరమని తెలుసుకున్నా. మనం జీవిత లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రయత్నం కూడా గట్టిగా ఉండాలి. మనకు ఉన్న హక్కులు, వాటిని ఎలా వినియోగించుకోవాతో తెలిసి వచ్చింది. ప్రస్తుతం నేను మా క్లాస్ టీమ్ కోఆర్డినేటర్‌గా ఎంపికయ్యా. ఇటీవల ముగిసిన శిక్షణ నాకు చాలా నచ్చింది. – *కొత్త కావ్య, 9వ తరగతి, అడ్డాకుల*

నాయకత్వ లక్షణాలు తెలుసుకున్నా..



ప్రస్తుత సమాజంలో ఎలాంటి నాయకత్వాలు ఉన్నాయి, గతంలో ఎలా ఉండేదో తెలుసుకున్నా. మా పాఠశాలకు వెళ్లాక తోటి విద్యార్థులకు ఈ అంశాలను నేర్పిస్తా. మా స్కూల్‌లోని 8, 9, 10వ తరగతుల విద్యార్థినులకు ధన్వాడలోనే మూడు దశల శిక్షణ ఇచ్చారు. అక్కడకు వెళ్లాక మిగతా తరగతుల వారికి మేం అవగాహన కల్పిస్తాం. – *శిరీష, విద్యార్థిని, ఊట్కూర్*

ఆలోచన మంచిది



విద్యార్థినుల్లో ఆత్మస్థైర్యం పెంచేందుకు ప్రభుత్వం, వాయిస్ 4 గరల్స్ సంస్థ శిక్షణ ఇవ్వాలని నిర్ణయించడం మంచి ఆలోచన. గ్రామీణ స్థాయి విద్యార్థులు ప్రతీ చిన్న విషయానికి భయపడుతుంటారు. కొన్ని విషయాలు బయటకు చెప్పలేక ఇబ్బంది పడతారు. ఇలాంటి వారు సమాజంలో దూసుకువెళ్లేలా ఈ శిక్షణ దోహదం చేస్తుంది. – *గంగమ్మ, ప్రిన్సిపాల్, ధన్వాడ*

...హుబలులు




...తులాల వెండి అందజేస్తున్న కిశోర్, శేషిరెడ్డి

160కేజీల గుండును ఎత్తిన లాల్‌బాషా రెండో బహుమతి గెలుపొందారు. వీరికి జల్లాపురం సర్పంచ్ తిరుపతయ్య 20తులాల వెండి, రెండో బహుమతిగా మాజీ జెట్పీటీసీ ప్రశాంతి శేషిరెడ్డి 10తులాల వెండి అందించారు. నిర్వాహకులు జనార్దన్, గాజుల వెంకట్రాముడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు వారిద్దరిని గ్రామ పురవీధుల్లో బాణసంచా కాల్పులు, కేరింతల నడుమ ఊరేగించారు.



గుండును ఎత్తేందుకు యత్నిస్తున్న యువకులు

మకరందం.. మహానందం



మకరందాన్ని పీలుస్తున్న పక్షులు







ప్రకృతిని నుంచి ఆహారం స్వీకరించడంలో, ఆస్వాదించడంలో మానవులతో పాటు మిగతా ప్రాణులు తమదైన శైలి కనబరుస్తాయి. ఇందులో పక్షులది విభిన్న శైలి. వనపర్తి జిల్లా రేవల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న మొక్కలు పసుపు పచ్చని పూలతో ప్రస్తుతం కళకళలాడుతున్నాయి. దీంతో వివిధ రకాల పక్షులు వాటిపై వాలి మకరందాన్ని పీలుస్తున్నాయి. ఇలా పలు పక్షులు తదేక దీక్షతో మకరందాన్ని గోలుతున్న దృశ్యాలను 'సాక్షి' తన కెమెరాలో బంధించింది.

– ఫొటోలు : సాక్షి ఫొటోగ్రాఫర్, వనపర్తి

చిన్నబోట్లకు ఫుల్.. లాంచీకి నిల్!


నదిఒడ్డున నిలిపి ఉంచిన సోమేశ్వర లాంచీ

- సోమశిలలో పర్యాటక లాంచీతో పోటీ పడుతున్న చేపల బోట్లు
- ఆ బోట్లపైనే నదీవిహారం
- సంగమేశ్వరం వద్ద సరిహద్దు సమస్యతో ఆటంకం
- ప్రతిరోజూ పర్యాటక లాంచీకి రూ.5నుంచి రూ.10వేల వరకు నష్టం
- రాజకీయ నేతల జోక్యంతోనే చేపల బోట్ల నిర్వాహకుల ఇష్టారాజ్యం

కొల్లాపూర్ : సోమశిల వద్ద కృష్ణానదిలో పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన లాంచీని ఎక్కే వారు కరువయ్యారు. చేపలు పట్టేందుకు వినియోగించే చిన్నబోట్లు ఈ పరిస్థితికి కారణమవుతున్నాయి. నదిలో సురక్షిత ప్రయాణంలో, కృష్ణానది అందాలను పర్యాటకులు వీక్షించాలనే సదుద్దేశంతో రాష్ట్ర పర్యాటకశాఖ రెండేళ్ల క్రితం సోమేశ్వర లాంచీని ఏర్పాటు చేసింది. లాంచీలో సోమశిల నుంచి శ్రీశైలం వరకూ నదీప్రయాణాలు చేసేందుకు వీలు కల్పించింది. ప్రయాణికులు చెల్లించే రవాణా చార్జీల ద్వారా లాంచీ నిర్వహణ చేపట్టాలని అధికారులు భావించారు. అయితే ఆశించిన స్థాయిలో ఆదాయం లభించకపోవడంతో నదీ ప్రయాణాల్లో సడలింపులు చేశారు. శ్రీశైలం టూర్‌తో పాటు, పర్యాటకులు కోరితే సోమశిల పరిసరాల్లో అరగంట పాటు నదిలో తిప్పాలని నిర్ణయించారు. ఇందుకోసం పెద్ద వాళ్లకు రూ.50, చిన్నపిల్లలకు రూ.30 టికెట్ ధరగా నిర్ణయించారు. ఇలా ప్రకటించిన తర్వాత లాంచీలో లోకల్‌ట్రిప్పులో పర్యటించే వారి సంఖ్య పెరిగింది. లాంచీకి రోజువారీగా రూ.3వేల నుంచి రూ.6 వేల వరకు, వారాంతాలు, సెలవు దినాలలో రూ.20వేలకు పైగా ఆదాయం లభించింది. ఈ ట్రిప్పులో నదిలో కొద్దిదూరం వెళ్లాక, మల్లేశ్వరం, సంగమేశ్వరం ప్రాంతాలు కనిపించేలా లాంచీని నీళ్లలోనే కొంతసేపు ఆపి, మళ్లీ ఒడ్డుకు తీసుకు వచ్చేవారు. లాంచీకి గిరాకీ పెరగడంతో స్థానిక చేపల బోట్ల (మరబోటు)నిర్వాహకులు పర్యాటకులను తమ వైపుకు తిప్పుకునే ప్రయత్నాలు ప్రారంభించారు.

చేపల బోట్ల నిర్వాహకుల రంగప్రవేశం

సోమేశ్వర లాంచీ నిర్వాహకులు చెప్పే కారణాలను చేపల బోట్ల నిర్వాహకులు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. తమ బోట్లలో సంగమేశ్వర ఆలయం చుట్టూ నదిపైనే ప్రదక్షిణలు చేయిస్తామని చెప్పి పర్యాటకులను ఆకర్షిస్తున్నారు. ఒక్కో వ్యక్తి నుంచి రూ.60 నుంచి రూ.వంద వరకు వసూలు చేస్తూ నదిలో తిప్పుతున్నారు. ఈ నేపథ్యంలోనే రెండు నెలలుగా సోమేశ్వర లాంచీలో ఎక్కే పర్యాటకుల సంఖ్య క్రమంగా తగ్గుతోంది. చేపలబోట్లు మాత్రం పర్యాటకులతో కిక్కిరిసిపోతున్నాయి. దీంతో పర్యాటక లాంచీకి వచ్చే ఆదాయం రోజువారీగా 'వెయ్యి నుంచి 1,500, వీకెండ్, సెలవు దినాలలో రూ.5నుంచి రూ.10వేలకు పడిపోయింది. స్థానిక రాజకీయ నాయకుల జోక్యం కారణంగా టూరిజం అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని పర్యాటకులు కోరుతున్నారు. అధికారులు స్పందించకపోతే పర్యాటకులను సురక్షిత ప్రయాణాలకు దూరం చేయడంతో పాటు, పర్యాటక లాంచీని నిరుపయోగంగా మార్చిన వారవుతారని పేర్కొంటున్నారు.


నదిలో చేపలబోట్లలో ఎక్కుతున్న పర్యాటకులు

సంగమేశ్వరం ఒడ్డుకు పర్యాటకులు

సోమశిలతో పాటు, కర్నూల్ జిల్లా సరిహద్దులోని సంగమేశ్వర ఆలయం కూడా రాష్ట్ర వ్యాప్తంగా ప్రసిద్ధిగాంచింది. ఆగస్టు నుంచి ఫిబ్రవరి వరకు నదిలో మునిగి ఉండే ఈ దేవాలయం ఆరునెలలు మాత్రమే కనిపిస్తుంది. ప్రత్యేకత గల ఈ ఆలయంలోని సంగమేశ్వరుని దర్శించుకునేందుకు పర్యాటకులు ఆసక్తి కనబరుస్తున్నారు. సంగమేశ్వర గుడి వరకు సోమేశ్వర లాంచీ వెళ్లేందుకు రాష్ట్రాల సరిహద్దు సమస్యలు ఉన్నాయి. దీంతో లాంచీని అక్కడి వరకు తీసుకువెళ్లలేకపోతున్నారు.

సంక్రాంతికి ప్రత్యేకం



- మహబూబ్‌నగర్ నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులు
- ఆర్టీసీ రీజియన్ నుంచి 179బస్సుల ఏర్పాటు
- ఏపీకి వెళ్లే వారి కోసం 30 సర్వీసులు కేటాయింపు

స్టేషన్ మహబూబ్‌నగర్ : సంక్రాంతి పండుగ సందర్భంగా ఆర్టీసీ అధికారులు వివిధ ప్రాంతాలకు మహబూబ్‌నగర్ నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నారు. దీంతోపాటు రద్దీకి అనుగుణంగా రీజియన్ పరిధిలోనూ ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 10వ తేదీ నుంచి 17వరకు ఈ బస్సులు నడపనున్నామని చెప్పారు. రీజియన్‌లో మొత్తంలో 900బస్సులు ఉన్నాయి. వీటిలో 179 బస్సు సర్వీసులను హైదరాబాద్ ఎంజీబీఎస్ బస్టాండ్ నుంచి మహబూబ్‌నగర్‌తో పాటు ఇతర ప్రాంతాలకు నడపనున్నారు. ప్రస్తుతం నడుపుతున్న రెగ్యులర్ సర్వీసులకు ఇవి అదనమని తెలిపారు.

ఏపీకి మరికొన్ని...

సంక్రాంతి పండుగకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే వారిని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ నుంచి బస్సులు నడిపేందుకు ఆర్టీసీ రాష్ట్ర అధికారులు మహబూబ్‌నగర్ రీజియన్ నుంచి 30బస్సులు తీసుకున్నారని అధికారులు తెలిపారు. ఈ సర్వీసులను హైదరాబాద్‌లోని వివిధ పాయింట్ల నుంచి అమలాపురం, రాజమండ్రి, తుని, విశాఖపట్నం, కందుకూర్, తిరుపతి, విజయవాడ, నెల్లూరు, నర్సాపురం, గుంటూర్, అవనిగడ్డ, మంగళగిరి, మర్కాపురం, మచిలీపట్నం తదితర పట్టణాలకు నడుపుతారని చెప్పారు. మహబూబ్‌నగర్ నుంచి విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు తదితర పట్టణాలకు రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడుపుతామని తెలిపారు.

దివ్యాంగులు ఉన్నత స్థాయికి ఎదగాలి

– సీనియర్ సివిల్ జడ్జి శ్రీ విద్య


మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీవిద్య

మహబూబ్‌నగర్ రూరల్ : దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ఉన్నతస్థాయికి ఎదగాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లాన్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీవిద్య ఆకాంక్షించారు. వివిధ రంగాల్లో ప్రతిభను చాటుతూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్న పలువురిని గుర్తుచేశారు. లూయిస్ బ్రెయిలీ 209జయంతి వేడుకలను గురువారం స్థానిక అంబేద్కర్ కళా భవన్‌లో మహిళా, శిశు, వికలాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా డీఆర్‌ఓ వెంకటేశ్వర్లు, విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. డీఆర్‌ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దివ్యాంగులు అనేక రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అం దిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు ఆలపించిన పాటలు అలరించాయి. అనంతరం ప్రభుత్వ ఉద్యోగం సాధించిన విద్యార్థులను జడ్జి శ్రీవిద్య సత్కరించారు. మహిళా, శిశు సంక్షేమశాఖ ఈఓ సుజాత, శిశుగృహ మేనేజర్ గణేష్‌బాబు, సోషల్ వర్కర్ స్వామి, అంధుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ రాములు, న్యాయ సేవాధికార సంస్థ పీఎల్‌వీ యాదయ్య, నటరాజ్, గాంధీ, తెలంగాణ విజువల్లీ చాలెంజ్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవులు, నాగరాజు, చెన్నయ్య, వెంకటస్వామి పాల్గొన్నారు.

సొమ్ము కేంద్రానిది.. పేరు మీకా!


సమావేశంలో మాట్లాడుతున్న రాంమోహన్

జడ్చర్ల టౌన్ : సొమ్ము కేంద్రానిది పేరు రాష్ట్రానికా అంటూ బీజేపీ స్టడీసర్కిల్ రాష్ట్ర చైర్మన్ రాంమోహన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం జడ్చర్లలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జడ్చర్ల మండలానికి మూడేళ్లుగా కేంద్రం నుంచి రూ.8కోట్ల 40లక్షలు విడుదలయ్యాయని అన్నారు. 13వ, 14వ ఆర్థిక సంఘం ద్వారా ఈనిధులు మంజూరయ్యాయని, రాష్ట్రం మాత్రం తామే చేశామని గొప్పలు చెప్పుకుంటోందని అన్నారు. గ్రామాల్లో చేపట్టిన పనులు, కేంద్రం నిధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. మంత్రి లక్ష్మారెడ్డి సైతం గ్రామాల్లో కేంద్రం నిధులతోనే పనులు చేయిస్తూ, తమ ద్వారానే చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. మండల అధ్యక్షుడు నాగరాజు, నాయకులు రమేష్‌జి, మధు, బాల్‌వెంకట్, నరేష్, బాబు, రవి, శంకర్ పాల్గొన్నారు.

వేలంపాట ద్వారా భారీ ఆదాయం


వేలంపాట నిర్వహిస్తున్న దేవస్థానం అధికారులు


- అలంపూర్ ఆలయాల్లో పార్కింగ్, బాత్‌రూంల నిర్వహణకు వేలంపాట
- గతేడాది కంటే అధికంగా ఆదాయం

అలంపూర్ రూరల్ : అలంపూర్‌లోని జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి దేవస్థానంలో పార్కింగ్, బాత్‌రూంల నిర్వహణ కోసం గురువారం నిర్వహించిన వేలంపాటలో దేవస్థానానికి పెద్దమొత్తంలో ఆదాయం లభించింది. ఇన్‌స్పెక్టర్ శకుంతల ఆధ్వర్యంలో ఈవో గురురాజ, చైర్మన్ తిరుపతి రెడ్డి ఈ వేలంపాట నిర్వహించారు. పార్కింగ్‌ను పట్టణానికి చెందిన ఎస్.నాగరాజు రూ.18లక్షల 20వేలకు దక్కించుకున్నారు. అలాగే బాత్‌రూంల నిర్వహణను రమేష్ అనే వ్యక్తి రూ.లక్షా 80వేలకు దక్కించుకున్నారు. గతంలో వాహనాల పార్కింగ్ వేలం రూ.14లక్షల 60వేలు పాడారని, ప్రస్తుతం రూ.3లక్షల 80వేలు ఎక్కువ ఆదాయం లభించిందని, బాత్‌రూంల నిర్వహణకు గతంకంటే రూ.95వేలు అదనంగా వచ్చిందని దేవస్థానం వారు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ శకుంతల, ఈఓ గురురాజ, చైర్మన్ తిరుపతి రెడ్డి, ఆలయ ధర్మకర్తలు, సిబ్బంది రంగనాథ్, శేఖర్ పాల్గొన్నారు.


సహకార కేంద్రాలతో రైతులకు సేవలు

నర్వ : ప్రాథమిక సహకార కేంద్రాల ద్వారా రైతులకు అనేక సేవలు అందిస్తున్నట్లు హాకా మేనేజింగ్ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం ఆయన నర్వ ప్రాథమిక సహకార కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి మాట్లాడారు. కందుల సేకరణ, డబ్బుల పంపిణీ గురించి పాలకమండలి చైర్మన్ లింగారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. రైతుల నుంచి వస్తున్న ఫిర్యాదులపై ఆరా తీశారు. కార్యక్రమంలో డీసీఓ అరుణ, మేనేజర్ గోవర్ధన్‌రెడ్డి, చైర్మన్ లింగారెడ్డి, ఎంపీటీసీ సంధ్య, కోఆప్షన్‌సభ్యులు ఫజల్, రైతులు పాల్గొన్నారు.


నర్వ విండో కార్యాలయంలో సురేందర్‌రెడి







> అంగన్‌వాడీ సెంటర్లు అనుకున్న లక్ష్యాన్ని అందించడం లేదు. కేవలం చిన్న పిల్లలను రెండు మూడు గంటలు కూర్చోబెట్టి పంపించే కేంద్రాలుగా మారిపోయాయి. అసలు తొలి సంరక్షణ విద్య చాలా సెంటర్లలో కొనసాగడం లేదు. కేవలం ఆహారం పెట్టేసి ఇళ్లకు పంపుతున్నారు.

అంగన్‌వాడీలా!

కనీస సౌకర్యాలు లేని అంగన్‌వాడీ సెంటర్లు.. సిబ్బంది కొరతతో ఇబ్బందులు

సిరిసిల్ల నుంచి ఆసరి మహేశ్:

గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్య సంరక్షణతోపాటు చిన్న పిల్లల్లో పౌష్టికాహారలోపాన్ని నిర్మూలించడం, ప్రీప్రైమరీ విద్యను అందించడం కోసం ఏర్పాటైన అంగన్‌వాడీ సెంటర్లు.. కేవలం అరకొర ఆహార పంపిణీ చేపట్టి చేతులు దులుపుకొనే కేంద్రాలుగా మారిపోతున్నాయి. రాష్ట్రంలోని అంగన్‌వాడీ సెంటర్లు ప్రీస్కూల్ విధానంలో నడవాలని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పిల్లలకు, లబ్ధిదారులకు అందించే సేవలకు సంబంధించిన టైంటేబుల్‌ను మహిళా, శిశు సంక్షేమ శాఖాధికారులు విడుదల చేశారు. కానీ అది ఎక్కడా అమలు కావడం లేదు. కేవలం నివేదికలు పైఅధికారులకు పంపడం, అంతా సవ్యంగా జరుగుతోందని వాళ్లు మిన్నకుండడం జరిగిపోతోంది.

కనీస సౌకర్యాలేవీ?

అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించడానికి తల్లిదండ్రులు సుముఖంగానే ఉన్నారు. కానీ ఆ కేంద్రాల్లో కనీస వసతులైన తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, గదుల సౌకర్యాల లేమి ఉంది. టైం టేబుల్‌లో పిల్లలు నిద్రించేందుకు సమయాన్ని కేటాయించిన అధికారులు అందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించలేకపోవడం మరో కారణం. రాష్ట్రంలోని అనేక కేంద్రాల్లో ఆయాలు, టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేంద్రాల పనితీరును పర్యవేక్షణ చేసే అధికారుల పోస్టులూ ఖాళీగా ఉండడంతో అనుకున్న లక్ష్యాలు నెరవేరడం లేదు. ప్రభుత్వ పథకాల ప్రచారం, సభలు, సమావేశాలకు అంగన్‌వాడీ కార్యకర్తలను, టీచర్లను వినియోగించడం కూడా సెంటర్ల నిర్వహణకు ఇబ్బందిగా మారింది.



చిన్న పిల్లలకూ దొడ్డు బియ్యమేనా?

వసతి గృహాల్లో, పాఠశాలల్లో సన్నబియ్యం భోజనం అందిస్తూ, చిన్న పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు దొడ్డు బియ్యంతో కూడిన ఆహారం అందించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఇక గుడ్డు విషయంలోనూ అనేక ఆరోపణలు ఉన్నాయి. గుత్తేదారులు పౌల్ట్రీలో మిగిలిపోయిన చిన్నసైజు గుడ్లను సరఫరా చేస్తున్నారు. ఈ వ్యవహారం ఏళ్లుగా నడుస్తున్నా అధికారుల నుంచి స్పందన లేదు.



సాగుచేద్దామా..
సేంద్రియ పత్తి!

ఆదిలాబాద్ జిల్లా నుంచి మహమ్మద్ అక్బర్ ఖాన్:

ఆర్గానిక్ పత్తికి మంచి ఆదరణ లభిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో దిగుబడి పెరిగేందుకు కొత్త కొత్త వంగడాలు వస్తున్నాయి. రోగాలను తట్టుకొనే విత్తనాలు తయారు చేస్తున్నారు. వాటికి కావాల్సిన పురుగుల మందులు సైతం కంపెనీలు తయారు చేస్తున్నాయి. దానికి తోడు రసాయన ఎరువులు విరివిగా వాడుతున్నారు. అయినా సరైన దిగుబడి రావడం లేదు. భూమిలో సారంలేక, కొత్త వంగడాలతో పురుగులు ఆశించి పంటలు తెగుళ్ల బారిన పడుతున్నాయి. ఇక వాతావరణం అనుకూలించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కానీ చేతన ఆర్గానిక్ ఎన్‌జీఓ ద్వారా ఆర్గానిక్ (సేంద్రియ పద్ధతి)లో సాగు చేయడంలో అధిక దిగుబడి సాధించడమే కాకుండా సాధారణ పంటల కంటే ఎక్కువ ధర పలుకుతోంది. విదేశాల నుంచి వచ్చి పంటలు కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారంటే దీనికి ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఇప్పటికే 200 గ్రామాల రైతులు సాగు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ పరిధి సిర్పూర్(యు), ఉట్నూర్, నార్నూర్, ఆసిఫాబాద్, కెరమెరి, జైనూర్ మండలాల్లో సుమారు 200 గ్రామాల రైతులు 230 సంఘాలుగా ఏర్పడి ఐదు వేల ఎకరాల్లో ఆర్గానిక్ పద్ధతిలో పత్తి పంటను సాగు చేశారు. ఈ సీజన్‌లో సుమారు 20 వేల క్వింటాళ్ల దిగుబడి సాధించారు. సాధారణ పద్ధతిలో సాగుచేసే పత్తితో పోల్చితే ఆర్గానిక్ పద్ధతిలో వచ్చిన దిగుబడికి మంచి ధర లభిస్తోంది. క్వింటాల్‌కు రూ.300 నుంచి రూ.400 వరకు అధికంగా వస్తోంది. ఈ పద్ధతిని 2009 సంవత్సరం నుంచి అమలు చేస్తున్నారు.

ఇదీ ఆర్గానిక్ విధానం..

ఆర్గానిక్ పద్ధతిలో సాగుచేసే రైతులు భూమిలో రసాయనిక ఎరువులకు బదులు పశువుల పేడను వాడతారు. పురుగుల మందులు కాకుండా వేప కషాయం, ఆవు మూత్రం, ఆవుపేడ, వేపనూనె, మిరపకాయ- వెల్లుల్లితో చేసిన మిశ్రమం పంటలకు ఉపయోగిస్తున్నారు. చేతన ఆర్గానిక్ సంస్థ నిర్వాహకులు దగ్గరుండి పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు చేస్తున్నారు.

విదేశాలకు ఎగుమతి

గిరిజనులు పండించిన ఆర్గానిక్ పత్తిని విక్రయించడానికి మార్కెట్‌కు తీసుకుపోనక్కర్లేదు. ఈ పత్తి విదేశాలకు ఎగుమతి అవుతోంది. జర్మనీకి చెందిన డెబెల్లా అనే సంస్థ ఈ పత్తిని కొనుగోలు చేస్తోంది. అక్కడి నుంచి బ్రెజిల్, ఇంగ్లాండ్, స్వీడన్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఆయా దేశాల ప్రతినిధులు బెంగళూరులోని చేతన ఆర్గానిక్ సంస్థ కార్యాలయంలో సంప్రదించి పత్తిని కొనుగోలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా విదేశీ కంపెనీ అయిన డెబెల్లా.. అనేక సేవా కార్యక్రమాలు చేపడుతోంది. ఈ కంపెనీ 2009లో ఏజెన్సీలోని సుమారు 50 గ్రామాలను దత్తత తీసుకుంది. మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు జీవనోపాధికి సంబంధించి అనేక కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగానే నార్నూర్ మండలం మహాగామ్ గ్రామంలో 50 మరుగుదొడ్లు నిర్మించడంతోపాటు విద్యార్థులు కూర్చోవడానికి 350 బెంచీలు, సైకిళ్లను పంపిణీ చేసింది.

పర్యటించిన స్వీడన్ దేశస్తులు



స్వీడన్ దేశానికి చెందిన క్లాత్ బ్రాండ్ కంపెనీ నిర్వాహకులు అలెగ్జాండర్, లార్స్‌గున్నార్ గత డిసెంబర్ 13, 14 తేదీల్లో ఏజెన్సీ గ్రామాల్లో పర్యటించారు. గిరిజనులు సాగుచేస్తున్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రైతు సంఘాలతో సమావేశమై వారి జీవన విధానం, పంటలు పండించే తీరు, సంస్థ ద్వారా అందుతున్న సహాయ సహకారాలపై ఆరా తీశారు. జైనూర్ మండలంలోని ఉషేగాం, రాగాపూర్, నార్నూర్ మండలంలోని పిప్రి, మహాగాం గ్రామాలను సందర్శించి తమ సంస్థ ద్వారా చేపట్టిన సామాజిక కార్యక్రమాలను పర్యవేక్షించారు.



వెండితెర



నాగర్‌కర్నూల్‌లో

రవి: ఎంసీఏ

రమణ: ఒక్కడు మిగిలాడు

రామకృష్ణ: నేను నాప్రేమ కథ

అభిషేకాన్ని విజయవంతం చేయండి

బిజినేపల్లిరూరల్: పాలెం వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించనున్న సహస్ర కళాభిషేక మహా కుంబాభిషేక సహిత హోమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం పాలెం వెంకటేశ్వర ఆలయ ఆవరణలో కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 19, 20, 21 తేదీల్లో జరిగే మహా కుంబాభిషేక హోమానికి వెయ్యిమంది దంపతులతో మూడు రోజులపాటు నిర్వహిస్తారని, వారంపాటు బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా ప్రణాళిక చేసుకుని ప్రచారం చేయాలని తెలిపారు. సమావేశంలో సభ్యులు మాజీ డీఎంహెచ్‌ఓ గోపాల్, రాజు, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడలు అవసరం

తాడూరు: ప్రతి విద్యార్థికి చదువుతోపాటు క్రీడలు అవసరమని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఐతోల్‌లో సింగిరెడ్డి పర్వత్‌రెడ్డి స్మారకార్థంగా నిర్వహించిన క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఎంఈఓ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి వ్యక్తి ఎదుగుదలకు క్రీడలు ఉపయోగపడతాయన్నారు. గ్రామానికి చెందిన సింగిరెడ్డి పర్వత్‌రెడ్డి స్మారకార్థంగా క్రీడలు నిర్వహించడంపై వారి కుటుంబ సభ్యులను అభినందించారు. మండల కేంద్రంలో ఎంజేఆర్ ట్రస్ట్‌ద్వారా రూ.2కోట్లతో ప్రైవేటుకు దీటుగా కొత్త పాఠశాల భవనాన్ని జూన్‌లో ప్రారంభించేందుకు కృషిచేస్తానన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో నిర్మిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రముఖ స్త్రీవైద్య నిపుణురాలు డా.జయంతిరెడ్డి మాట్లాడుతూ.. తన మామ పర్వత్‌రెడ్డి స్మారకార్థం క్రీడలు నిర్వహిస్తున్నామని, తమవంతు సహకారం ఉంటుందన్నారు.



షాట్‌పుట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి



విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

క్రీడల నిర్వహణను పురస్కరించుకుని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళలు వేసిన బతుకమ్మలు పలువురిని అలరించాయి. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గ్రామస్తులను ఆకర్షించారు. ఎంపీపీ సుధారాణి, జెడ్పీటీసీ మణెమ్మ, తహసీల్దార్ డి.చంద్రశేఖర్, ఎంపీడీఓ కె.చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ రేణమ్మ, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు రఘునందన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి ముగ్గుల పోటీలు

తెలకపల్లి: ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు హన్మంతు, సర్పంచ్ నిర్మల అన్నారు. గురువారం మండల కేంద్రంలోని టీఆర్‌ఎస్ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. 5న గ్రామస్థాయి, 6న మండల కేంద్రంలో, 8న మండల స్థాయిలో, 12న జిల్లా కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో పోటీలు ఉంటాయన్నారు. కబడ్డీ పోటీలు కూడా ఉంటాయన్నారు. సర్పంచ్ నిర్మల, మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, నర్మద, కృష్ణయ్య, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు ప్రారంభం

తిమ్మాజిపేట: మండలంలోని తిమ్మాజిపేట, ఇప్పలపల్లి, గుమ్మకొండలో ఎం.జె.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే సతీమణి మర్రి జమున ముగ్గుల పోటీలను ప్రారంభించారు. అనంతర్లం గెలుపొందిన వారికి ఆమె బహుమతుల ప్రదానం చేశారు. ఎంపీపీ జయలక్ష్మి, జెడ్పీటీసీ సువర్ణ, సర్పంచ్ కవిత, వైస్ ఎంపీపీ శ్రావణి, సర్పంచ్‌లు శ్రీనివాస్‌గౌడ్, అనిత తదితరులు పాల్గొన్నారు.

సీపీఐలో చేరిన సీపీఎం కార్యకర్తలు

నాగర్‌కర్నూల్‌రూరల్: స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బాల్‌నర్సింహ ఆధ్వర్యంలో గురువారం తాడూరుకు చెందిన సీపీఎం కార్యకర్తలు సీపీఐలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీపీఐ అనుసరిస్తున్న విధానాలు నచ్చి సీపీఎం నుంచి వచ్చారన్నారు. బి.లక్ష్మణ్, ఉశన్న, బంగారయ్య, మాసయ్య, తిరుమలాచారీ, తాడూరు సాయి తేజ, బాలయ్య చేరారు.

బ్రహ్మోత్సవాల పోస్టర్ల విడుదల

తిమ్మాజిపేట: మండలంలోని అప్పాజిపల్లిలో నిర్వహించే లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల జాతర పోస్టర్లను గురువారం పాలక మండలి సభ్యులు విడుదల చేశారు. నర్సన్నగుట్టపై ఆలయ అవరణలో పోస్టర్లను విడుదల చేశారు. ఈనెల 13,14,15 తేదీలలో జాతర ఉత్సవాలు జరుగుతాయని వివరించారు. సర్పంచ్ మంజుల, సభ్యులు రాందేవ్‌రెడ్డి, రాంచంద్రరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సుందరయ్య, భాస్కర్‌రెడ్డి, నర్సింహ తదితరులు ఉన్నారు.

మేట్‌ల సమస్యలు పరిష్కరించాలి



ఏపీఓ కార్యాలయం వద్ద మేట్‌లు

బిజినేపల్లిరూరల్: ఉపాధి హామీ పథకంలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న మేట్‌ల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు బాల్‌నాగయ్య, ఆంజనేయులు కోరారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ జీఓ 1786 ప్రకారం మేట్‌లను శ్రమశక్తి సంఘాలుగా ఏర్పాటు చేసి వారి కుటుంబాలకు జీవనోపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం మేట్‌ల సమస్యలు పరిష్కరించాలంటూ ఏపీఓ రామలింగేశ్వర్‌కు వినతిపత్రం అందించారు.

పూలే, అంబేద్కర్ జాతరకు తరలిరండి

బిజినేపల్లిరూరల్: ఏప్రిల్ 29న జరిగే పూలే అంబేద్కర్ జాతరను విజయవంతం చేయాలని జాతర రాష్ట్ర కమిటీ నాయకులు సుధాకర్ అన్నారు. జాతర రథచక్ర వాహనం గురువారం బిజినేపల్లికి చేరుకుంది. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రాంచందర్, విజయ్, లక్ష్మయ్య, మస్తాన్, వెంకటేష్, మహేందర్ పాల్గొన్నారు.

భూపోరాటాలు నిర్వహిస్తాం

తెలకపల్లి: ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలను కూడగట్టి భూపోరాటాలు నిర్వహించి భూములను స్వాధీనం చేసుకుంటామని టీ–మాస్ ఫోరం జిల్లా కోకన్వీనర్ లక్ష్మణ్ అన్నారు. గురువారం మండలంలోని గడ్డంపల్లి, రాంరెడ్డిపల్లిలో టీ–మాస్ ఫోరం జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గడ్డంపల్లిలోని సర్వే నంబర్ 188లో ఆరెకరాల భూమిని ఇళ్ల స్థలాల కోసం కొనుగోలు చేసి నేటికీ పేదలకు పంచకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. అనంతరం గడ్డంపల్లి కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా వెంకటస్వామి, కోకన్వీనర్‌గా చంద్రశేఖర్‌తోపాటు ఇతర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్, బాబు, బిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై కౌన్సిలర్లకు అవగాహన

నాగర్‌కర్నూల్‌టౌన్: జిల్లా నుంచి నాగర్‌కర్నూల్ నగర పంచాయతీ మాత్రమే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2018 పోటీలకు ఎంపికైందని.., ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పట్టణానికి మంచిర్యాంకు తేవడానికి కౌన్సిలర్లు కృషిచేయాలని నగర పంచాయతీ కమిషనర్ జయంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం స్వచ్ఛసర్వేక్షణ్‌పై కౌన్సిలర్లకు నగర పంచాయతీలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణంలో పారిశుద్ధ్యం పనులు మెరుగుపర్చడానికి అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని, చెత్తను తడి, పొడిరూపంలో వేర్వేరుగా సేకరించేందుకు త్వరలోనే పట్టణంలోని అన్నిగృహాలకు డబ్బాలను పంపిణీ చేస్తామని, ఈ చెత్తను ఇళ్ల నుంచి సేకరించేందుకు ప్రస్తుతం ఉన్న 12రిక్షాలకు అదనంగా మరో ఆరు ఆటోలను కొనుగోలు చేస్తున్నామన్నారు. ప్రతి వార్డులో ఒకరోజు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. దీనికి వార్డు కౌన్సిలర్లు, పంచాయతీ సిబ్బంది హాజరై విజయవంతం చేయాలన్నారు. నాగర్‌కర్నూల్ సిటిజన్ బడ్డీని పట్టణంలోని ప్రతి పౌరుడు తమ స్మార్ట్‌ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకోవాలని, వీటికి కూడా మార్కులు కేటాయించడం జరుగుతుందన్నారు. అనంతరం లిటిల్ ఫ్లవర్ స్కూల్ వెనక ఏర్పాటు చేసిన తడిచెత్త నుంచి సేంద్రియ ఎరువు ఉత్పత్తి చేసే ప్లాంట్‌ను చైర్మన్ మోహన్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. చైర్మన్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికుల కొరత ఉందని, జీతాలు తక్కువగా ఉన్నందున ఎవరూ ముందుకు రావడంలేదని పేర్కొన్నారు. సంక్రాంతి తర్వాత జీతాలు పెంచి మరింత మందిని రిక్రూట్ చేసుకుని పారిశుద్ధ్యం పరిస్థితి మెరుగుపరుస్తామని తెలిపారు. వైస్‌చైర్మన్ రాంచంద్రారెడ్డి, కౌన్సిలర్లు సత్యం, హబీబ్‌ఖాన్, నగర పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న కమిషనర్ జయంత్‌కుమార్‌రెడ్డి

నగర పంచాయతీ అధికారులపై ఫిర్యాదు

నగర పంచాయతీ కార్యాలయ సిబ్బంది కౌన్సిలర్ల ఫోన్లకు, కార్యాలయానికి వెళ్లినప్పుడు స్పందించడం లేదని వైస్‌చైర్మన్ రాంచంద్రారెడ్డి సభలో ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. తమ వార్డులలో సమస్యలతోపాటు వివిధ అంశాలపై నగర పంచాయతీ సిబ్బంది దృష్టికి తీసుకొచ్చినా వారు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. దీనిపై పలువురు కౌన్సిలర్లు కూడాస స్పందిస్తూ సిబ్బంది కనీసం ఫోన్లో కూడా స్పందించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చైర్మన్ మోహన్‌గౌడ్ స్పందిస్తూ నగర పంచాయతీ సిబ్బంది కౌన్సిలర్లపై పూర్తిగా అలసత్వం వహించడం సమంజసం కాదని, పారిశుద్ధ్య కార్మికుల కంటే ఔట్‌సోర్సింగ్ సిబ్బందే ఎక్కువగా ఉన్నారని, రికమండేషన్ ద్వారా రావడంతో వీరితో ఖచ్చితంగా పనిచేయించుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషనర్ మాట్లాడుతూ ఇకపై నగర పంచాయతీ ఇచ్చిన ఫోన్లను ఏ సిబ్బంది అయినా స్విచ్ఛాఫ్ చేస్తే వారిపై శాఖాపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

మంద కృష్ణను బేషరతుగా విడుదల చేయాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: అక్రమంగా అరెస్టు చేసిన మందకృష్ణను బేషరత్తుగా విడుదల చేయాలని ఎమ్మార్పీస్, ఎంఎస్‌ఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఎమ్మార్పీస్, ఎంఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో డీఆర్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీస్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ మాట్లాడారు. ఎమ్మార్పీస్ నాయకులు నాగేష్, చందు, వెంకటేష్, అజయ్, గోపాల్, లాలు తదితరులు పాల్గొన్నారు.



డీఆర్‌ఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పాఠశాలకు నీటిశుద్ధి యంత్రం వితరణ



నీటిశుద్ధి యంత్రం అందిస్తున్న దాత

తెలకపల్లి: మండలంలోని గగ్గలపల్లి ఉన్నత పాఠశాలలో గురువారం ఓ దాత నీటిశుద్ధి యంత్రం అందజేశారు. సర్పంచ్ రవికుమార్ చేతులమీదుగా పాఠశాలకు యంత్రాన్ని అందజేశారు. సందర్భంగా సర్పంచ్ రవికుమార్ మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ సేవా ధృక్పథం కలిగి ఉండాలని, ప్రతి విద్యార్థి విద్యపై మక్కువచూపి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, పుస్తకాలు పంపిణీ చేశారు. హెచ్‌ఎం వెంకటరాజ, మధుసూదన్, ఎమ్మార్సీ సిబ్బంది వెంకటేష్, బాల్‌నర్సింహ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

What can you say about their slope?



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల


CO-ORDINATE GEOMETRY

Section Formula


The coordinates of the point P(x, y) which divides the line segment joining the points A (x_1, y_1) and B (x_2, y_2) internally in the ratio $m_1: m_2$ are:

$$\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

- This is known as the section formula.
- If the ratio in which P divides AB is k : 1 then the coordinates of the point P are $\left(\frac{kx_2+x_1}{k+1}, \frac{ky_2+y_1}{k+1}\right)$
- The coordinates of mid point P of the line segment joining the points A(x_1, y_1) and B (x_2, y_2) are: $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$
- The coordinates of centroid of triangle ABC with vertices A(x_1, y_1), B(x_2, y_2) and C(x_3, y_3) are $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$
- The point of concurrence of medians of a triangle is called its centroid.
- Centroid divides each median in the ratio 2 : 1.
- The points which divide a line segment into 3 equal parts are said to be the trisectional points.
- If P and Q be the points of trisecion of AB line segment then AP = PQ = QB.



- If P, Q are the points of trisection of AB line segment, then P divides AB in the ratio 1:2 and Q divides AB in the ratio 2:1.
- Area of a triangle = ½ (Base × Height)
- Area of ΔABC with vertices A (x_1, y_1), B (x_2, y_2) and C (x_3, y_3) is the numerical value of expression $=\frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$
- Area of ΔAOB with vertices A(x_1, y_1), B (x_2, y_2) and O (0, 0) is the numerical value of the expression $=\frac{1}{2}\left|x_1y_2-x_2y_1\right|$
- If the vertices of triangle O(0, 0), A (a, 0) and B (0, b) then the area of ΔOAB $=\frac{1}{2}\left|ab\right|$
- Area of quadrilateral ABCD = Area of ΔABC + Area of ΔACD



Heron's Formula

- If a, b, c are three sides of ΔABC then the area of ΔABC = $=\sqrt{s(s-a)(s-b)(s-c)}$ where $s=\frac{a+b+c}{2}$

Slope:

- If a straight line makes the angle θ with X-axis then the slope of that straight line is m = tanθ.
- Slope of the line passing through the points (x_1, y_1) and (x_2, y_2) is $m=\frac{y_2-y_1}{x_2-x_1}$
- Slope of X-axis is '0'
- Slope of Y-axis is not defined.

Model Problems

1. Find the coordinates of the point which divides the join of (–1,7), (4,–3) in the ratio 2 : 3.

Sol: Given points (–1, 7), (4, –3)
given ratio 2 : 3 = $m_1: m_2$
Let P(x, y) be the required point
Using the section formula

$$P(x, y)=\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

$$\Rightarrow\left(\frac{2(4)+3(-1)}{2+3}, \frac{2(-3)+3(7)}{2+3}\right)$$

$$\Rightarrow\left(\frac{8-3}{5}, \frac{-6+21}{5}\right)\Rightarrow\left(\frac{5}{5}, \frac{15}{5}\right)\Rightarrow(1,3)$$

2. If A and B are (–2, –2) and (2, –4) respectively. Find the coordinates of P such that $AP=\frac{3}{7}AB$, P lies on the segment AB.

A. We have $AP=\frac{3}{7}AB\Rightarrow\frac{AP}{AB}=\frac{3}{7}$

$\frac{AP}{AP+PB}=\frac{3}{7}$ (∵ AB= AP+AB)

7AP = 3(AP+PB) ⇒ 7AP–3AP = 3PB

$\Rightarrow 4AP=3PB\Rightarrow\frac{AP}{PB}=\frac{3}{4}$

So P divides AB in the ratio = 3 : 4
A= (–2, –2); B = (2, –4)
∴ Coordinates of P are

$$\left(\frac{3(2)+4(-2)}{3+4}, \frac{3(-4)+4(-2)}{3+4}\right)$$

$$P(x,y)=\left(\frac{6-8}{7}, \frac{-12-8}{7}\right)\Rightarrow\left(\frac{-2}{7}, \frac{-20}{7}\right)$$

3. If the mid point of the line segment joining $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2), then find x, y.

A. Midpoint of the line segment joining A (x_1, y_1), B (x_2, y_2) is $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$

Given that midpoint of $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2)

$$\therefore (5,-2)=\left(\frac{\frac{x}{2}+x+1}{2}, \frac{\frac{y+1}{2}+y-3}{2}\right)$$

$$\Rightarrow\frac{\frac{x}{2}+x+1}{2}=5\Rightarrow\frac{x+2x+2}{4}=5$$



⇒ 3x+2 = 20 ⇒ x = 6

$$\frac{\frac{y+1}{2}+y-3}{2}=-2\Rightarrow\frac{y+1+2y-6}{4}=-2$$

⇒ 3y–5 = –8 ⇒ 3y = –8+5 ⇒ y = –1.

4. The points (2, 3), (x, y), (3, –2) are vertices of a triangle. If the centroid of the triangle is origin, then find (x, y).

A. Centroid of (x_1, y_1), (x_2, y_2) and (x_3, y_3) = $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$

Given that centroid of (2, 3), (x, y), (3, –2) is (0, 0)

i.e. $(0,0)=\left(\frac{2+x+3}{3}, \frac{3+y-2}{3}\right)$

$(0,0)=\left(\frac{5+x}{3}, \frac{y+1}{3}\right)\Rightarrow\frac{5+x}{3}=0\Rightarrow x=-5$

$\frac{y+1}{3}=0\Rightarrow y=-1$ ∴ (x, y) = (–5, –1)

5. If the points A (6, 1), B (8, 2), C (9, 4) and D(p, 3) are the vertices of a parallelogram, taken in order find the value of p.

A. We know that diagonals of parallelogram bisect each other.
Given A (6, 1), B (8, 2), C (9, 4), D (p, 3)
So, the coordinates of the midpoint of AC = Coordinates of the midpoint of BD.

i.e. $\left(\frac{6+9}{2}, \frac{1+4}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{2+3}{2}\right)$

$\Rightarrow\left(\frac{15}{2}, \frac{5}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{5}{2}\right)\Rightarrow\frac{8+p}{2}=\frac{15}{2}$

⇒ p = 15 – 8 = 7 ∴ p = 7

7. Find the slope of the line joining the two points A (–1.4, –3.7) and B (–2.4, 1.3)

A. Given points A (–1.4, –3.7), B (–2.4, 1.3)
slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{(1.3)-(-3.7)}{-2.4-(-1.4)}$$

$$=\frac{1.3+3.7}{-2.4+1.4}=-5$$

8. Justify that the line $\overline{AB}$ line segment formed by(–2,8), (–2,–2) is parallel to Y–axis. What can you say about their slope? Why?

A. Slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{-2-8}{(-2)-(-2)}=\frac{-10}{0}=$$

underfined.

∴The slope of AB cannot defined, because the line segment $\overline{AB}$ is parallel to Y–axis.

6. Find the area of the triangle whose vertices are (0, 0), (3, 0) and (0, 2).

A. Area of triangle

$$=\frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$$

$$=\frac{1}{2}\left|0(0-2)+3(2-0)+0(0-0)\right|$$

$=\frac{1}{2}\left|6\right|$ = 3 sq.units

Note: Area of the triangle whose vertices are(0,0), (x_1,y_1), (x_2,y_2) is: $=\frac{1}{2}\left|x_1y_2-x_2y_1\right|$

9. If x–2y +k = 0 is a median of the triangle whose vertices are at points A (–1, 3), B (0, 4) and C (–5, 2), find the value of K.

A. The coordinates of the centroid G of ΔABC $\left(\frac{(-1)+0+(-5)}{3}, \frac{3+4+2}{3}\right)=(-2,3)$

Since G lies on the median x–2y + k = 0,
⇒ Coordinates of G satisfy its equation
∴ – 2– 2(3) + k = 0 ⇒ k = 8.

10. Determine x so that 2 is the slope of the line through P (2, 5) and Q (x, 3)

A. Given points P (2, 5) and Q (x, 3)
Slope of $\overline{PQ}$ is 2

i.e. $2=\frac{y_2-y_1}{x_2-x_1}\Rightarrow 2=\frac{3-5}{x-2}\Rightarrow 2=\frac{-2}{x-2}$

⇒ – 2 = 2(x–2) ⇒2x = 2 ⇒ x = 1.

11. The coordinates of one end point of a diameter of a circle are (4, –1) and the coordinates of the centre of the circle are (1, –3). Find the other end point.

A. Let AB be a diameter of the circle having its centre at C (1,–3) such that the coordinates of one end A are (4, –1)
Let the coordinates of other end be B (x, y) since C is the mid point of AB.

∴The coordinates of C are $\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)$

But, the coordinates of C are given to be (1, –3)

$$\therefore\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)=(1,-3)\Rightarrow\frac{x+4}{2}=1$$

$$\Rightarrow\frac{x+4}{2}=1\Rightarrow x+4=2\Rightarrow x=-2$$

$$\Rightarrow\frac{y-1}{2}=-3\Rightarrow y=-5$$

∴Other end point of daimeter is (–2, –5)

‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?



జి. శ్రీనివాస్
స్కూల్ అసిస్టెంట్,
బయోసైన్స్, జెడ్‌పీహెచ్‌ఎస్,
పెర్కకొండారం. నల్లగొండ జిల్లా.

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ/ఎస్‌ఏ-బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. జంతు రాజ్యంలో మొదటి త్రిస్తరిత(Triploblastic) జీవులు ఏ వర్గానికి చెందినవి?
   1) అనెలిడ
   2) మొలస్కా 3) ప్లాటీహెల్మింథిస్
   4) ఆర్థ్రోపొడ
2. జంతు రాజ్యంలో మొదటి నిజ శరీర కుహర జీవులు ఏవి?
   1) ప్లాటీహెల్మింథిస్ 2) నెమటోడ
   3) అనెలిడ 4) పొరిఫెర
3. ద్విపార్శ్వ సౌష్టవం మొదటిసారిగా ఏ వర్గపు జీవుల్లో కనిపించింది?
   1) గుండ్రటి పురుగులు
   2) బద్దె పురుగులు 3) వానపాములు
   4) కీటకాలు
4. నాలుగు రాజ్యాల వర్గీకరణను ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?
   1) హెకెల్ 2) విట్టేకర్
   3) కోప్‌లాండ్ 4) లిన్నియస్
5. కింది వాటిలో విట్టేకర్ వర్గీకరణలో ఉండి, కోప్‌లాండ్ వర్గీకరణలో లేని రాజ్యం ఏది?
   1) ప్రొటిస్టా 2) ఎనిమేలియా
   3) ఫంజి 4) మొనీరా
6. కింది వాటిలో హెకెల్ తన వర్గీకరణలో లిన్నియస్ ప్రతిపాదించిన రెండు రాజ్యాలకు దేన్ని కలిపాడు?
   1) ఫంజి 2) మొనీరా
   3) ప్రొటిస్టా 4) ప్లాంటే
7. ‘ద్వినామీకరణం’లో మొదటి పదం దేన్ని సూచిస్తుంది?
   1) ప్రజాతి 2) జాతి
   3) ఉపజాతి 4) కుటుంబం
8. ‘జాతి’ అనే పదాన్ని తొలిసారిగా వర్ణించిన శాస్త్రవేత్త ఎవరు?
   1) లిన్నియస్ 2) హెకెల్
   3) జాన్‌రే 4) హుకర్
9. పరాశరుడు భూచర మొక్కలను ఏ లక్షణం ఆధారంగా వర్గీకరించాడు?
   1) ఆయుర్వేద గుణం
   2) పుష్ప లక్షణం 3) ఆవాసం
   4) ఏదీకాదు
10. వర్గీకరణ అంతస్తులో పెద్దది ఏది?
    1) రాజ్యం 2) వర్గం
    3) కుటుంబం 4) రంగం
11. కింది వాటిలో ఏ రాజ్యానికి చెందిన జీవులు అతి పురాతనమైనవి?
    1) ప్రొటిస్టా 2) ఫంజి
    3) మొనీరా 4) ప్లాంటే
12. ఏక కణ నిజకేంద్రక జీవుల రాజ్యం ఏది?
    1) ప్రొటిస్టా 2) మొనీరా
    3) మెటాఫైటా 4) మెటాజోవా
13. ఏక కణ కేంద్రక పూర్వ జీవుల రాజ్యం ఏది?
    1) మొనీరా 2) ప్రొటిస్టా
    3) ఫంజి 4) ఎనిమేలియా
14. ఫంజి రాజ్యానికి సంబంధించి కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
    1) అన్నీ బహుకణ జీవులు
    2) ఎక్కువ బహుకణ జీవులు, కొన్ని ఏకకణ జీవులు
    3) ఎక్కువ శాతం సిద్ధబీజాలను ఉత్పత్తి చేస్తాయి
    4) పైవన్నీ సరైనవే
15. జంతు రాజ్యంలో మొదటిసారిగా సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ ఏ జీవుల్లో కనిపించింది?
    1) మొలస్కా 2) ఆర్థ్రోపొడ
    3) అనెలిడ 4) పొరిఫెరా
16. వివృత రక్త ప్రసరణ మొదటిసారిగా ఏ జీవుల్లో కనిపించింది?
    1) ఇఖైనోడర్మట
    2) మొలస్కా 3) అనెలిడ
    4) ఆర్థ్రోపొడ
17. కింది వాటిలో ఏ జీవుల్లో మొదటిసారిగా తల, వక్షం, ఉదరం అనే భాగాలు కనిపించాయి?
    1) అనెలిడ 2) మొలస్కా
    3) ఆర్థ్రోపొడ 4) ఇఖైనోడర్మట
18. కింది వాటిలో ఏ వర్గం జీవులు మంచి నీటిలో, భూమి మీద నివసించలేవు?
    1) అనెలిడ 2) ఇఖైనోడర్మట
    3) మొలస్కా 4) ఆర్థ్రోపొడ
19. నవీన జీవుల కంటే పురాతనమైన జీవులు..?
    1) సరళమైనవి 2) సంక్లిష్టమైనవి
    3) చెప్పలేం 4) అభివృద్ధి చెందినవి
20. ‘ద్వినామీకరణం’ను ఏ సంవత్సరంలో ప్రతిపాదించారు?
    1) 1856 2) 1758
    3) 1859 4) 1885
21. పట్టుపురుగు గుడ్లను సూక్ష్మజీవులు పాడు చేస్తాయని కనుగొని, వాటిని నిర్మూలించే పద్ధతిని కూడా కనిపెట్టిన శాస్త్రవేత్త? *(DSC - 2004)*
    1) లూయిస్ పాశ్చర్
    2) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
    3) ఆచార్య మహేశ్వరి
    4) టి.ఎస్. వెంకట్రామన్
22. ‘ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ షుగర్‌కేన్ రీసెర్చ్’ అనే సంస్థ ఏ నగరంలో ఉంది? *(DSC-2004)*
    1) నాగ్‌పూర్ 2) పుణె
    3) లక్నో 4) కటక్
23. పిండోత్పత్తి శాస్త్రానికి నాంది పలికిన శాస్త్రవేత్త?
    1) అరిస్టాటిల్ 2) లూయిస్ పాశ్చర్
    3) విలియమ్ హార్వే
    4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
24. భూమి మీద ఉన్న మొక్కలు, జంతువుల విస్తరణను తెలిపే జీవశాస్త్ర శాఖ ఏది?
    1) జంతు భౌగోళిక శాస్త్రం
    2) జంతు భూ విజ్ఞాన శాస్త్రం
    3) ఆర్నిథాలజీ 4) ఫైకాలజీ
25. ‘ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఫైకాలజీ’ అని ఎవరిని పేర్కొంటారు?
    1) వెంకట్రామన్ 2) స్వామినాథన్
    3) అయ్యంగార్ 4) బీర్బల్ సహానీ
26. కింది వాటిలో పెంటా వాలెంట్ వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు తోడ్పడదు?
    1) ధనుర్వాతం
    2) హెపటైటిస్ 3) కోరింత దగ్గు
    4) టైఫాయిడ్
27. **MMR (Measles, Mumps, and Rubella)** వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు ఉపయోగిస్తారు?
    1) బాక్టీరియల్ 2) వైరల్
    3) 1, 2 4) ఫంగల్
28. విద్యార్థి.. జీవశాస్త్రం చదవడం ద్వారా దోమల వల్ల ఏయే వ్యాధులు వ్యాపిస్తాయని తెలుసుకున్నాడు?
    ఎ) మలేరియా బి) బోదకాలు
    సి) డెంగ్యూ డి) మెదడువాపు
    1) ఎ, బి 2) ఎ, సి, డి
    3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి
29. పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల సూక్ష్మజీవులు ఏ పరిస్థితుల్లో మనుగడ సాగించలేవని విద్యార్థి అర్థం చేసుకుంటాడు?
    1) అతి శీతల 2) అతి ఉష్ణ
    3) సాధారణ 4) 1, 2
30. మార్షల్, వారెన్ కింది వాటిలో దేనిపై పరిశోధనలు జరిపారు?
    1) కలరా బాక్టీరియా
    2) క్షయ బాక్టీరియా
    3) అల్సర్ బాక్టీరియా
    4) ప్లేగు బాక్టీరియా
31. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ నోబెల్ బహుమతిని కింది వారిలో ఎవరితో కలిసి పంచుకున్నారు?
    1) విల్కిన్‌సన్, మేయర్
    2) ఫ్లోరి, చైన్ 3) హార్వే, ఫలాడే
    4) మాల్పిజీ, హార్వే
32. నెఫ్రాన్ నిర్మాణాన్ని అంతర్నిర్మాణ శాస్త్రంలో చదివితే, మూత్రం ఏర్పడే విధానాన్ని గురించి ఏ శాస్త్రంలో చదవాలి?
    1) సూక్ష్మ అంతర్నిర్మాణ శాస్త్రం
    2) శరీర ధర్మ శాస్త్రం
    3) అణుజీవ శాస్త్రం
    4) జీవరసాయన శాస్త్రం
33. కింది వాటిలో లక్నోలో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
    1) NBRI(National Botanical Research Institute), IARI(Indian Agricultural Research Institute)
    2) CICR(Central Institute for Cotton Research), CRRI(Central Rice Research Institute)
    3) NBRI, IISR(Indian Institute of Sugarcane Research)
    4) IARI, IISR
34. కింది వాటిలో హైదరాబాద్‌లో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
    ఎ) NIN(National Institute of Nutrition)
    బి) NIO(National Institute of Oceanography)
    సి) ICRISAT(International Crops Research Institute for the Semi-Arid Tropics)
    డి) NIV(National Institute of Virology)
    1) ఎ, డి 2) బి, సి
    3) బి, డి 4) ఎ, సి
35. కింది వాటిలో ద్వినామీకరణంలో దేన్ని తిరిగి ఉపయోగించవచ్చు?
    1) కుటుంబం 2) ప్రజాతి
    3) జాతి 4) తరగతి
36. కింది వాటిలో ‘జాతి’కి సంబంధించి సరికాని వాక్యం ఏది?
    1) అంతర ప్రజననం జరుపుకొనే జీవుల సమూహం
    2) గతిశీలమైంది 3) స్థిరమైంది
    4) ఒకే కేంద్రక నిర్మాణాన్ని కలిగి ఉండే జీవుల సమూహం
37. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) ఎడ్వర్డ్ జెన్నర్ b) లూయిస్ పాశ్చర్
    c) ఎల్లాప్రగడ సుబ్బారావు
    d) జోనస్ సాల్క్
    ఆవిష్కరణ
    i) టెట్రాసైక్లిన్ ii) రేబిస్ వ్యాక్సిన్
    iii) పోలియో వ్యాక్సిన్
    iv) మశూచి వ్యాక్సిన్
    1) a-ii, b-iii, c-iv, d-i
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-iv, b-iii, c-i, d-ii
    4) a-iii, b-ii, c-i, d-iv
38. కేంద్రకాన్ని ‘సైటో బ్లాస్ట్’ అంటారని ఊహించిన వారెవరు?
    1) రాబర్ట్ బ్రౌన్ 2) ష్లీడన్
    3) గాల్జీ 4) అరిస్టాటిల్
39. ‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?
    1) నెమేమియా గ్రూ
    2) రాబర్ట్ బ్రౌన్ 3) ష్వాన్
    4) స్టీఫెన్ హేల్స్
40. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) సర్ రొనాల్డ్ రాస్
    b) వాట్సన్, క్రిక్
    c) అలెగ్జాండర్ ఫ్లెమింగ్
    d) హరగోవింద్ ఖొరానా
    నోబెల్ బహుమతి పొందిన సంవత్సరం
    i) 1902 ii) 1968
    iii) 1945 iv) 1962
    1) a-i, b-iv c-iii, d-ii
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-iv, b-iii, c-i, d-ii
    4) a-iii, b-ii, c-i, d-iv
41. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) డార్విన్
    b) చార్లెస్ లయెల్ c) మాల్థస్
    d) రుడాల్ఫ్ విర్చోవ్
    గ్రంథం
    i) అమ్నిస్ సెల్యూలా డే సెల్యులే
    ii) ఆరిజిన్ ఆఫ్ స్పీసిస్
    iii) ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియాలజీ
    iv) ఆన్ ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ పాపులేషన్
    1) a-i, b-iv c-iii, d-ii
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-ii, b-iii, c-iv, d-i
    4) a-iii, b-ii, c-i, d-iv
42. జోనాస్ సాల్క్, అల్బర్ట్ సాబిన్ అనే శాస్త్రవేత్తలు ఏ వ్యాధి నివారణకు కృషి చేశారు?
    1) కేన్సర్ 2) టైఫాయిడ్
    3) పోలియో 4) డెంగ్యూ
43. జీవ పరిణామానికి ఉపయోగపడే, భూమి మీద వదిలిన గతించిన జీవుల అవశేష నిదర్శనాలు? *(TET - 2011)*
    1) ఇంధనాలు
    2) ఎముకలు 3) పాదముద్రలు
    4) శిలాజాలు
44. వృక్షాల ఫలదీకరణను పరీక్ష నాళికల్లో జరిపే పద్ధతిని కనుగొన్న భారతీయ శాస్త్రవేత్త? *(DSC- 2008)*
    1) పంచానన్ మహేశ్వరి
    2) టి.ఎస్. వెంకట్రామన్
    3) బీర్బల్ సహానీ
    4) ఎం.ఎస్. స్వామినాథన్
45. జంతు కణాలకు కణకవచం ఉండదని కనుగొన్న వారెవరు? *(DSC- 2008)*
    1) రుడాల్ఫ్ విర్చోవ్
    2) థియొడర్ ష్వాన్
    3) లివెన్ హుక్ 4) లూయిస్ పాశ్చర్
46. ఒక శాస్త్రవేత్త తన పరిశోధనల కోసం **HCl** లాంటి ఆమ్ల మాధ్యమంలో కూడా నివసించగలిగే ఏకకణ జీవులను కనుగొన్నాడు. అవి ఏ రాజ్యానికి చెందినవి? *(TET- 2011)*
    1) ప్రొటిస్టా 2) మొనీరా
    3) ప్లాంటె 4) ఫంజి
47. పృష్ఠవంశం లేకుండా ఉండి అనేక వ్యాధులను వ్యాప్తి చేసే జంతువులు ఎక్కువగా ఏ వర్గానికి చెందుతాయి? *(TET- 2011)*
    1) మమ్మేలియా
    2) ఆర్థ్రోపొడ 3) ప్రోటోజోవా
    4) నెమటోడ
48. జీవశాస్త్ర పరిశీలనలో శాస్త్రీయ విధానాన్ని అవలంబించిన వారెవరు? *(DSC- 2006)*
    1) సర్ రోనాల్డ్ రాస్
    2) లూయిస్ పాశ్చర్ 3) అరిస్టాటిల్
    4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
49. ‘మున్‌జెల్లి’ ఏ వర్గానికి చెందింది? *(DSC- 2004)*
    1) పొరిఫెర 2) టినోఫొర
    3) ఇఖైనోడర్మట 4) నెమటోడ
50. ‘స్లైమ్‌మోల్డ్స్’ ఏ రాజ్యానికి చెందినవి? *(DSC- 2004)*
    1) ఎనిమేలియా 2) ప్రొటిస్టా
    3) ఫంజి 4) మొనీరా

సమాధానాలు

1) 3	2) 3	3) 2	4) 3	5) 3
6) 3	7) 1	8) 3	9) 2	10) 4
11) 3	12) 1	13) 1	14) 1	15) 3
16) 4	17) 3	18) 2	19) 1	20) 2
21) 1	22) 3	23) 1	24) 1	25) 3
26) 4	27) 3	28) 4	29) 4	30) 3
31) 2	32) 2	33) 3	34) 4	35) 3
36) 3	37) 2	38) 2	39) 1	40) 1
41) 3	42) 3	43) 4	44) 1	45) 2
46) 2	47) 2	48) 3	49) 2	50) 3



నాన్నా చెప్పవా

నీటిలో వేస్తే పేలే పదార్థాలు కూడా ఉంటాయా?



నీరు అన్ని రకాల మంటల్ని ఆర్పగల్గుతుందని చాలామంది అనుకుంటుంటారు. అలాగే నీటిలో ఏ పదార్థమూ మండదని కూడా భావిస్తుంటారు. కాని, ఇవి రెండూ నిజాలు కాదు.

నీటికి సంబంధించిన ఒక చిత్రమైన విషయమేమిటంటే ప్రతినీటి అణువు (H_2o)...ఒక ఆక్సిజన్, రెండు హైడ్రోజన్ పరమాణువులతో కలిసి రూపొందుతుంది. ఈ రెండు పదా ర్థాలూ వాయురూపంలో ఉన్నప్పుడు (విడివిడిగా) ఒకటి భగ్గున మండే స్వభావాన్ని (హైడ్రోజన్), మరొకటి భగ్గున మండించే స్వభావాన్ని చూపిస్తాయి. కాని, ఇవి రెండూ కలిసి నీటి అణువులుగా రూపొందినప్పుడు మాత్రం అలాంటి ధర్మాన్ని చూపించవు సరికదా, వివిధ రకాల మంటలను ఆర్పేందుకు కూడా ఉపయోగపడతాయి. మంటలను ఆర్పడం కోసం మనం వుపయోగించే నీరు ఆ మంటల నుంచి వేడిని లేక ఉష్ణశక్తిని గ్రహించి నీటి ఆవిరిగా మారిపోతుంది. దీని వల్ల మంటలు చల్లారి తగ్గుముఖం పడతాయి.

పెట్రోలు, కిరోసిన్ లాంటి కొన్ని పదార్థాలు నీటిలో ఉన్నప్పటికీ మండుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి పదార్థాలు నీటిలో కలవకుండా, దానిపై తేలుతూ ఉండటం వల్లనే ఇలాంటిది సాధ్యమవుతుంది. ఇకపోతే సోడియం, పొటాషియం, రుబీడియం, క్యాసియం వంటి కొన్ని క్షారలోహాలు నీటితో చాలా వేగంగా రసాయనిక చర్య జరుపుతాయి. దాని ఫలితంగా అలాంటి పదార్థాలను నీటిలో వేయగానే పేలుడు సంభవిస్తుంది. అందుకే, ఇలాంటిది జరగకుండా చూసేందుకై సోడియం, పొటాషియం లాంటి పదార్థాలని ఏదైనా తైలంలో భద్రపరుస్తారు.

అంకెలు కలపండి రంగులు వేయండి





మీకు తెలుసా?


సూర్యునికన్న మిగతా గ్రహాలు బాగా చిన్నవా?




ప్రస్తుతం మనం నివసిస్తున్న మన సౌరమండలానికి సంబంధించిన చాలా చాలా ఆశ్చర్యం కలిగించే అంశాలలో ఒకటేమిటంటే..... ఇందులో ఉన్న గ్రహాలు, ఉపగ్రహాలు, ఆస్టరాయిడ్లు (గ్రహశకలాలు), తోకచుక్కలు, నక్షత్ర ధూళి, ఇంకా ఇతర ఖగోళ పదార్థాలు–వీటన్నిటి ద్రవ్యరాశి కలిపి మొత్తం సౌర మండలం ద్రవ్యరాశిలో 1 శాతం కూడా లేదు. చాలా ఆశ్చర్యంగా అన్పిస్తుంది కదూ? అయినా ఇది నిజం.

సౌర మండలంలోని మొత్తం ఖగోళ నిర్మాణాల ద్రవ్యరాశిలో 99.86 శాతం కేవలం ఒక్క సూర్యుడిలోనే వుంది. అందుకే సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి కొన్ని వేల కిలోమీటర్ల దాకా తన ప్రభావాన్ని చూపించగల్గుతోంది. మొత్తానికి మిగిలిన 0.14 శాతం ద్రవ్యరాశి మాత్రమే మిగిలిన అన్ని ఖగోళ పదార్థాలకు పంచబడింది.

సౌరమండలంలో సూర్యుడి ద్రవ్యరాశి పోగా మిగిలిన దాంట్లో మళ్లీ 71 శాతం ఒక్క గురుగ్రహంలోను, 21 శాతం ఒక్క శని గ్రహంలోనూ వుంది. అంటే సూర్యుణ్ణి పక్కన పెట్టగా మిగిలిన దాంట్లో 92 శాతాన్ని ఈ రెండు గ్రహాలే కైవసం చేసుకున్నాయన్న మాట. ఇదిపోగా మిగిలిన 8 శాతం ద్రవ్యరాశి...ఇతర గ్రహాలు, ఉపగ్రహాలు, తోకచుక్కలు, క్యూపర్‌బెల్ట్ వస్తువులు తదితర అన్ని ఖగోళ నిర్మాణాలకు పంచబడిందన్నమాట! బుధుడు, కుజుడు – ఈ రెండు గ్రహాల్లో ఉన్న పదార్థం కేవలం 0.1 శాతం మాత్రమే. భూమి ద్రవ్యరాశి దీనికి మరో 6 రెట్లు ఎక్కువ (0.6 శాతం). ఈ లెక్కన మన గ్రహాలు, ఉపగ్రహాలు వంటి వాటిని సూర్యుడితో పోలిస్తే అవి ఎంత చిన్నగా వుంటాయో, వాటిలో ఎంత తక్కువ పదార్థం వుంటుందో మీరే ఊహించుకోవచ్చు.




ఈ రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




→ నుండి లోపలికి వెళ్లి → నుండి బయటకు రావాలి. దారి కనుక్కోండి.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



పూరించండి





పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

రెండు నెలలు మరింత శ్రమించండి


మాట్లాడుతున్న కలెక్టర్ ఈ.శ్రీధర్

నాగర్‌కర్నూల్: విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయడంలో ఉపాధ్యాయులు బాగానే పనిచేస్తున్నారని, అయితే ఈరెండు నెలలు మరింత శ్రమించి మంచి ఫలితాలు వచ్చేలా చూడాలని కలెక్టర్ ఈ.శ్రీధర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు. గురువారం పదో తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లాకేంద్రంలోని లిటిల్‌ఫ్లవర్ హైస్కూల్‌లో జీహెచ్‌ఎంతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొందరు మినహా చాలామంది ఉపాధ్యాయులు విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయడంలో ఎంతో శ్రద్ధ చూపుతున్నారన్నారు. ప్రత్యేక తరగతుల ద్వారా విద్యార్థులకు మంచి గ్రేడ్‌లు వచ్చేలా బలహీనంగా ఉన్న సబ్జెక్టుల్లో తరగతులను బోధిస్తూ మంచి ఫలితాలను రాబట్టడానికి కృషి చేస్తున్నారన్నారు. అయితే తనకున్న నివేదిక ఆధారంగా కొంతమంది ఉపాధ్యాయుల అశ్రద్ధ వల్ల విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. వారి వల్ల విద్యా వ్యవస్థకు చెడ్డపేరు వస్తుందని, ఇది ఏమాత్రం తనకు అంగీకారం కాదని పేర్కొన్నారు. వారు ఇప్పటికైనా పద్ధతి మార్చుకుని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ మెరుగైన ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, లేదంటే వారి అశ్రద్ధకు ఇబ్బందులు పడాల్సి ఉంటుందన్నారు. ఈ సారి గతేడాది కంటే మంచి ఫలితాలు ఆశిస్తున్నామని తెలిపారు. ఇందుకుగాను తగు సూచనలు, అవసరమైన చర్యలు చేపట్టేందుకు ప్రతి నియోజకవర్గానికి ఒక జీహెచ్‌ఎంను నియమించినట్లు చెప్పారు. ఏ పాఠశాలలో ఏ విద్యార్థి, ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో నివేదికలు సిద్ధం చేసుకుని ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఈ రెండు నెలల పాటు తానూ, మిగతా అధికారులు వారంలో మూడు రోజులు పాఠశాలల్లో పర్యటించి విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించనున్నామని తెలిపారు. మార్కులు, గ్రేడ్‌ల కంటే విద్యార్థుల జ్ఞానమే ముఖ్యమైందని, దానితో వారు ఈ ఒక పరీక్షకే పరిమితం కాకుండా మున్ముందు పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. మెరుగైన ఫలితాలతో ఈ పరీక్షల్లో జిల్లాను రాష్ట్రంలో ముందు నిలపడానికి ప్రతి ఉపాధ్యాయుడు తనవంతు బాధ్యత నెరవేర్చాలన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి ప్రకాశ్ శర్మ, కొల్లాపూర్‌కు చంద్రశేఖర్, అచ్చంపేటకు తిర్పతయ్య, కల్వకుర్తికి శేఖర్ రెడ్డిలను ఇన్‌చార్జిలుగా నియమించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

ఆర్థిక అభివృద్ధికి 5శాఖలు ప్రధానం

జిల్లా, రాష్ట్రం, ఏ ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నా ఐదు విభాగాలు బాగా పనిచేయాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. నీటి పారుదల వ్యవసాయం అనుబంధ శాఖలు విద్యా, వైద్య శాఖలు ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్తమ సేవలు అందించినప్పుడే ఆ ప్రాంత ప్రజలు ఆర్థికంగా ఎదుగుతారని అన్నారు. గతేడాది జిల్లాలో నీటి పారుదల పరంగా పంటపొలాలకు సాగునీరు అందించడంతో పంటల ఉత్పత్తి పెరిగి జిల్లాలోని ప్రజల తలసరి ఆదాయం రూ.10వేలకు పెరిగిందన్నారు. విద్యాపరంగా జిల్లా అభివృద్ధి చెందితే ఆ పరిజ్ఞానంతో ప్రజలు తమ జీవితాలను చైతన్యవంతంగా అన్ని విషయాలలో ముందుకు వెళ్లడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. అందుకే ముందుగా విద్యపైనే ఎక్కువ దృష్టి కేంద్రీకరించినట్లు చెప్పారు. సమావేశంలో డీఈఓ జనార్దన్ రావు, డీపీఆర్వో రామ్మోహన్‌రావు, డిప్యూటీ ఈఓ శ్రీధర్, ఎంఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు దినోత్సవాన్ని విజయవంతం చేయండి: కలెక్టర్

నాగర్‌కర్నూల్: ఈనెల 25న నిర్వహించే జాతీయ ఓటరు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఈ.శ్రీధర్ గురువారం ఓ ప్రకటనలో ఆదేశించారు. తహసీల్దార్లు, బీఎల్‌ఓలు ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 25న మండల కేంద్రాలలో ముగ్గుల పోటీలు నిర్వహించాలని సూచించారు. కొత్త ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు అందజేయాలని, ఆ రోజు పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులను ఇందులో భాగస్వాములను చేయాలని పేర్కొన్నారు. మిలీనియం ఓటర్లు(01–01–2000) పుట్టిన వారిని గుర్తించి, 18ఏళ్లు నిండుతున్న సందర్భంగా వారిని సత్కరించాలని తెలిపారు. ఈనెల 18న నియోజకవర్గ స్థాయిలో ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి జిల్లాస్థాయిలో పోటీలను ఈనెల 21న నిర్వహించాలని పేర్కొన్నారు. జిల్లా విద్యాధికారి ఎప్పటికప్పుడు వాటిపై పర్యవేక్షణ కొనసాగిస్తారని, 25న స్థానిక సాయి గార్డెన్స్‌లో నిర్వహించే జాతీయ ఓటరు దినోత్సవానికి ఆర్డీఓ, డీఈఓ, మున్సిపల్ కమిషనర్, డీపీఆర్‌ఓలు పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రయాన్ని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

● ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్



చారకొండ: శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు బాధ్యతాయుతంగా పని చేయాలని ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు. గురువారం చారకొండ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు ప్రజలతో మమేకమై పనిచేయాలన్నారు. శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలని, కేసులను పెండింగ్‌లో ఉంచరాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హరితహారం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి డీఎస్పీ ఎల్‌సీ నాయక్, వెల్దండ సీఐ గిరి కుమార్ కల్కోట, ఎస్‌ఐ పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

● డీఆర్వో మధుసూదన్‌నాయక్

నాగర్‌కర్నూల్: ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా వార్డెన్‌లు చర్యలు తీసుకోవాలని డీఆర్వో మధుసూదన్‌నాయక్ ఆదేశించారు. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో గురువారం వార్డెన్‌లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం వేళల్లో శిక్షకులను ఏర్పాటు చేసి వివిధ సబ్జెక్టులపై పట్టు సాధించే విధంగా ముందుకు సాగాలని సూచించారు. వార్డెన్‌లు విద్యార్థులపై శ్రద్ధ వహించాలని కోరారు. విద్యార్థులను లక్ష్యం వైపు సాగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు వారాంతపు పరీక్షలు నిర్వహించాలన్నారు. వసతి గృహంలో నెలకొన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కచ్చితంగా మెనూ అమలు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ సాబిల్, ఏఎస్‌డబ్ల్యూ రాంలాల్, శ్రీకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


వార్డెన్లతో మాట్లాడుతున్న డీఆర్వో మధుసూదన్ నాయక్

అవి.. అటవీ శాఖ భూములే!

- రామగిరి భూముల విషయాన్ని తేల్చేసిన అధికారుల బృందం
- రెవెన్యూ భూములుగా గుర్తించాలని చెంచులు విన్నపం
- ఫారెస్టు అధికారులతో కలిసి భూములను పరిశీలించిన జేసీ
- అధికారుల ప్రకటనపై విస్మయం వ్యక్తం చేసిన చెంచులు


లింగాల మండలం రాయవరంలో ప్రజలతో మాట్లాడుతున్న జేసీ

బల్మూరు: మండలంలోని చెంచుగూడెం సమీపంలోని పూర్వపు రామగిరి పెంట అటవీ ప్రాంతానికి చెందిందని జేసీ సురేందర్‌కరణ్, ఫారెస్టు అధికారుల బృందం స్పష్టం చేసింది. రామగిరి ప్రాంతంలో ఉన్న భూములు గతంలో తాము సాగు చేశామని, సర్టిఫికెట్లు కూడా ఇచ్చారని వీటిపై తమకు పూర్తి హక్కు కల్పించి రెవెన్యూ రికార్డుల్లో చేర్చాలని చెంచుగూడెం వాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం అచ్చంపేట ఆర్డీఓ అమరేందర్, డీఎఫ్‌ఓ జోజీతో కలిసి జేసీ క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా అటవీ శాఖ ఏర్పాటు చేసిన కందకం వద్ద ఆయన రామగిరి ప్రాంతానికి చెందిన మ్యాప్‌ను పరిశీలించారు. కందకం ఉన్న చోటు నుంచి లోపలికి ఉన్న భూములన్నీ ఫారెస్టుకు చెందినవని దీనిపై విచారణ చేసి పూర్తి వివరాలు సేకరించినట్లు సర్వే అధికారులు జేసీకి తెలిపారు. దీనిపై ఆయన మాట్లాడుతూ రామగిరి ప్రాంతం అడవిలో ఉన్నట్లు స్పష్టంగా ఉందని, రెవెన్యూ రికార్డుల్లో చేర్చడం కుదరదని చెంచులకు సూచించి వెళ్లిపోయారు. జేసీ వెంట డీటీ రామకృష్ణ, వీఆర్వోలు వెంకటప్ప, గౌస్, సర్వేయర్ జనార్దన్, తదితరులు ఉన్నారు.

చెంచుల విస్మయం..

25ఏళ్ల నుంచి ఇక్కడే ఉంటున్నామని, అప్పట్లో ఇక్కడే తమకు 60ఎకరాల భూమిని ప్రభుత్వం పంచి ఇచ్చిందని చెబుతున్నారు. రెవెన్యూ రికార్డులు, మ్యాపు(నక్ష)ల్లో కూడా రామగిరి ఉందని చెంచు నాయకులు నర్సింహ, లింగస్వామి పేర్కొన్నారు. దీనిపై విచారణ చేసి తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని, కానీ పరిశీలనకు వచ్చిన అధికారులు కేవలం ఫారెస్టు వారు చూపిన మ్యాప్ ఆధారంగానే రామగిరి అటవీ ప్రాంతంలో ఉన్నట్లు చెప్పి వెళ్లిపోయారని విస్మయం వ్యక్తం చేశారు. దీనిపై తమకు న్యాయం జరిగేలా పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని అధికారులను కోరారు.

జనవాసం లేని రెవెన్యూ గ్రామాల పరిశీలన

లింగాల: రెవెన్యూ రికార్డుల్లో ఉండి జనవాసాలు లేని గ్రామాలను పరిశీలించేందుకు గురువారం రాయవరం గ్రామాన్ని జేసీ సురేందర్ కరణ్ పరిశీలించారు. రాయవరం గ్రామ పంచాయతీ పరిధిలో చందాపూర్, రాగాయిపల్లి రెవెన్యూ గ్రామాలు ఉన్నట్లు రికార్డులలో ఉందని, ఆయా గ్రామాలు ఎక్కడ ఉన్నాయని పరిశీలించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డుల్లో ఉన్న రెవెన్యూ గ్రామాలు ఇక్కడ ఉన్నాయా లేదా అనే విషయాన్ని జేసీ అడిగి తెలసుకున్నారు. అలాంటి పేర్లున్న గ్రామాలు లేవని పలువురు స్థానికులు జేసీ దృష్టికి తీసుకొచ్చారు. నక్షాను పరిశీలించి, ప్రజలు లేని గ్రామాలను రికార్డుల నుంచి తొలగించేందుకు నిర్ణయించారు. జేసీ వెంట ఆర్డీఓ అమరేందర్, డీఎఫ్‌ఓ జోజీ తహసీల్దార్ శరబందు, ల్యాండ్ సర్వే అధికారి శ్రీనివాసరెడ్డి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

సృజనాత్మకశక్తిని పెంచేందుకు కృషి చేయాలి


ఉప్పునుంతల జెడ్పీహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న త్రీఆర్స్ ప్రోగ్రాం రాష్ట్ర పరిశీలకుడు వేణుగోపాల్

ఉప్పునుంతల: పాఠశాలల్లో నిరంతర అభ్యసన ప్రక్రియను కచ్చితంగా అవలంబిస్తూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని త్రీఆర్స్ ప్రోగ్రాం రాష్ట్ర పరిశీలకుడు వేణుగోపాల్ సూచించారు. గురువారం ఆయన ప్రోగ్రాం జిల్లా పరిశీలకులు జీహెచ్‌ఎం మురళీతో కలిసి ఉప్పునుంతల మండలకేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్, జీపీఎస్ పాఠశాలల్లో త్రీఆర్స్ విధానం అభ్యసన ప్రగతిని పరిశీలించారు. త్రీఆర్స్ (చదవడం, రాయడం, లెక్కించడం)లో విద్యార్థుల కనీస సామర్థ్యాలపై నిరంతర మూల్యాంకనం చేయాలని సూచించారు. ఆయా పాఠశాలల్లో త్రీఆర్స్‌పై నిర్వహించిన విద్యార్థుల పరీక్ష పత్రాలను ఆయన పరిశీలించారు. సీసీఈ విధానంతో విద్యార్థుల చదువులో మార్పు తీసుకు రావాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులు చెబుతున్న విషయాలపై శ్రద్ధ వహించి మంచి ఫలితాలతో ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. సమావేశంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు జగదీశ్వర్‌రెడ్డి, సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

నిరుపయోగంగా చేతిపంపు



ఆలయం ఎదుట వృథాగా ఉన్న చేతిపంపు

మన్ననూర్: స్థానిక వేణుగోపాల స్వామి ఆలయం ఎదుట చేతిపంపు నిరుపయోగంగా ఉంది. దాంతో ఆలయానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడుతున్నారు. మరమ్మతు చేయించాలని పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని భక్తులు వాపోయారు. ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్ : 9440032423

మేతలేక.. మేపలేక

నల్లమలలో ఎటు చూసిన పచ్చదనం కనిపిస్తున్నా.. గలగలా కృష్ణమ్మ పారుతున్నా.. పశువులకు తినడానికి పచ్చిమేత దొరకడం లేదు. తాగడానికి నీళ్లు దొరకడం లేదు. దాంతో వాటి డొంకలెండిపోతున్నాయి. ఈ బాధను చూడలేక రైతులు వాటిని మేపలేక కబేళాలకు తరలిస్తున్నారు. పశువులను వీడలేక యజమానులు, యజమానులను వీడలేక పశువులు వీడుతున్న దృశ్యాలు నల్లమలలో కంటతడిపెట్టిస్తున్నాయి.

– మన్ననూర్

- నల్లమలలో పశుగ్రాసం కొరత
- అల్లాడుతున్న జీవాలు
- పశువులను విక్రయిస్తున్న రైతులు

నల్లమలలో రైతులు ఎక్కువగా వాణిజ్య పంటలు సాగు చేస్తున్నారు. దాంతో పశువులకు గ్రాసం దొరకక, తాగేందుకు నీళ్లు దొరకక అల్లాడుతున్నాయి. రైతులు చేసేది లేక వాటిని కబేళాలకు తరలిస్తున్నారు. అమ్రాబాద్ మండలంలో నాలుగేళ్ల క్రితం లక్షా 22వేల పశువులు ఉండేవి. ప్రస్తుతం వాటి సంఖ్య 78,681కి చేరింది. ఈ ఏడాది 80శాతం పత్తి సాగు చేశారు. దాంతో ఇలాంటి పరిస్థితి వచ్చిందని రైతులు చర్చించుకుంటున్నారు. ఆరుగాలం కష్టపడినా కనీసం పశువులకు మేతలేక, ఈ ప్రాంతంలో సాగుకు అవసరమైన పశుపోషణకు ఆధరణ కరువైంది.

అడవుల్లోకి రానివ్వడం లేదు.

ఇది ఇలా ఉండగా వన్యప్రాణి సంరక్షణ చట్టం, పులుల రక్షిత ప్రాంతం నిబంధనలు ఇక్కడ పకడ్బందీగా అమలు చేస్తున్నారు. దీంతో పశువులను అడవుల్లోకి రానివ్వడం లేదని రైతులు తెలిపారు. దీంతో రోజు రోజుకు పశుసంపద, జనజీవనం ఈ ప్రాంతంలో ప్రశ్నార్థకంగా మారుతుంది.



అడవి నుంచి తరలుతున్న పశువులు



ట్రాక్టర్‌లో పశుగ్రాసం తీసుకెళ్తున్న రైతుల

వ్యవసాయం చేయడం కష్టమే..



వ్యవసాయం చేయడం కష్టంగా ఉంది. కనీసం పశువులకు మేత దొరకక దొక్కుతోచని స్థితిలో ఉన్న రెండు ఎద్దులను విక్రయిస్తున్నాం. ట్రాక్టర్‌తో పొలం పనులు చేయించుకుంటున్నాం. – కుమ్మరి పర్వతాలు, రైతు. మన్ననూర్

సాగు నీరులేక ఎడారిగా భూములు

అలాగే పక్కనే కృష్ణమ్మ 200 కిలో మీటర్ల మేరకు ఉమ్మడి పాలమూరు జిల్లాలో పారుతున్నా తాగు, సాగునీటికి ఈ ప్రాంత ప్రజలు నోచుకోవడంలేదు. 70ఏళ్ల స్వాతంత్ర్యంలో ఎందరో పాలకులు, ప్రభుత్వాలు మారుతున్నా నల్లమల వాసుల తలరాతలు మాత్రం మారడం లేదు.ఇక్కడి వ్యవసాయం శాపంగా మారే ప్రమాదం ఉందని ప్రజలు వాపోతున్నారు.

న్యూస్ బాక్స్

రైతులకు స్ప్రింక్లర్ల పంపిణీ



స్ప్రింక్లర్లు అందజేస్తున్న ఆర్డీటీ సిబ్బంది

లింగాల: మండలంలోని అప్పాయిపల్లికి చెందిన 28 మంది రైతులకు గురువారం ఆర్డీటీ ఆధ్వర్యంలో తుంపర సేద్యం (స్ప్రింక్లర్లు) పరికరాలను సబ్సిడీపై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీటీ ఎస్టీఎల్ వెంకటేష్ మాట్లాడుతూ లబ్ధిదారులు స్ప్రింక్లర్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శశిధర్, ఎస్టీఓ రామకృష్ణ, సిబ్బంది ఇర్ఫాన్, బాషా,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌టీలో అవకాశం కల్పించాలి

ఉప్పునుంతల: హిందీ పండిట్ శిక్షణను పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ప్రభుత్వం టీఆర్‌టీలో అవకాశం కల్పించాలని హిందీ భాషా వికాస సమితి కన్వీనర్ నాగేశ్వర్‌రావు కమలేకర్, వెంకటనారాయణరెడ్డి, సాజిద్ పాషా, శ్యామలగౌరి, వెంకటేష్,బ బాలస్వామి, చందు తదితరులు గురువారం ఒక ప్రకటనలో కోరారు. జీఓ 25లోని సూపర్‌సెషన్ 4ను పూర్తిగా సవరించి అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

క్రైస్తవ సంక్షేమానికి కృషి

అచ్చంపేట: నియోజకవర్గంలోని క్రైస్తవ సంక్షేమానికి విశేష కృషి చేస్తానని అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. హైదరాబాద్‌లో ఆయనను కలసిన క్రైస్తవ సోదరులతో మాట్లాడిన ఎమ్మెల్యే గత నాలుగేళ్లుగా అన్ని విధాల ఆదుకొంటున్నామన్నారు. ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు, ఇవ్వని హామీలను నెరవేర్చుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో క్రైస్తవ ప్రతినిధులు ఎస్పీ పెర్రిరాయ్, సీఏ డేవిడ్, ఈజీ జెమ్స్, బి.రవికుమార్, ఆశీర్వాదం, ఇసాక్, సాలెంరాజు, సత్యంయాదవ్, కె.ఎస్‌దాసు, జాన్‌సుందర్, విలియం తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి



మాట్లాడుతున్న సర్పంచ్ తిరుపతమ్మ

ఉప్పునుంతల: గ్రామస్తులు సహకరిస్తేనే అన్ని విధాలా గ్రామాభివృద్ధి సాధ్యపడుతుందని కాంసానిపల్లి సర్పంచ్ కొట్టె తిరుపతమ్మ అన్నారు. గురువారం ఆ గ్రామ పంచాయతీ పరిధిలోని కాంసానిపల్లి తండాలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. కాంసానిపల్లి నుంచి తండాకు మంజూరైన బీటీ రోడ్డు పనులు పూర్తిచేయాలని, తండాలో సీసీ రోడ్లు, మినీవాటర్ ట్యాంకు నిర్మాణం చేపట్టాలని తీర్మానం చేశారు. ఉపసర్పంచ్ నాగరాజు, వార్డు మెంబర్లు జమ్కు, లక్ష్మయ్య, పం చాయతీ కార్యదర్శి ఈశ్వర్‌లాల్, తాండ ప్రజలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల అభ్యున్నతికి కృషి



పనులు ప్రారంభిస్తున్న చందునాయక్

అచ్చంపేట రూరల్: నల్లమల ప్రాంతంలోని జర్నలిస్టుల అభ్యున్నతికి కృషి చేయనున్నట్లు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు లావుడ్య చందునాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయం వెనకాల అదనపు భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చందునాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు. త్వరలోనే భవనం నిర్మాణ పనులను పూర్తయ్యేలా చూస్తామన్నారు. కౌన్సిలర్ శైలజ విష్ణువర్ధన్‌రెడ్డి, కాంట్రాక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు బండారు శ్రీనివాస్, రవూఫ్, దూమర్ల భాస్కర్, రవికుమార్, చందు, బాల్‌రాజు, బాలీశ్వర్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

నీటి వృథా అరికట్టాలి



మన్ననూర్: మాచారంలోని కొత్తకాలనీలో తాగునీరు వృథాగా పోతుంది. రెండు బోర్లు సింగిల్ ఫేజ్ మోటార్లతో తాగునీటి సరఫరా చేస్తున్నారు. వీటికి ఆన్ ఆఫ్ లేకపోవడంతో నీరంతా వృథా అవుతుంది. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి. – నారుమళ్ల శ్రీశైలం, మాచారం

వీధి దీపాలు ఏర్పాటు చేయాలి



మన్ననూర్: మన్ననూర్‌లోని వివిధ కాలనీల్లో వీధి దీపాలు లేక అంధకారంగా మారింది. రాత్రి సమయంలో బయటికి వెళ్లడానికి కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. పలుమార్లు పాలకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం ఉండడం లేదు. ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలి. – చంద్రయ్య, మన్ననూర్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



అచ్చంపేటలో

సాయిరాం: ఎంసీఏ

సత్యలక్ష్మి: హలో

లక్ష్మి: ఇఈ

సాక్షి మన అచ్చంపేట

నాగర్‌కర్నూల్

శుక్రవారం | జనవరి | 5 | 2018

12



కొలిక్కిరాని ఎంపిక

- రెండు నెలల క్రితం 'మాడా' ఇంటర్వ్యూలు
- లబ్ధిదారుల ఎంపికపై అధికారుల కాలయాపన
- అయోమయంలో దరఖాస్తుదారులు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు (ఫైల్)

లింగాల: ఎస్టీలైన నిరుద్యోగ యువతీ, యువకులు స్వయం ఉపాధి పథకాలను ఏర్పాటు చేసుకోవడానికి ఉద్దేశించిన 'మాడా పథకం' మండలంలో ముందుకు సాగడం లేదు. రెండు నెలల క్రితం మాడా పథకం లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. అయితే ఇప్పటివరకు లబ్ధిదారుల ఎంపిక ఒక కొలిక్కి రాకపోవడంతో దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు. లింగాల ఎస్‌బీఐ పరిధిలోని లింగాల, అప్పాయిపల్లి, చెన్నంపల్లికి సంబంధించి 53 యూనిట్లు మంజూరయ్యాయి. ఇందుకు మొత్తం 140మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. లబ్ధిదారుల ఎంపికకు 2017 నవంబర్ 02న మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. లబ్ధిదారుల ఎంపిక నేడు, రేపు అంటూ అధికారులు కాలయాపన చేస్తున్నారు. నేటి వరకు సమస్య పరిష్కారం కాక పోవడంతో నిరుద్యోగులు నిరాశకు గురవుతున్నారు.

వివిధ రకాల అవరోధాలు

మాడా పథకంలో లబ్ధిదారుల ఎంపికను సకాలంలో పూర్తి చేయకపోవడంతో పథకం లక్ష్యం నెరవేరడం లేదు. కొన్నాళ్ల పాటు బ్యాంక్ మేనేజర్ లేక పోవడం ఒక సమస్య అయితే, నాయకుల మధ్య సయోధ్య కుదరక పోవడం మరో సమస్య ఎదురు కావడంతో నిరుద్యోగులకు శాపంగా మారింది. సమయానుకూలంగా గ్రౌండింగ్ జరగక పోవడంతో గతంలో వివిధ రకాల పథకాలు నిరుద్యోగులకు అందని ద్రాక్షగా ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేసి ఆదుకోవాలని నిరుద్యోగులు కోరుతున్నారు.

అనివార్య కారణాలతో ఆలస్యం

మాడా పథకం లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహించి రెండు నెలలు అవుతోంది. అనివార్య కారణాలతో ఆలస్యం జరిగింది. ఒకటి, రెండు రోజుల్లో లబ్ధిదారుల జాబితాను బ్యాంక్ వారికి అందజేస్తాం.

– వెంకట్‌ప్రసాద్, ఎంపీడీఓ, లింగాల

Zone Guide

నేడు చిట్లంకుంటలో పల్లె నిద్ర

అమ్రాబాద్: పదర మండలం చిట్లంకుంట గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్ పల్లె నిద్ర చేస్తారని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు, ఎంపీటీసీ రాంబాబునాయక్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే గువ్వల రాత్రి ఇక్కడే బస చేస్తారని తెలిపారు. శనివారం గ్రామంలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటారని తెలిపారు.

రేపు అఖిలపక్ష సమావేశం

లింగాల: జూనియర్ కళాశాల మంజూరు కోరుతూ ప్రభుత్వంపై వత్తిడి తీసుకరావడానికి గ్రామిక వికాస కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 6న మండల కేంద్రంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎస్వీకే మండల కోఆర్డినేటర్ శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే ఈ సమావేశానికి అన్ని పార్టీల నాయకులు, విద్యార్థి, ఉద్యోగ సంఘాల నాయకులు అధికసంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

గ్యాస్ సమాచారం

అచ్చంపేట రూరల్: భారత్ గ్యాస్ సిలిండర్ కోసం ఈనెల 2న బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు శుక్రవారం సరఫరా చేస్తారు. వినియోగదారులు తమ సెల్‌ఫోన్ ద్వారా 9440156789 నంబర్‌కు డయల్ చేసి బుకింగ్ చేసుకోవచ్చని భారత్ గ్యాస్ మేనేజర్ గోపాల్ తెలిపారు.

'స్వచ్ఛ సర్వేక్షణ్'పై కేంద్ర బృందం పరిశీలన

అచ్చంపేట రూరల్: అచ్చంపేట నగరపంచాయతీ పరిధిలో అమలవుతున్న స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని కేంద్ర బృందం సభ్యులు గురువారం పరిశీలించారు. 20 వార్డులకు సంబంధించిన రికార్డులను నగరపంచాయతీ కార్యాలయంలో బృందం సభ్యులు అనిల్‌కుమార్, భూపాల్‌పరిశీలించారు. కార్యక్రమంలో నగరపంచాయతీ కమిషనర్ వెంకటస్వామి, సిబ్బంది జగదీష్, వెంకటయ్య పాల్గొన్నారు.

రాష్ట్రపతి పాలన విధించాలి

అచ్చంపేట రూరల్: మహారాష్ట్రలో కోరెగాంలో జరిగిన విధ్వంసకాండ దృష్ట్యా రాష్ట్రపతి పాలన విధించాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి పాత్కుల శ్రీశైలం డిమాండ్ చేశారు. కోరారు. గురువారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహం ఆవరణలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడారు. కార్యక్రమంలో దివాకర్, శ్యాంసుందర్, బాలస్వామి, చిన్నయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

'మిషన్ భగీరథ' కాల్వలు పూడ్చాలి

అమ్రాబాద్: గ్రామాల్లో వ్యవసాయ పొలాల వెంట తీసిన మిషన్ భగీరథ పైప్‌లైన్ కాల్వలు పూడ్చాలని కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కాల్వలు పూడ్చక పోవడంతో వ్యవసాయ పొలాలకు వెళ్లడానికి రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమావేశంలో నాయకులు హరినారాయణగౌడ్, తిరుపతయ్యగౌడ్, శ్రీనివాసులు, మల్లేష్‌గౌడ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

రజక సేవా సంఘం కమిటీ ఎన్నిక

అచ్చంపేట రూరల్: రజక సేవా సంఘం నూతన కమిటీని గురువారం ˆడేలయ ఆలయం ప్రాంగణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కేతేపల్లి పర్వతాలు, ఉపాధ్యక్షుడిగా లింగం శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా అశోక్, సహాయ కార్యదర్శిగా రమణయ్య, కోశాధికారిగా శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా నరేష్, గౌరవ సలహాదారులుగా టైలర్ శ్రీను, కాకునూరి రవి, సుంకరి బాల్‌రాజు, యేసు, తిరుపతిరాజ్, బాల్‌నారి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

ఘనంగా లూయీస్ బ్రెయిలీ జయంతి

అచ్చంపేట రూరల్: పట్టణంలోని టంగాపూర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం లూయీస్ బ్రెయిలీ జయంతిని నిర్వహించారు. పాఠశాలలోని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్మన్ తులసీరాం, వైస్ చైర్మన్ బంధం రాజు, హెచ్ఎంలు గణేష్, శ్రీధర్, ఉపాధ్యాయులు మధు, అలివేల పాల్గొన్నారు.

విహారయాత్రకు విద్యార్థులు



విహారయాత్రలో విద్యార్థులు

అచ్చంపేట రూరల్: పట్టణంలోని సాయినగర్ కాలనీలో ఉన్న జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు గురువారం కోనేరు సంస్థ ఆధ్వర్యంలో అటవీశాఖ ఆర్థిక సాయంతో పులి పిలుస్తోంది అనే కార్యక్రమంలో భాగంగా విహారయాత్రకు వెళ్లారు. మల్లెలతీర్థం, వ్యూ పాయింట్‌కు తీసుకెళ్లారు. అడవులను కాపాడాలని, జంతువులను వేటాడకుండా సంరక్షణ చేస్తే పర్యావరణను సంరక్షించే వాళ్లం అవుతామని హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కోనేరు సంస్థ కోఆర్డినేటర్ లింగస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల శ్రమదానం



పరిసరాలు శుభ్రం చేస్తున్న వలంటీర్లు

బల్మూర్: ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల శిబిరంలో భాగంగా గురువారం రెండోరోజు మండలంలోని గట్టుతుమ్మెన్, ఇప్పకుంటలో వలంటీర్లు శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా పిచ్చి మొక్కలు తొలగించారు. పరిసరాలు శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు రవీందర్‌గౌడ్, భాస్కర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాల పరిశీలన



మాట్లాడుతున్న మానిటరింగ్ సభ్యులు

లింగాల: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలను గురువారం రాష్ట్ర మానిటరింగ్ బృందం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా సభ్యులు ఫజియోద్దీన్ పాఠశాలలో అమలవుతున్న విద్యా పథకాలను పరిశీలించారు. విద్యార్థుల సామార్థ్యాలను పెంచాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం వెంకటేష్, పీడీ పాండు, ఉపాధ్యాయులు శ్యాంసుందర్‌గౌడ్, ఎం.శ్రీనివాసులు, అస్రఫ్, రవికుమార్, జి.శ్రీనివాసులు, నిరంజన్, పరశురాములు, జంగయ్య, అహ్మద్, రాదమ్మ, చంప్లీబాయి పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



పడి ముట్టిస్తున్న మాలధారులు

అచ్చంపేట రూరల్: పట్టణంలోని ఛత్రపతినగర్‌లోని అయ్యప్ప మాలధారుడు మండికారి జాంగీర్ స్వగృహంలో గురువారం అయ్యప్ప పడిపూజను ఘనంగా నిర్వహించారు. గణపతిపూజ, సుబ్రమణ్యస్వామి పూజ, అయ్యప్ప పూజ, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్మన్ తులసీరాం, టీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు మనోహర్, కోట కిషోర్, బాల్‌రాజు, అయ్యప్ప మాలధారులు జాంగీర్, బాల్‌కిషన్, రమేష్, రామకృష్ణ, సురేష్, బాలాజీ, వెంకటేశ్వర్‌రావు, యాదగిరి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం

మంగ్యానాయక్, డీటీడీఓ

(అంశం : పదో తరగతి విద్యార్థులు)



మన్ననూర్: డీటీడీఓ పరిధిలోని ఆశ్రమ, జీవీవీఏ పాఠశాలల్లో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని డీటీడీఓ మంగ్యానాయక్ తెలిపారు. గురువారం ఆయన సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

ప్రశ్న: విద్యాభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

జవాబు: డీటీడీఓ పరిధిలోని పాఠశాలల నిర్వహణ తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నాం. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు ఇస్తున్నాం.

ప్రశ్న: పాఠశాలల్లోని విద్యార్థులకు ఇచ్చే ఆహారం విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు.?

జవాబు: ప్రస్తుతం కొత్త మెనూ అమలులో ఉంది. దీంతో విద్యార్థులకు కావాల్సిన పౌష్టికాహారం తప్పకుండా అందించే ఏర్పాట్లు చేస్తున్నాం. మెనూ పాటించకపోతే చర్యలు తీసుకుంటామని ఇదివరకే హెచ్చరించాం.

ప్రశ్న: పదో తరగతి విద్యార్థులపై శ్రద్ధ తీసుకుంటున్నారా.?

జవాబు: ఈ ఏడాది పదో తరగతి విద్యార్థులు 510మంది ఉన్నారు. వీరికి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. 10జీపీఏ సాధించేలా కృషి చేస్తున్నాం. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి పాఠ్యాంశాలు అర్థం కాకపోతే, మళ్లీ బోధించాలని ఉపాధ్యాయులకు సూచిస్తున్నాం.

కూలిపోయిన బ్రిడ్జి గోడ



కొల్లాపూర్‌రూరల్: మండలంలోని ఎర్రగట్టు బొల్లారంలో పెద్దవాగుపై నిర్మించిన బ్రిడ్జి సైడ్‌వాల్ శిథిలావస్థకు చేరి కూలిపోయింది. బ్రిడ్జిపై మొలచింతలపల్లి, ఎర్రగట్టుబొల్లారం, ముకిడిగుండం ప్రజలు ప్రయాణిస్తుంటారు. బ్రిడ్జి గోడను తిరిగి నిర్మించాలని ఆ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9492279709

లక్షణంగా వదిలేశారు!

- నిరుపయోగంగా ఐటీడీఏ భవనాలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

కొల్లాపూర్ రూరల్: పట్టణంలోని మొలచింతలపల్లి, భ్రమరాంబకాలనీ, కుడికిళ్లలో పదేళ్ల క్రితం ప్రజల సౌకర్యార్థం ఐటీడీఏ నిధుల నుంచి నిర్మించిన భవనాలు నిరుపయోగంగా మారాయి. ఆ భవనాలను నేటికి ప్రారంభించకపోవడంతోపాటు సిబ్బందిని నియమించక శిథిలావస్థకు చేరాయి. రూ.లక్షలు వెచ్చించి భవనాలు నిర్మించారు కానీ అవి ప్రజలకు అందుబాటులోకి తేకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఐటీడీఏ అధికారులు, విద్యాశాఖాధికారులు స్పందించి ఆశ్రమ పాఠశాల, ఆరోగ్య ఉప కేంద్రాలను అందుబాటులోకి తెచ్చి సహకారిగా ఉండాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా.. ఆశ్రమ పాఠశాల

మొలచింతలపల్లి సమీపంలో కొన్నేళ్ల క్రితం చెంచుల పిల్లల విద్యావ్యాప్తి కోసం ఐటీడీఏ నిధుల నుంచి గిరిజన ఆశ్రమ పాఠశాల భవనాన్ని నిర్మాణం చేశారు. నేటికి అది ప్రారంభానికి నోచుకోకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. భవనాలు నిర్మించి ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారేగానీ ఎలాంటి ఫలితంలేదని ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.

నిరాధరణకు గురైన ఉపకేంద్రం భవనాలు

భ్రమరాంబకాలనీలో నిర్మాణం చేసిన ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనం పూర్తిగా నిరుపయోగంగా మారింది. భవన నిర్మాణం చేసి ఏళ్లు గడుస్తున్నా.. ఎలాంటి స్టాఫ్, పరికరాలను ఏర్పాటు చేయలేదు. ఆ ప్రాంతంలో ఉన్న చెంచుల ఆరోగ్యం నిమిత్తం ఆనాటి ప్రభుత్వం ఐటీడీఏ నిధులతో భవనం నిర్మించినా ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో భవనాన్ని ప్రారంభించి చెంచు ప్రజలకు వైద్యం అందజేయాలని కోరుతున్నారు. మండలంలోని కుడికిళ్లలో ఏర్పాటు చేసిన ఆరోగ్య ఉపకేంద్రం కూడా నిరాదరణకు గురై నిరుపయోగంగా ఉంది.



మొలచింతలపల్లిలో నిర్మించిన గిరిజన ఆశ్రమ పాఠశాల

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే..



ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభానికి నోచుకోవడం లేదు. ఎన్నోసార్లు ఐటీడీఏ అధికారులకు విన్నవించాం. ఆరోగ్య ఉపకేంద్రం ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు స్టాఫ్‌ను ఏర్పాటు చేయాలని కోరినా ఫలితంలేదు.

– వెంకటస్వామి, మొలచింతలపల్లి మాజీ సర్పంచ్

ప్రజాధనం దుర్వినియోగం



చెంచుల ఆరోగ్యం, చదువు నిమిత్తం ఏర్పాటు చేసిన భవనాలు నిరుపయోగంగా ఉండి శిథిలావస్థకు చేరాయి. ప్రజాధనాన్ని అధికారులే దుర్వినియోగం చేస్తున్నారు. రూ. లక్షలు వెచ్చించి కాంట్రాక్టర్ల జేబులు నింపారు తప్పా.. ప్రజలకు అందుబాటులోకి తేలేదు.

– ఈశ్వర్, సీపీఎం మండల కార్యదర్శి

న్యూస్ బాక్స్

తహసీల్ కార్యాలయం వెలవెల



నిర్మానుష్యంగా కార్యాలయం

పెద్దకొత్తపల్లి: రెవెన్యూ కార్యాలయం మూడు నెలల నుంచి అధికారులు, ప్రజలు లేకపోవడం వల్ల వెలవెలబోతుంది. గతంలో ప్రతినిత్యం వందలాది మంది రైతులు, విద్యార్థులు కార్యాలయానికి పనుల కోసం వచ్చేవారు. రెవెన్యూ అధికారులు భూ రికార్డుల ప్రక్షాళనలో పాల్గొనడంతో కార్యాలయానికి రావడం మానేశారు. భూరికార్డుల సర్వే పూర్తయినా అధికారులు నాగర్‌కర్నూల్ ఆర్డీఓ కార్యాలయంలో ఉంటూ భూ రికార్డులను ఆన్‌లైన్లో నమోదు చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో మహబూబ్‌సాబ్ గంధోత్సవం



గంధాన్ని ఊరేగిస్తున్న ముస్లింలు

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని మహబూబ్ సాబ్ దర్గా వద్ద గురువారం గంధోత్సవాన్ని ముస్లింలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మజీద్ నుంచి గంధాన్ని గ్రామంలో ఊరేగింపు నిర్వహించి దర్గా వద్దకు తీసుకొచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం గ్రామస్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బాలపీరు, యూసుఫ్, ఫయాజ్, జాంగీర్, రఫి, మహమూద్, సుల్తాన్, ఖాదర్‌పాష, షఫి పాల్గొన్నారు.

విద్యావలంటీర్‌ను నియమించాలని వినతి

పెద్దకొత్తపల్లి: మండలంలోని బాచారం ప్రాథమిక పాఠశాలలో కొత్త విద్యావలంటీర్‌ను నియమించాలని ఎస్‌ఎంసీ చైర్మన్ చంద్రశేఖర్‌నాయక్ గురువారం ఎంఈఓ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. పాఠశాలలో 40మంది విద్యార్థులు ఉన్నారని, ఒకే ఉపాధ్యాయుడు ఉండటం వల్ల విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించేందుకు ఇబ్బందులు కలుగుతున్నాయని, ఒక విద్యా వలంటీర్‌పోస్టును మంజూరు చేయాలని కోరారు.

మతోన్మాదుల ఆగడాలపై ఉద్యమం

– ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు కేతూరి ధర్మతేజ

కొల్లాపూర్: దేశవ్యాప్తంగా పెచ్చుమీరుతున్న మతోన్మాదుల ఆగడాలపై పోరాటాలు కొనసాగిస్తామని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు కేతూరి ధర్మతేజ వెల్లడించారు. గురువారం ఆయన కొల్లాపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. ఏఐఎస్‌ఎఫ్ జాతీయ సమావేశాలు ఈ నెల 6,7 తేదీలలో వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వరంగల్ సమావేశాలకు విద్యార్థులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని, విద్యారంగ అభివృద్ధి, దానికోసం విద్యార్థి సంఘాలు చేపట్టాల్సిన ఉద్యమాల గురించి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఏఐఎస్‌ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి సతీష్‌కుమార్, నాయకులు జగదీష్, మహేష్, నరేష్, కిరణ్, రాముడు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేతూరి ధర్మతేజ

రామాపురంలో పీజీ విద్యార్థుల స్వచ్ఛభారత్



స్వచ్ఛభారత్‌లో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

కొల్లాపూర్: మండలంలోని రామాపురంలో ప్రభుత్వ పీజీ కళాశాల ఏర్పాటు చేసిన ఎన్‌ఎస్‌ఎస్ క్యాంపు రెండోరోజు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించింది. క్యాంపులోని విద్యార్థులు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని రహదారులను ఊడ్చి, శుభ్రం చేశారు. కార్యక్రమాన్ని సర్పంచ్ బి.బాలరాజు లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులు రహదారులను ఊడ్చి, చెత్తాచెదారాన్ని తగులబెట్టారు. ప్రభుత్వ పాఠశాల పరిసర ప్రాంగణాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాల్సిన పారిశుధ్య అంశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఎన్‌ఎస్‌ఎస్ కో–ఆర్డినేటర్, వెంకటేషం, అధ్యాపకులు దేవరాజ్, హెచ్‌ఎం శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

హైలెవల్ బ్రిడ్జిని నిర్మించాలి



కొల్లాపూర్‌రూరల్: నార్లాపూర్, ముకిడిగుండం, మొలచింతలపల్లి ప్రధాన రహదారిలో పెద్దవాగుపై హైలెవల్ బ్రిడ్జిని నిర్మించాలి. ఏళ్లు గడుస్తున్నా బ్రిడ్జి నిర్మాణం కలగానే మారింది. ఏటా వర్షాకాలంలో వాగు ఉద్ధృతంగా పారడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం.

– రాజేందర్, ముకిడిగుండం

రోడ్డు ఏర్పాటు చేయాలి



మొలచింతలపల్లికి ప్రత్యామ్నాయ రోడ్డును ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం ఉన్న రోడ్డు నార్లాపూర్ రిజర్వాయర్‌లో మునిగిపోతుంది. రోడ్డులేక ఇబ్బందులు పడుతున్నాం. ప్రాజెక్టు అధికారులు ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మిస్తామని చెప్పి నేటి వరకు వేయలేదు. వెంటనే రోడ్డు నిర్మించాలి.

– వెంకటస్వామి, మొలచింతలపల్లి

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సాక్షి
నాగర్‌కర్నూల్
శుక్రవారం | జనవరి | 5 | 2018
మన కొల్లాపూర్
12

వెండితెర



కొల్లాపూర్‌లో
వెంకటేశ్వర: ఎంసీఏ
సత్యసాయి: 2 కంట్రీస్

మంద కృష్ణను అరెస్టు చేయడం సరికాదు

కొల్లాపూర్: ఎస్సీ వర్గీకరణ ఉద్యమ నాయకుడు మందకృష్ణ మాదిగను అరెస్టు చేయడం సరికాదని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు నాగులపల్లి లక్ష్మయ్య అన్నారు. గురువారం కొల్లాపూర్‌లో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడారు. ఆయనను బేషరతుగా విడుదల చేయాలన్నారు. లేనిపక్షంలో ప్రజాఆందోళనలను ఉద్ధృతం చేస్తామన్నారు. ప్రభుత్వం కుట్రపూరితంగానే మందకృష్ణకు బెయిల్ రాకుండా చూస్తోందన్నారు. పరమేష్‌మాదిగ, ఏదుల రాముడు, రామకృష్ణ, దేవేందర్, బుడగ జంగాల నాయకులు కృష్ణయ్య పాల్గొన్నారు.

విద్యాప్రేరణ సదస్సు ఏర్పాట్ల పరిశీలన



ఉపాధ్యాయులతో చర్చిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు



సమావేశమైన ఉపాధ్యాయులు

కొల్లాపూర్: నియోజకవర్గంలోని పది, ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు శుక్రవారం పట్టణంలోని రాజాబంగ్లా ఎదుట మంత్రి జూపల్లి సహకారంతో విద్యాప్రేరణ సదస్సు నిర్వహించనున్నారు. సదస్సు ఏర్పాట్లను గురువారం మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు, స్థానిక టీఆర్‌ఎస్ నాయకులు పర్యవేక్షించారు. అనంతరం సదస్సు నిర్వహణ అంశాల గురించి మంత్రి కేఎల్‌ఐ అతిథిగృహంలో ప్రభుత్వ ఉపాధ్యాయులతో చర్చించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు మంత్రి తేనీటి విందు ఏర్పాటు చేశారు. అంతకుముందు మొలచింతలపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన టీఆర్‌ఎస్ కార్యకర్త సత్యనారాయణ(32) కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని, అతని పిల్లల చదువులకు తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. అక్కడినుంచి కొల్లాపూర్ వచ్చాక మంత్రి ఓ భూవివాదానికి సంబంధించిన కేసులో కోర్టుకు హాజరయ్యారు. ఈ విషయాన్ని గోప్యంగా ఉంచారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో మంత్రివెంట పలువురు నాయకులు ఉన్నారు.

విద్యా సదస్సును జయప్రదం చేయండి

పెంట్లవెల్లి: కొల్లాపూర్‌లో శుక్రవారం నిర్వహించే విద్యాప్రేరణ సదస్సును మండలంలోని పాఠశాలల హెచ్‌ఎంలు పదో తరగతి విద్యార్థులు పెద్దఎత్తున హాజరయ్యేలా కృషిచేయాలని ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో ఈ సదస్సును ఘనంగా నిర్వహించాలని, అన్ని పాఠశాలల హెచ్‌ఎంలు విద్యార్థులను పంపాలని ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసచారి, తిరుపతిరెడ్డి, శ్రీరాంనాయక్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నీ పోస్టర్లు ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

కొల్లాపూర్: నియోజకవర్గంలో దివంగతులైన బీజేపీ నాయకులు జాం మద్దిలేటి, బాదం శ్రీనివాస్, కేతూరి ఆంజనేయులు స్మారకార్థం స్వామి వివేకానంద సేవాసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నీ పోస్టర్లను గురువారం విడుదల చేశారు. సంస్థ గౌరవ అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శేఖర్‌గౌడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 9నుంచి కొల్లాపూర్‌లోని మినీస్టేడియంలో ప్రారంభమయ్యే పోటీలలో పాల్గొనే జట్లు తమ పేర్లను ముందస్తుగా నమోదు చేసుకోవాలని సూచించారు. పెద్దయ్య, రమేష్, సోమన్‌గౌడ్, వెంకటేశ్వర్లు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

కోదండరాంకు వినతుల వెల్లువ

కొల్లాపూర్‌రూరల్: సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మహనీయుల స్ఫూర్తి సభకు వచ్చిన పొలిటికల్ జేఏసీ కన్వీనర్ కోదంరాంకు వివిధ కుల, ప్రజా సంఘాల నాయకులు వినతిపత్రాలు సమర్పించారు. దండోరా నాయకులు వర్గీకరణకు మద్దతు తెలపాలని, శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితులు ఉద్యోగాలు, పునరావాసం కల్పించాలని, తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాల నియామకాలు త్వరగా చేయడం లేదని నిరుద్యోగ యువత వినతిపత్రాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఆయా ప్రజా సంఘాల నాయకులు, నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొన్నారు.



కోదండరాంకు వినతిపత్రం ఇస్తున్న శ్రీశైలం నిర్వాసితులు

ఘనంగా ప్రపంచ అంధుల దినోత్సవం



అంధులను సత్కరిస్తున్న రంగినేని జగదీశ్వరుడు

కొల్లాపూర్: లూయిస్ బ్రెయిలీ 209వ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీవాణి విద్యానిలయంలో గురువారం ప్రపంచ అంధుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలువురు అంధులకు ఇందిరాగాంధీ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు రంగినేని జగదీశ్వరుడు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ.. అంధుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు వివరించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో అంధులకు 10శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. అంధులకు నెలకు రూ.5వేల పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కిషన్‌నాయక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి కాళహస్తి రంగదాసు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాటం జంబులయ్య, న్యాయవాది మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

టీ-మాస్‌ను ముందుకు తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న నంద్యాల నర్సింహారెడ్డి

కొల్లాపూర్‌రూరల్: తెలంగాణలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీ-మాస్‌ను బలపర్చి ముందుకు తీసుకెళ్లాలని టీమాస్ స్టీరింగ్ కమిటీ సభ్యులు నంద్యాల నర్సింహారెడ్డి సామాజికవాదులకు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జులై 7, 2017న సామాజిక తరగతులకు న్యాయం జరగాలని టీ-మాస్ ఫోరం ఆవిర్భవించిందన్నారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు, అంటరానితనం, సమాన పనికి సమాన వేతనం, విద్య, వైద్యం ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని, సబ్‌ప్లాన్ నిధులను సక్రమంగా అమలు చేయాలని, సామాజిక రుగ్మతలను పారద్రోలాలని టీ-మాస్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని కులసంఘాలతో కలిసి గ్రామ గ్రామాన ఈ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జనవరి 26వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలను సందర్శిస్తామన్నారు. ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని, ప్రజలకు సమాన న్యాయం చేసేందుకే టీమాస్‌ను ఏర్పాటు చేశామన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు, మండల కార్యదర్శి ఈశ్వర్ ఉన్నారు.

ఆర్‌ఎస్‌ఎస్ గుండాలను అరెస్ట్ చేయాలి

కొల్లాపూర్‌రూరల్: భీం కోరేగాన్ స్థూపం వద్ద దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి దళితులపై దాడిచేసిన ఆర్‌ఎస్‌ఎస్ గుండాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో మాల మహానాడు నాయకులు కుర్మయ్య, సిద్ధయ్య, రమేష్, చెన్నయ్య, నర్సింహ, మురళి, తదితరులు పాల్గొన్నారు.

సాయినాథుడికి పూజలు

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని గురువారం సాయిబాబా మందిరంలో సాయినాథునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం కావడంతో మహిళలు ఉదయమే తల స్నానాలు చేసి మందిరానికి తరలి వచ్చారు. ఉదయం నుంచే సాయినాథుని వద్ద పూజా కార్యక్రమాలు చేశారు. మధ్యాహ్నం హారతికి కూడా హాజరయ్యారు.

Zone Guide

7న మంచాలకట్టలో వైద్య శిబిరం

పెంట్లవెల్లి: మండల పరిధిలోని మంచాలకట్టలో 7వ తేదీన వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ రాజేందర్, వైద్య బృందం తెలిపారు. గ్రామంలో బీపీ, రక్త, మూత్ర పరీక్షలు, ఇతరత్రా వ్యాధులకు టెస్టులు నిర్వహిస్తారని, ఎలాంటి రోగాలున్నా వైద్యం నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తామని తెలిపారు. మాధవస్వామినగర్, ఎంగంపల్లి తదితర గ్రామాల ప్రజలు మంచాలకట్టకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సర్పంచ్ ఉస్సేన్ తెలిపారు.

టీ-మాలమహానాడు పట్టణ అధ్యక్షుడిగా కేశవులు



నియామాక పత్రం అందిస్తున్న శేఖర్

కొల్లాపూర్: తెలంగాణ మాలమహానాడు పట్టణ అధ్యక్షుడిగా రిటైర్డ్ ఉద్యోగి దువ్వాసి కేశవులు నియమితులయ్యారు. గురువారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో తెలంగాణ మాలమహానాడు నాయకులు సమావేశం అయ్యారు. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు కలమంద శేఖర్ హాజరయ్యారు. ఆయన సమక్షంలో పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా దొడ్డి వీరస్వామితోపాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కలమంద శేఖర్ మాట్లాడుతూ.. వర్గీకరణ జరిగితే మాలలు అన్నిరకాలు నష్టపోతారన్నారు. మాలల సంక్షేమంకోసం తమ సంఘం ఆధ్వర్యంలో కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు అర్జున్, రాంచందర్, జైపాల్, చిన్నగోవింద తదితరులు పాల్గొన్నారు.

సింగోటం యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడిగా శివ

కొల్లాపూర్: మండలంలోని సింగోటంలో గురువారం యూత్‌కాంగ్రెస్ నూతన కమిటీని మండల అధ్యక్షుడు స్వామి సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎల్లూరి శివనాయుడు, ప్రధాన కార్యదర్శిగా మూర్తి, ఉపాధ్యక్షులుగా బాలుయాదవ్‌తోపాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. యువజన సమస్యలపై యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. రాఘవేంద్ర, ఆంజనేయులు పాల్గొన్నారు.

డివిజన్ స్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నీ

కొల్లాపూర్‌రూరల్: మాచినేపల్లిలో స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో డివిజన్‌స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శివశంకర్‌గౌడ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 7న మ్యాచ్‌లు ప్రారంభం అవుతాయన్నారు. ఎంట్రీ ఫీజు రూ.800 ఉందన్నారు. మొదటి బహుమతి రూ.10వేలు, ద్వితీయ రూ.5వేలుగా నిర్ణయించామని, ఈనెల 6వరకు తమ జట్లపేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9640449501, 7997144348 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ముక్కు మూసుకోవాల్సిందే..



అపరిశుభ్రంగా ఆస్పత్రి ప్రధాన ద్వారం

కల్వకుర్తి టౌన్: స్థానిక ప్రభుత్వ వైద్యశాల ప్రధాన ద్వారం ఎదుట అపరిశుభ్రంగా ఉండడంతో దుర్వాసన వెదజల్లుతోంది. ఆస్పత్రికి వచ్చే రోగులు పలు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పరిసరాలు పరిశుభ్రం చేయించాలని రోగులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్ : 9440032423

దగ్గర పడింది!

- చివరి దశలో భూరికార్డుల ప్రక్షాళన
- డివిజన్‌లో 94.74శాతం పూర్తి
- ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేస్తున్న సిబ్బంది

కల్వకుర్తి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూరికార్డు ప్రక్షాళన చివరి దశకు చేరింది. కల్వకుర్తి రెవెన్యూ డివిజన్‌లోని 73 గ్రామాల్లో రెవెన్యూ బృందాలు పర్యటించి భూరికార్డులు పరిశీలించారు. ఇక కంప్యూటర్‌లో ల్యాండ్ రికార్డింగ్ అప్‌డేటింగ్ ప్రోగ్రాం (ఎల్‌ఆర్‌యూపీ) చేయడంలో నిమగ్నమయ్యారు. మ్యానువల్ పహణీలు సైతం రాస్తున్నారు. ఇప్పటికీ 17 గ్రామాల్లో పూర్తి చేశారు. ఇంకా పది గ్రామాల్లో కొనసాగుతుంది. వివాదాల్లో ఉన్న సర్వే నంబర్ల వివరాలను పక్కన పెట్టారు. 1,85,442 సర్వే నంబర్లను పరిశీలించి 1,45,154 సర్వే నంబర్లు క్లియర్ చేశారు. వీటిలో ఉన్న 2,13,524 ఎకరాల భూమి ప్రక్షాళన పూర్తి చేశారు.



ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేస్తున్న సిబ్బంది

కల్వకుర్తి రెవెన్యూ డివిజన్‌లో...

ప్రభుత్వం తప్పుల తడకగా ఉన్న భూరికార్డులు ప్రక్షాళన చేయాలని భావించి గతేడాది అక్టోబరు నుంచి చేపట్టింది. రెవెన్యూ సిబ్బందిని బృందాలుగా విభజించి ఒక్కో గ్రామంలో 10రోజుల పాటు చేపట్టారు. డిసెంబర్ 15 గడువు విధించినా సిబ్బంది కొరత, రికార్డుల్లో ఉన్న తప్పులు, సర్వే నంబర్లలోని వివాదాలతో ఆలస్యమవుతూ వస్తుంది. ఇప్పటి వరకు డివిజన్‌లో 73 గ్రామాల్లో పరిశీలన పూర్తి అయ్యింది. ఇప్పటివరకు 1,85,442 సర్వే నంబర్లను పరిశీలించి, వాటిలో 1,45,154 సర్వే నంబర్లను క్లియర్ చేసి 96.64 శాతం పూర్తిచేశారు. 34,049 సర్వే నంబర్లు సరిగా లేవని క్లియర్ చేయలేదు. ఇక డివిజన్‌లో 2,66,583 ఎకరాల భూమి ఉండగా పరిశీలనలో 2,13,524 ఎకరాలు సక్రమంగా ఉన్నాయని గుర్తించారు. 78,111 ఖాతాలుండగా వాటిలో 91.16 ఖాతాలను పూ ర్తిచేశారు. ఇంకా 7640 ఖాతాలను క్లియర్ చేయాల్సి ఉంది. ఇప్పటివరకు ఐదు మండలాల్లో 94.74శాతం పూర్తి చేశారు.

దాదాపు పూర్తి చేశాం..



భూరికార్డుల ప్రక్షాళన పకడ్బందీగా పూర్తి చేశాం. కంప్యూటర్‌లో నమోదు చేయడంతోపాటు మ్యానువల్ పహణీలు రాస్తున్నారు. ప్రభుత్వం కొత్తగా ఇచ్చే పాస్ పుస్తకాలను సిద్ధం చేస్తున్నాం. కొన్ని వివాదాల్లో ఉన్న భూములు, సర్వే నంబర్లు మినహా మిగతా అన్నింటిని పరిశీలించి చేసి పూర్తిచేశాం.

– రాజేష్‌కుమార్, ఆర్డీఓ, కల్వకుర్తి

న్యూస్ బాక్స్

వాసవీక్లబ్ జోన్ చైర్మన్ల నియామకం

కల్వకుర్తి రూరల్: కల్వకుర్తి పరిధిలోని వివిధ క్లబ్‌లకు జోన్ చైర్మన్లుగా 2018ఏడాదికి కల్మిచర్ల గోపాల్, కల్మిచర్ల స్వాతిని నియమించారు. బుధవారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో వాసవీక్లబ్ గవర్నర్ ఎర్రమల్ల శ్రావణ్ వీరికి నియమాకపత్రం అందజేశారు. క్లబ్ అంతర్జాతీయ క్లబ్ అధ్యక్షుడు వాసుదేవరావు ఆధ్వర్యంలో 2018లో వినూత్న కార్యక్రమాలు చేపట్టి సామాజిక సేవల్లో తమ వంతు పాత్ర పోషిస్తామని జోన్ చైర్మన్లు గోపాల్, స్వాతి తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జూలూరి రమేశ్‌బాబు, రీజియన్ చైర్మన్ కల్మిచర్ల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



నియామకపత్రం అందుకుంటున్న గోపాల్

ఘనంగా మాలధారుల ఇరుముడి పూజ

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో గురువారం మాలధారులు ఇరుముడి ధారణ నిర్వహించారు. అంతకు ముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ చైర్మన్ విజితారెడ్డి హాజరై పూజలు చేశారు. మార్కెట్ డైరెక్టర్ సంబు సుధాకర్ అయ్యప్ప మాలధారులకు, భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు బృంగి శ్రీనివాసులు, దొంతు పాండు, బృంగి ప్రవీణ్, ఆంజనేయులు, రవి, రాజేశ్, ఎంవీఎస్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



ఇరుమడి ధారణ చేస్తున్న మాలధారులు

ఎమ్మెల్సీ సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరిక

వెల్దండ: మండలంలోని రాచూర్‌తండా, తిమ్మినోనిపల్లికి చెందిన కాంగ్రెస్, టీడీపీ నాయకులు గురువారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమలో ఎంపీపీ రాజశేఖర్, మాజీ వైస్‌ఎంపీపీలు అజాక్, సాంబయ్యగౌడ్, రాంరెడ్డి, నాయకులు హరికిషన్, పార్టీలో చేరిన నాయకులు వెంకటేష్, రాములు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.



టీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులతో ఎమ్మెల్సీ

భూనిర్వాసితులకు న్యాయం చేయాలి

వెల్దండ: భూములు కొల్పోతున్న రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ఈనెల 5న కల్వకుర్తి ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆచారి మిత్ర మండలి జిల్లా అధ్యక్షుడు మట్ట పరమేశ్వర్‌గౌడ్ తెలిపారు. గురువారం వెల్దండ బీజేపీ కార్యాలయంలో ధర్నా వాల్‌పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అజిలాపూర్, గోకారం, ఎర్రవల్లి, బైరాపూర్, శేరిఅప్పారెడ్డి గ్రామాల్లో రైతులు భూములు కొల్పోతున్నారని తెలిపారు. ఎర్రవల్లి గ్రామాన్ని ఖాళీచేయించడంతో గ్రామస్తులు, రైతులు అందోళన చెందుతున్నట్లు తెలిపారు. బీజేపీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆచారి ఆధ్వర్యంలో నిర్వమించినే ఈ కార్యక్రమానికి రైతులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. బీజేపీ నాయకులు తాటికొండ కృష్ణారెడ్డి, జనార్దన్, శ్రీధర్, వెంకటయ్య, మహేష్, ఆనంద్ పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

తహసీల్దార్‌ను నియమించాలి

చారకొండ: చారకొండ మండలానికి తహసీల్దార్‌ను నియమించాలని సీపీఐ మండల కార్యదర్శి అశోక్‌గౌడ్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల పదవీవిరమణ పొందిన నర్సయ్య స్థానంలో వెల్దండ తహసీల్దార్ సైదులు ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ తహసీల్దార్ వెల్దండకే పరిమితం కావడంతో విద్యార్థులు కుల, ఆదాయ, జనన, స్థానిక ధ్రువీకరణ పత్రాల కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. సమావేశంలో నాయకులు నర్సింహ, సురేష్, శ్రావణ్‌కుమార్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

వీధి దీపాలు ఏర్పాటు చేయాలి



కల్వకుర్తి టౌన్: పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలి. రాత్రి సమయంలో బయటికి వెళ్లడానికి కాలనీవాసులు భయపడుతున్నారు. సంబంధిత అధికారులు, నగరపంచాయతీ పాలకులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

– సునిల్‌గౌడ్, సుభాష్‌నగర్, కల్వకుర్తి

స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలి



కల్వకుర్తి టౌన్: పాలమూరు – కల్వకుర్తి ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలి. వాహనదారులు వేగంగా వెళుతుండడంతో రోడ్డు దాటడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.

– అమృత, కల్వకుర్తి

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సాక్షి
నాగర్‌కర్నూల్
శుక్రవారం | జనవరి | 5 | 2018
మన కల్వకుర్తి
12



వెండితెర



కల్వకుర్తిలో..
పార్థసారధి : ఆక్సిజన్
అశోక : ఇంద్రసేన
నేషనల్ : జవాన్

తేలిపోతున్న నాణ్యత

- బ్రిడ్జి నిర్మాణ పనుల్లో నాణ్యతకు తిలోదకాలు
- మూడు నెలలకే బయటికొచ్చిన సీకులు
- కొరవడిన పర్యవేక్షణ



కల్వకుర్తి - పంజుగుల బ్రిడ్జిపై తేలిన సీకులు



బ్రిడ్జిపై ఏర్పడిన గోతి

కల్వకుర్తి రూరల్: మన్నికగా ఉండాల్సిన నిర్మాణాలు అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల లాభాపేక్ష వెరసి అనతికాలంలోనే నాణ్యతకు తూట్లు పడుతుంది. ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన బ్రిడ్జితో నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలు ఇవ్వడంతో సీకులు తేలి, అధికారులను వెక్కిరిస్తున్నాయి. కల్వకుర్తి – పంజుగుల మార్గంలో కేఎల్‌ఐ కాల్వ తవ్వారు. ఇక్కడ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టి మూడు నెలలు కాకముందే నాణ్యత తేలిపోయింది. బ్రిడ్జిపై సీకులు తేలియాడుతూ ద్విచక్ర వాహనదారులకు, పాదచారులకు సమస్యగా మారింది. ప్రధాన రహదారి కావడంతో బస్సులు, ఆటోలు, ఇతర ప్రైవేట్ వాహనాలు, లారీలు వెళ్తుంటాయి. బ్రిడ్జికి ఆనుకొని రోడ్డు వరకు వేసిన సిమెంట్ లేచిపోయి గోతి ఏర్పడింది. గోతి ఏర్పడటంతో ద్విచక్రవాహనాలకు రాత్రి వేళలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మూడు రోజుల క్రితం గోతిలో పడి అల్లాజీ (25) మృతి చెందిన సంఘటన విదితమే. ఇప్పటికైనా అధికారులు నాణ్యతపై దృష్టి పెట్టకపోతే కాల్వలపై ఉన్న బ్రిడ్జిలు సమస్యగా మారక తప్పదని పలువురు పేర్కొంటున్నారు.

మరమ్మతు చేయిస్తాం

బ్రిడ్జి నిర్మాణ పనుల సమయంలో క్యూరింగ్ సమయాన్ని అవసరాల రీత్యా రెండు మూడు రోజులు తగ్గించడంతో సీకులు తేలాయి. రోడ్డు దెబ్బతింది. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. త్వరలో మరమ్మతులు చేయిస్తాం.

– ఇషేకార్, ఏఈ, ఇరిగేషన్ శాఖ, కల్వకుర్తి

Zone Guide

నేడు టీఆర్‌ఎస్ విస్తృతస్థాయి సమావేశం

ఊర్కొండ: ఉమ్మడి మిడ్జిల్ మండలంలో శుక్రవారం టీఆర్‌ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం, వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్టు వద్ద ఉన్న ఆవరణలో నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు గిరినాయక్, నాయకులు జనార్దన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలు, నాయకులు భారీగా తరలిరావాలని కోరారు.

7న 'చలో హైదరాబాద్'

కల్వకుర్తి రూరల్: రజకులను ఎస్సీలుగా గుర్తించాలని రజక సంఘం నాయకురాలు శ్రీలక్ష్మి చేపట్టిన మహా పాదయాత్ర ఈనెల 7న హైదరాబాద్‌లో ముగియనుందని రజక సంఘం నాయకులు శ్రీనివాసులు, దుర్గాప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గంతోపాటు జిల్లాలోని రజకులు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు. హక్కుల సాధన కోసం ఏకమయ్యేందుకు హైదరాబాద్‌కు తరలివచ్చి సమావేశం విజయవంతం చేయాలని కోరారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

వెల్దండ: మండలంలోని కొట్ర గ్రామానికి చెందిన నిరటి ముత్యాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం టీఆర్‌ఎస్ నాయకుడు గోలి శ్రీనివాస్‌రెడ్డి ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని తెలిపారు. అనంతరం ముత్యాలు భార్య లక్ష్మమ్మకు రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో యువసేన నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, శుభాష్, రూపం వెంకట్‌రెడ్డి, రాజు, కరాటే మాస్టర్ కుమార్ పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

వెల్దండ: స్థానిక ఎమ్మార్సీలో గురువారం యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఆంజనేయులు, వెంకటస్వామి, రాంచందర్, నాగయ్య, శ్రీనివాసులు, అంజయ్య, ఎలేషా, వెంకటయ్య, జంగయ్య, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఊర్కొండ: స్థానిక ఎమ్మార్సీలో గురువారం యూటీఎఫ్ క్యాలెండర్‌ను తహసీల్దార్ రాంరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు అంజయ్య, వెంకటేష్‌గౌడ్, రాములు, ఏఎస్‌ఐ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

వంగూరు: అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉం డాలని హెల్త్ సూపర్‌వైజర్లు స్వర్ణలత, విజయలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. డెంగీ, మలేరియా వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మేషక్ పాల్గొన్నారు.

మద్యంప్రియుడి వీరంగం

కల్వకుర్తి టౌన్: ఓ మద్యం ప్రియుడు గురువారం పట్టణంలో వీరంగం సృష్టించాడు. మద్యం మత్తులో రోడ్డుపైనే నిద్రపోయాడు. దాంతో కొద్దిసేపు వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడి నుంచి పంపారు.

కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్‌గా హరీష్‌రెడ్డి



వంగూరు: వంగూరు మండలంలో కాంగ్రెస్‌పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీకి వర్కింగ్ ప్రసిడెంట్, మీడియా ఇన్‌చార్జులను నియమించారు. ఇందుకు సంబంధించి గురువారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మండల కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్‌గా మాచినోనిపల్లికి చెందిన హరీష్‌రెడ్డి, మీడియా ఇన్‌చార్జ్‌గా జైపాల్‌రెడ్డిని ఎంపిక చేసినట్లు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రకటించారు.

'రాహుల్ నాయకత్వంలో అధికారం కాంగ్రెస్‌దే'



మాట్లాడుతున్న డాక్టర్ వంశీకృష్ణ

వంగూరు/చారకొండ: రాహుల్‌గాంధీ నాయకత్వంలో కేంద్ర, రాష్ట్రాల్లో కాంగ్రెస్‌పార్టీ ఘన విజయం సాధిస్తుందని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. వంగూరు, చారకొండలో గురువారం వేర్వేరుగా జరిగిన ఎల్‌డీ ఎమ్మార్సీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ స్వీయపర్యవేక్షణలో కొనసాగుతున్న ఎల్‌డీ ఎమ్మార్సీ, శక్తి యాప్‌లను కార్యకర్తలకు వివరించేందుకు సమావేశం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఏఐసీసీ, పీసీసీలలో తీసుకునే నిర్ణయాలు తదితర అంశాలకు సంబంధించి శక్తి యాప్‌లో ఉంటాయని దీనిద్వారా పార్టీ నిర్ణయాలను కార్యకర్తలకు చేరవేయడానికి అవకాశం ఉంటుందన్నారు. సమావేశంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

'హరితహారం' మొక్కలు సంరక్షించాలి

వెల్దండ: హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను ఉపాధి హామీ సిబ్బంది సంరక్షించాలని ఏపీడీ గోవింద్‌రాజ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని రాచూర్‌లో హరితహారం మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో నాటిన మొక్కల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మయ్య, టీఏ లక్ష్మారెడ్డి, ఫీల్డ్‌అసిస్టెంట్ క్రాంతికుమార్, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రాచూర్‌లో మొక్కలు పరిశీలిస్తున్న ఏపీడీ గోవింద్‌రాజ్

'వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం'



టార్పాలిన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్

చారకొండ: టీఆర్‌ఎస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని సర్పంచ్ శిల్పాదేవీలాల్ అన్నారు. గురువారం వ్యవసాయ కార్యాలయం ఆవరణలో రైతులకు టార్పాలిన్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 50శాతం సబ్సిడీపై ఈ కవర్లు ప్రభుత్వం మంజూరు చేసిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఓ చిన్నహుస్సేన్, ఏఈఓ రేణుకా, నాయకులు గజ్జ యాదయ్య, సవారి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

'దేశంలో దళితులను అణిచివేస్తున్నారు'



సమావేశంలో మాట్లాడుతున్న జగన్

కల్వకుర్తి: మత చాంధసవాదులు దళితులపై చేస్తున్న హత్యలు, అత్యాచారాలు గత నాలుగేళ్లుగా మతం పేరుతో ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ చేస్తున్న విధ్వంసాలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్ అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మహారాష్ట్రలో కోరెగాంలో జరిగిన విధ్వంసకాండు ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాములు గౌడ్, పురుషోత్తం, జగదీష్, బంగారయ్య, రాంసింగ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

భూనిర్వాసితులకు న్యాయం చేయాలి

కల్వకుర్తి: వెల్దండ మండలం పూర్వపు గ్రామాలైన గోకారం, అజిలాపూర్, బైరాపూర్, ఎర్రవల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించే డిండి–నార్లాపూర్ కింద రిజర్వాయర్ కోసం భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పెద్దయ్య యాదవ్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిర్వాసితులకు ఎకరాకు రూ.12లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు నిరంజన్, జంగయ్య, తిరుపతయ్య, అర్జున్‌రావు పాల్గొన్నారు.

3కేజీల కణతి తొలగింపు

కల్వకుర్తి టౌన్: మహిళ కడుపులోంచి 3కేజీల కణతి తొలగించారు. గురువారం స్థానిక సీబీఎం ప్రజా వైద్యశాలలో కడ్తాల్‌కు చెందిన సైదమ్మ (26) తీవ్ర కడుపునొప్పితో బాధపడుతూ ఆస్పత్రిలో చేరింది. ఆమె కడుపులో కణతిని గుర్తించి తొలగించినట్లు వైద్యులు వంశీకృష్ణ, చంద్రకాంత్ తెలిపారు.

కల్వకుర్తి ప్రెస్‌క్లబ్ కమిటీ ఎన్నిక

కల్వకుర్తి టౌన్: కల్వకుర్తి మండల ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శీను, ఉపాధ్యక్షుడిగా అనంద్, ప్రధాన కార్యదర్శిగా బాలయ్య, కార్యదర్శులుగా రాజు, పయాజ్, కోశాధికారిగా జాహెద్, సలహాదారులుగా అశోక్, మధు, సాజిత్, ప్రచార కార్యదర్శులుగా శంకర్, రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మాదారంలో అంబేద్కర్ యువజన సంఘం..

ఊర్కొండ: మండలంలోని మాదారంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆంజజనేయులు, ఉపాధ్యక్షుడిగా పరశురాములు, ప్రధాన కార్యదర్శిగా ఎ. రాజుతో పాటు సభ్యులను ఎన్నుకున్నట్లు ఆంజనేయులు తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.



ఎస్‌ఎల్ డీసీ కళాశాల భవనం

ఇక ప్రభుత్వ కళాశాల..

- ఎస్‌ఎల్‌డీసీని స్వాధీనం చేసుకుంటూ జీఓ విడుదల
- శ్రీ చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా పేరు మార్పు
- 33ఏళ్లకు సాకారమైన విద్యార్థుల కల
- ఆస్తుల విలువ రూ.50కోట్ల పైనే
- ఇప్పటివరకు 19వేల మంది పట్టభద్రులు



దివంగత చిట్టెం నర్సిరెడ్డి, కళాశాల వ్యవస్థాపకులు

నారాయణపేట: 33ఏళ్లుగా నారాయణపేట డివిజన్ నిరుపేద విద్యార్థులు కంటున్న కల ఎట్టకేలకు సాకారమైంది. నారాయణపేటలోని సూర్యలక్ష్మి డిగ్రీ కళాశాలను ప్రభుత్వ పరం(ఫిజికల్ టేకోవర్) చేస్తూ జీఓ 1 విడుదలైంది. కళాశాల పేరును మారుస్తూ శ్రీ చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా మారుస్తున్నట్లు ఈ జీఓలో పేర్కొన్నారు. డివిజన్‌లోని 11 మండలాల్లోని నిరుపేద విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దిన ఈ కళాశాల ప్రస్తుతం ప్రభుత్వపరం కావడంతో ఇంకా ఎందరికో మేలు చేకూరనుంది.

1984లో ప్రారంభం

మక్తల్ మాజీ ఎమ్మెల్యే దివంగత చిట్టెం నర్సిరెడ్డి ఈ ప్రాంత నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలన్న లక్ష్యంతో 1984లో సూర్యలక్ష్మి ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా సూర్యలక్ష్మి డిగ్రీ కళాశాల(ఎస్‌ఎల్ డీసీ)ని స్థాపించారు. సూర్యలక్ష్మి కాటన్ మిల్ యాజమాన్యం సహకారంతో భవనాలు నిర్మించారు. తమ పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవాలన్న భావనతో ఇక్కడి రైతులు కూడా అప్పట్లో దాదాపు రూ. 8 లక్షలను విరాళంగా సమకూర్చారు. అలాగే, 10 ఎకరాల స్థలంలో ఎస్‌ఎల్‌డీసీ 33 మంది విద్యార్థులు, బీఏ, బీకాం కోర్సులు, 8 మంది అధ్యాపకులతో ప్రారంభమైంది. ప్రస్తుతం ఇక్కడ 1,100 మంది విద్యార్థులు ఉండగా బీఏ, బీకాంతో పాటు బీకాం కంప్యూటర్స్, ఎంపీసీ, బీజెడ్‌సీ, ఎంపీఎస్, ఎంఎస్‌సీఎస్, ఎంపీసీఎస్ కోర్సులు ఉన్నాయి. కాగా, ఈ కళాశాల ద్వారా ఇప్పటివరకు 19 వేల మందికి పైగా పట్టభద్రులుగా బయటకు వెళ్లగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, వైద్యులు, ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరపడ్డారు. కాగా, ప్రస్తుతం కళాశాలను ప్రభుత్వ పరం చేయడంతో అధ్యాపక, అధ్యాపకేతర ఉద్యోగులుగా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా వేతనాలు అందనుండగా, బదిలీలు కూడా జరుగుతాయి.

జీఓలా జారీ ఇలా

కళాశాలను ప్రభుత్వ పరం చేసుకోవాలని కళాశాల యాజమాన్యం తీర్మానం చేసి కళాశాల ఆస్తులతో పాటు అధ్యాపకులు, బోధనేతర సిబ్బందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి కోరుతూ 1991లోనే నివేదిక సమర్పించారు. అప్పట్లో ప్రభుత్వం ఆర్ట్స్ విభాగంలో బీఏ(ఈపీపీ), బీకాం(జనరల్) కోర్సులతో పాటు 12 మంది అధ్యాపకులు, 16 మంది బోధనేతర సిబ్బందిని ఎయిడెడ్ కళాశాల కింద తీసుకుంటూ జీఓ 173ను విడుదల చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2004లో జీఓ 3ను విడుదల చేయగా, 2009లో జీఓ 143ను విడుదల చేస్తూ జీఓ 3లో ఉన్న అంశాలను అమలు చేయాలని ఆదేశించారు. అలాగే, కళాశాల పేరును మారుస్తూ శ్రీ చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా మార్చారు. అ తర్వాత 8 జనవరి 2010న జీఓ 2ను విడుదల చేస్తూ అన్ ఎయిడెడ్ కోర్సులైన బీఎస్‌సీలో బీజడ్‌సీ, ఎంపీసీ, ఎంపీఎస్ కోర్సులతో పాటు 17 మంది అధ్యాపకులను, కాంట్రాక్ట్ పద్ధతిపై 21 మంది బోధనేతర సిబ్బందిని ఔట్‌సోర్సింగ్ విధానంలో తీసుకోవాలని ఉత్తర్వులో పేర్కొంది. దీంతో వరంగల్ ఆర్‌జేడీ 21 సెప్టెంబర్ 2010న పరిశీలించి నివేదికలను ప్రభుత్వానికి నివేదించారు. ఇది ఇప్పుడు అమలులోకి వచ్చింది.

రూ.50 కోట్లకు పైగా ఆస్తులు

కళాశాల పేరిట రూ.50 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నాయి. దాదాపు రూ.20 కోట్ల విలువైన 461 సర్వే నంబర్‌లోని 8 ఎకరాల భూమి, పస్తుతం ఉన్న ఎస్‌ఎల్‌డీసీ కళాశాల భవనం, ల్యాబ్ పరికరాలు ఉన్నాయి. వీటిని ప్రభుత్వానికి అప్పగించనున్నారు.

ఎస్‌ఎల్‌డీసీ వివరాలు

భూమి	08	ఎకరాలు
తరగతి గదులు	21	
భవనాలు	06	
ఎయిడెడ్ టీచింగ్ పోస్టులు	12	
నాన్ టీచింగ్‌పోస్టులు	16	
అన్‌ఎయిడెడ్ టీచింగ్‌పోస్టులు	17	
నాన్ టీచింగ్‌పోస్టులు	21	

మా నాన్న ఆశయం



మా తండ్రి దివంగత ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు ఏర్పాటు చేసిన ఎస్‌ఎల్‌డీసీని ప్రభుత్వ పరం చేయాలనే లక్ష్యం ఉండేది. 33 ఏళ్లకు మా నాన్న కల నేరవేరింది. గత పదేళ్లుగా ఎస్‌ఎల్‌డీసీని ప్రభుత్వం పరం చేయాలని కృషి చేస్తున్నాం. దీనిని నెరవేర్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. – చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే, మక్తల్

మాట నిలబెట్టుకున్నాం



నారాయణపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక ఉన్నత చదువులు చదువుకునేందుకు నిరుపేద విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు ఇక తీరనున్నాయి. ఎస్‌ఎల్‌డీసీని ప్రభుత్వపరం చేసేందుకు కరస్పాండెంట్, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డితో కలిసి కృషి చేశాం. ఇలా ఏడాదికి విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి జీఓ విడుదల చేసిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నాం. – ఎస్.రాజేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే, నారాయణపేట

విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్



నారాయణపేట డివిజన్‌లో ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకిదే కానుంది. తద్వారా ఈ ప్రాంత నిరుపేద విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని చెప్పొచ్చు. ఇది వరకు కళాశాలలో కాంట్రాక్ట్ పద్ధతిన బోధించిన అధ్యాపకులు, బోధనేతర సిబ్బందికి కూడా ఉద్యోగ భద్రత కలుగుతుంది. ఈ విషయంలో సహకరించిన అందరికీ ధన్యవాదాలు. – సత్యభాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్

బాలికలకు దిక్సూచి

ధన్వాడ: యుక్త వయసు బాలికలలో మనోధైర్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం 'వాయిస్ 4 గర్ల్స్' అనే ఎన్జీవోతో కలిసి పలు కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగా మాహబూబ్‌నగర్ జిల్లాలోని ధన్వాడ, మహబూబ్‌నగర్, అడ్డాకుల, మద్దూరు, నర్వ, హన్వాడలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో 8, 9, 10వ తరగతి విద్యార్థినినుకు సంస్థ ఆధ్వర్యాన తాజాగా పది రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. ప్రతీ పాఠశాలకు తొమ్మిది మంది ట్రెయినీ టీచర్లను కేటాయించి విద్యార్థినులను గ్రూపులుగా విభజించి శిక్షణ ఇప్పించారు. ఏడాది కాలంలో ఈ శిక్షణ మూడు విభాగాల్లో జరుగుతుంది. ఈ మేరకు చివరి దశలో 'సఖి' పేరిట గత నెల 20 నుంచి 30వ తేదీ వరకు జిల్లాలోని ఆరు పాఠశాలల్లో 41 కేజీబీవీ పాఠశాల విద్యార్థినులు 1,559 మందికి శిక్షణ ఇచ్చారు. ధన్వాడ కేజీబీవీలోనే ఊట్కూరు, మక్తల్, మాగనూర్ కేజీబీల విద్యార్థులకు కూడా శిక్షణ జరిగింది. అలాగే, మిగతా చోట్ల కూడా మూడు, నాలుగు కేజీబీవీల విద్యార్థినులకే ఒకే శిక్షణ పూర్తి చేశారు.

- యుక్త వయస్సులో ప్రపంచ మార్పులపై శిక్షణ
- వాయిస్ 4 గర్ల్స్ సంస్థతో కలిసి ప్రభుత్వ ప్రయత్నం
- నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే కాదు ఆదర్శంగా నిలిచేలా అవగాహన



ధన్వాడ కస్తూర్బాలో విద్యార్థినులకు శిక్షణ ఇస్తున్న సంస్థ ప్రతినిధి

నా పేరు సుజాత నేను మక్తల్ కస్తూర్బాలో 10వ తరగతి చదువుతున్నా.. మా అమ్మానాన్న నాకు పెళ్లి చేసేందుకు సంబంధం మాట్లాడారు.. దీంతో నేను వాయిస్ 4 గర్ల్స్ సంస్థ బాధ్యులు పరిచయ్, దిశా, సఖిలో నేర్పించిన అంశాలను గుర్తుకుతెచ్చుకుని చిన్నతన్నంలో పెళ్లి చేస్తే ఎదురయ్యే ఇబ్బందులను మా తల్లిదండ్రులకు చెప్పడంతో పాటు బలవంతంగా పెళ్లి చేస్తే నాకు ఉన్న హక్కులను వివరించాను.. దీంతో మా అమ్మ పెళ్లిని వాయిదా వేసి నన్ను తిరిగి పాఠశాలకు పంపించారు..

– ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థినుల కోసం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా వచ్చిన సత్ఫలితాలకు ఇదో నిదర్శనం

ఏమేం చెబుతారంటే...

శిక్షణలో ముఖ్యంగా యుక్త వయసు బాలికలకు ఇంగ్లిష్ చదువు, ఆర్థిక పాఠాలు, మహిళా హక్కులపై అవగాహన కల్పిస్తారు. తద్వారా పుట్టింటితో పాటు అత్త వారిళ్లు.. పిల్లలు ఇలా మూడు తరాలను ప్రభావితం చేసేలా విద్యార్థినుల్లో మార్పు వస్తుందనేది ప్రభుత్వ ఆలోచన. ప్రస్తుత కాలంలో అమ్మాయిల పైన ఎన్నో దాడులు జరుగుతున్నందున.. వీటిని ఎలా ఎదుర్కోవాలో కూడా ప్రాక్టికల్స్ ద్వారా నేర్పిస్తారు. మొత్తం శిక్షణ ఏడాదిలో మూడు భాగాలుగా ఉంటుంది. ఈ భాగాలకు పరిచయ్, దిశ, సఖి అనే పేర్లు పెట్టగా.. ఇప్పటికే తొలి రెండు దశలు పూర్తయ్యాయి. తాజాగా చివరి దశ శిక్షణ ముగిసింది.



శిక్షణ ఇస్తున్న దృశ్యం

పరిచయ్

8, 9, 10వ తరగతి విద్యార్థినులకు మొదట 12 రోజులు 'పరిచయ్' క్యాంప్ నిర్వహిస్తారు. ఇందులో ఆరోగ్యం, విద్య, పోషణ, శుభ్రత, పునరుత్పత్తి, మేము బలమైన అమ్మాయిలం, అంతర్, బాహ్యసౌందర్యం వంటి విషయాలు తెలియజేస్తారు. బాలికలో శారీరక మార్పులు, వాటి పరిమాణాలపై వివరిస్తూ భయాన్ని పోగొడుతారు. మహిళల హక్కులపై కూడా అవగాహన కల్పించడంతో పాటు కండ బలం, బుద్ధి బలం పెరిగేలా శిక్షణ ఇస్తారు.

దిశ

పరిచయ్ శిక్షణ తర్వాత నాలుగు నెలలకు 'దిశ' శిక్షణ ఉంటుంది. ఇందులో ముఖ్యంగా ఇంటా, బయట ఉండే హక్కులే కాకుండా పాఠశాలలో ఉండే హక్కులపై విద్యార్థునులకు అవగాహన కల్పిస్తున్నారు. వీటివల్ల బయటి సమాజంలో నేదైనా సమస్య వచ్చినప్పుడు దానిని ఎదుర్కొనే సామర్థ్యం విద్యార్థినుల్లో పెరుగుతుంది. చిన్నతనంలో పెళ్లి చేయడం వల్ల వచ్చే ఇబ్బందులు, దిశ శిక్షణ నిర్వహించాక ఏడు నెలలకు 'సఖి' శిక్షణ ఉంటుంది. ఇందులో విద్యార్థినులకు నాయకత్వంపై శిక్షణ

సఖి

ఇస్తారు. అమ్మాయిలు లీడర్‌గా ఎలా ఎదగాలి, సమస్యలను ఎదుర్కోవడం ఎలా, వైషమ్యాల సమయంలో ఎలా వ్యవహరించాలి, ఆత్మ స్థైర్యం ఎలా పెంపొందించు కోవాలనే అంశాలపై శిక్షన ఇవ్వనున్నారు. 18 ఏళ్ల లోపు పిల్లలకు పెళ్లి చేస్తే ఎదురయ్యే పరిణామాలు, మహిళా సమస్యలపై గళమెత్తడంతో పాటు నమూనా ఎన్నికలు నిర్వహించి ఎన్నికల విధానంపై అవగాహన కల్పిస్తారు. ఇంకా మూఢ నమ్మకాల నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అంశాలను కూడా వివరిస్తారు. రుతుస్రావం సమయం, కౌమార దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తారు. అలాగే, వివిధ రంగాల్లో మహిళలు సాధించిన విజయాలను వివరించడంతో విద్యార్థినులు సొంతంగా తమ భవిష్యత్‌ను నిర్దేశించుకోగలుగుతారు.

విద్యార్థినుల్లో లీడర్‌షిప్ పెంచడమే లక్ష్యం



విద్యార్థినుల్లో లీడర్ షిప్ పెంచడమే మా లక్ష్యం. చిన్న వయసు నుంచే విద్యార్థినుల్లో బయటి సమాజంలో జరిగే అన్యాయాలను ఎదుర్కొనేలా శిక్షణ ఇస్తాం. మొత్తం మూడు దశల్లో శిక్షన ఉంటుంది. మొదటి దశలో ఇంగ్లిష్‌పై అవగాహన కల్పిస్తాం. రెండో దశలో భవిష్యత్ లక్ష్యాలు, మూడో దశలో లీడర్‌షిప్‌పై శిక్షణ ఉంటుంది. – సూర్య ప్రియాంక, టీం కోఆర్డినేటర్, వాయిస్ 4 గర్ల్స్

అన్ని రంగాల్లో ముందుకెళ్తా..



శిక్షణలో నాయకత్వ విలువలు అందరికీ అవసరమని తెలుసుకున్నా. మనం జీవిత లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రయత్నం కూడా గట్టిగా ఉండాలి. మనకు ఉన్న హక్కులు, వాటిని ఎలా వినియోగించుకోవాతో తెలిసి వచ్చింది. ప్రస్తుతం నేను మా క్లాస్ టీమ్ కోఆర్డ్‌నేటర్‌గా ఎంపికయ్యా. ఇటీవల ముగిసిన శిక్షణ నాకు చాలా నచ్చింది. – కొత్త కావ్య, 9వ తరగతి, అడ్డాకుల

నాయకత్వ లక్షణాలు తెలుసుకున్నా..



ప్రస్తుత సమాజంలో ఎలాంటి నాయకత్వాలు ఉన్నాయి, గతంలో ఎలా ఉండేదో తెలుసుకున్నా. మా పాఠశాలకు వెళ్లాక తోటి విద్యార్థులకు ఈ అంశాలను నేర్పిస్తా. మా స్కూల్‌లోని 8, 9, 10వ తరగతుల విద్యార్థినులకు ధన్వాడలోనే మూడు దశల శిక్షణ ఇచ్చారు. అక్కడకు వెళ్లాక మిగతా తరగతుల వారికి మేం అవగాహన కల్పిస్తాం. – శిరీష, విద్యార్థిని, ఊట్కూర్

ఆలోచన మంచిది



విద్యార్థినుల్లో ఆత్మస్థైర్యం పెంచేందుకు ప్రభుత్వం, వాయిస్ 4 గర్ల్స్ సంస్థ శిక్షణ ఇవ్వాలని నిర్ణయించడం మంచి ఆలోచన. గ్రామీణ స్థాయి విద్యార్థులు ప్రతీ చిన్న విషయానికి భయపడుతుంటారు. కొన్ని విషయాలు బయటకు చెప్పలేక ఇబ్బంది పడతారు. ఇలాంటి వారు సమాజంలో దూసుకువెళ్లేలా ఈ శిక్షణ దోహదం చేస్తుంది. – గంగమ్మ, ప్రిన్సిపాల్, ధన్వాడ

భళా.. బాహుబలులు

- బోరవెల్లిలో ఆసక్తికరంగా సాగిన పోటీలు
- విజేతలుగా నిలిచిన అన్నదమ్ములు

మానవపాడు(అలంపూర్): జోగుళాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలంలోని బోరవెల్లి గ్రామం.. అక్కడ చెన్నకేశవ జాతర సందర్భంగా గురువారం గుండు పందెం పోటీలు నిర్వహించారు.. ఇంకేముంది ఔత్సాహికులు పోటీ పడ్డారు. 190కేజీలు, 160కేజీలు, 125కేజీల విభాగాల్లో పోటీలు జరగగా అన్నాదమ్ముళ్లైన మాసూం బాషా, లాల్ భాషా ఎప్పటిలాగే ప్రతిభ కనబరిచి బహుమతులు ఎగురేసుకుపోయారు. ఏటా జాతర సందర్భంగా నిర్వహించే పోటీల్లోనే కాకుండా వివిధ రాష్ట్రాల్లోనూ బహుమతులు సాధించడం వీరికి సాధారణ విషయంగా మారింది. పోటీలను పారిశ్రామిక వేత్త జల్లాపురం కిశోర్‌కుమార్ ప్రారంభించగా అన్నాదమ్ముళ్లలో పెద్ద వాడైన మాసూం 160కేజీలు, 190కేజీల గుండును అవలీలగా ఎత్తుకుని మొదటి బహుమతి, 160కేజీల గుండును ఎత్తిన లాల్‌బాషా రెండో బహుమతి గెలుపొందారు. వీరికి జల్లాపురం సర్పంచ్ తిరుపతయ్య 20తులాల వెండి, రెండో బహుమతిగా మాజీ జెట్పీటీసీ ప్రశాంతి శేషిరెడ్డి 10తులాల వెండి అందించారు. నిర్వాహకులు జనార్దన్, గాజుల వెంకట్రాముడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు వారిద్దరిని గ్రామ పురవీధుల్లో బాణసంచా కాల్పులు, కేరింతల నడుమ ఊరేగించారు.



మాసూం భాషాకు 20 తులాల వెండి అందజేస్తున్న కిశోర్, శేషిరెడ్డి



గుండు ఎత్తుకున్న మాసూం, లాల్ బాషా



గుండును ఎత్తేందుకు యత్నిస్తున్న యువకులు

మకరందం.. మహానందం



మకరందాన్ని పీలుస్తున్న పక్షులు

ప్రకృతిని నుంచి ఆహారం స్వీకరించడంలో, ఆస్వాదించడంలో మానవులతో పాటు మిగతా ప్రాణులు తమదైన శైలి కనబరుస్తాయి. ఇందులో పక్షులది విభిన్న శైలి. వనపర్తి జిల్లా రేవల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న మొక్కలు పసుపు పచ్చని పూలతో ప్రస్తుతం కళకళలాడుతున్నాయి. దీంతో వివిధ రకాల పక్షులు వాటిపై వాలి మకరందాన్ని పీలుస్తున్నాయి. ఇలా పలు పక్షులు తదేక దీక్షతో మకరందాన్ని గోలుతున్న దృశ్యాలను 'సాక్షి' తన కెమెరాలో బంధించింది.

– ఫొటోలు : సాక్షి ఫొటోగ్రాఫర్, వనపర్తి





